ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


గురువారము, మార్చి 15, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- IV నంబరు --3

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 24

**THURSDAY, THE 15th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- IV No. - 3**

**24 - Phalgun, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

---------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( తొమ్మిదవ సమావేశము : ఇరవై ఒకటవ రోజు )

గురువారము, మార్చి **15, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   వ్యవసాయ పద్దు పై - చర్చ (కొనసాగింపు)
6. సభా కార్యక్రమము
7. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   వ్యవసాయ పద్దు పై - చర్చ (కొనసాగింపు)
8. సభా కార్యక్రమము
9. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   వ్యవసాయ పద్దు పై - చర్చ (కొనసాగింపు)


--------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Today is the 15th March. ఈ రోజు పిన్నమనేని వెంకటేశ్వరరావుగారి జన్మదినం . వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. వారికి బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్ ఏమిటంటే, హౌస్‌లో ఈ రోజు వారికి ఎక్కువ ప్రశ్నలు వేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఇంటర్మీడియట్ పిల్లలు ఏడుస్తున్నారు సార్.

Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding the hardship likely to be faced by the people of Nizamabad, Karimnagar, Warangal and other backward areas in the context of construction of Babli and other unauthorized projects in Maharashtra is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao and others regarding alleged failure of the Government to prevent the construction of Babli Project affecting Telangana interests is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to implement the report of Koneru Ranga Rao Committee to control encroachment of lands is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to implement the recommendations of Koneru Ranga Rao Committee and to place the Report on the Table of the House is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the agitation among the toddy tappers due to non-implementation of G.O.767 is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to take up Rajiv Swagruha Scheme in Metpalli Constituency is disallowed.

7. Adjournment Motion given notice of by Sri L. Raja Rao Garu regarding the alleged failure of the Government in implementing Act 1/1970 is disallowed.

8. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the implementation of Girglani Commission Report on alienation of Tribal lands is disallowed.

( టిడిపి సభ్యులు బాబ్లీని ఆపండి, వెనుకబడిన ప్రాంతాలను కాపాడండి అనే బ్యానర్‌ను సభలో ప్రదర్శించారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, భూముల పంపిణీకి సంబంధించి సార్. భూ కమిటీ రిపోర్టును బయట పెట్టండి. లేదంటే మేము బయట పెడతాము.

(శ్రీ జి. కిషన్ రెడ్డిగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి అనే బ్యానర్‌ను సభలో ప్రదర్శించారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, విదేశీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు, గీత కార్మికుల పొట్టకొడుతున్నారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి)ః కోనేరు రంగారావుగారి రిపోర్టును బయట పెట్టాలి.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ప్రమాదంలో పడిపోయింది.

MR. SPEAKER : Can I have your attention? Vijaya Rama Rao Garu, one moment.

(INTERRUPTIONS)

My appeal to all the Hon'ble Members. I have received 8 Adjournment Motions on almost 4-5 different subjects. So, in a situation like this, yesterday also, please listen to me. You have made your point very clear Kishan Reddy Garu.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః బార్లు, బీర్లు ఎక్కువ అవుతున్నాయి. కల్లుముంతలు పగులకొడుతున్నారు.

MR. SPEAKER : You have seen that through discussions, we have ensured that almost all the issues raised in the Adjournment Motions have been addressed in some form or the other because of the cooperation received either in the form of a Statement or by having a meeting. The matters have been addressed. So, I would request the Hon'ble Members that even the matters raised today will be addressed in a form whichever you deem fit. You are also aware of the availability of various forms.

(ప్రతిపక్ష సభ్యులు తమతమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః 12 లక్షల ఎకరాలు సర్, ఒకటి, రెండు ఎకరాలు కాదు.

MR. SPEAKER : I am not going into the subject.

SRI T. DEVENDER GOUD (Medchal): You allow for a short discussion.

MR. SPEAKER : On this matter, Devender Goud Garu, you wanted a half an hour discussion. Now you are well aware that the Demands on Irrigation have already been moved. ఈ రోజు ఒక డిమాండ్ పూర్తి చేస్తే రేపు ఇరిగేషన్ డిమాండ్ మీద మాట్లాడవచ్చు.

MR. SPEAKER : Certain matters are in the court.

SRI T. DEVENDER GOUD : They are not even bothered about the court.

శ్రీ చాడా వెంకటరెడ్డిః భూ సమస్య అంటే పేద ప్రజల భుక్తి సమస్య.

MR. SPEAKER : Devender Goud Garu, the matter raised by you pertains to the subject on irrigation. Now, we have two options on that. Option one is డిమాండ్స్ మువ్ అయ్యాయి. ఈ రోజు, రేపు మొత్తం ఇరిగేషన్ మీద చర్చ జరగబోతుంది. You can avail that opportunity. If there is further urgency on the matter, you can talk with the concerned Minister or if you want the matter to be taken up in the House, you can give me a notice. I will examine it and we will take it up.

(INTERRUPTIONS)

If you want a special discussion on this, Devender Goud Garu, you please give me a notice. I will allow discussion.

(INTERRUPTIONS CONTINUED )

I will definitely look into it. You can send somebody. You can give me a notice. I will definitely look into it.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్(కర్నూలు)ః గవర్నమెంట్‌కు మంచి పేరు వస్తుంది సభలో పెట్టమనండి.

MR. SPEAKER : The matter is in the court.

డా.జి. విజయరామారావుః కాలయాపన చేసేది కాదు. తక్షణమే గవర్నమెంట్ జోక్యం చేసుకోవాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఇబ్బందులలో పడిపోయింది.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికుల ధర్నా జరుగుతుంది.

MR. SPEAKER : Kishan Reddy Garu, you are also no exception. The same thing applies to you also. You give me a notice. I will examine it. We have already lost ten minutes time. నేను చెప్పింది వింటే బాగుంటుంది. We will take up the matter. Vijaya Rama Rao Garu, I have made it very clear. If the matter is of utmost urgency to you, you have the options of raising the matter in the House. You please meet me. I will find a way out. You are also aware that the matter is also in the highest court. Nevertheless, you want the Debate on that. You give me a notice. We will take it up on priority. దేవేందర్ గౌడ్ గారికి కూడా అదే చెప్పాను.

ఉ. 8.40

( గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి – బిజెపి పార్టీ
బాబ్లీని ఆపండి, వెనుకబడిన ప్రాంతాలను కాపాడండి
బాబ్లీని ఆపలేదు, వేగం పెంచారు – తెలుగుదేశం పార్టీ
కోనేరు రంగారావు నివేదికను సభ ముందు వుంచాలి – సిపిఐ పార్టీ
కోనేరు కమిటీ సిఫార్సులను యథాతథంగా అములుపరచాలి )

( పై విధంగా రాసి వున్న ప్లకార్డులను పట్టుకొని ప్రతిపక్ష సభ్యులందరూ సభలో లేచి నిలబడి నినాదాలు చేయసాగారు)

( అంతరాయం )

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, జల సంఘం ఆదేశాలకు, కోర్టు ఆదేశాలకు, సుప్రీం కోర్టు, కేంద్ర జల సంఘం ఆదేశాలకు వ్యతిరేకంగా పని జరుగుతుంది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకురావాలి, నిర్మాణం పనులు ఆపివేయాలి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహారెడ్డి గారూ, వెంకట రెడ్డి గారూ మీరు కూర్చోండి. ఇప్పుడు మీరు లేవనెత్తిన ప్రతియొక్క అంశం is being addressed. All these matters are being addressed. Maximum issues are coming up in the House because of the cooperation. Kindly let us run the House in the same manner. We have already lost 10 minutes. We will leave it here. You meet me in my Chambers. We will sort it out. At 10.00 a.m., I will have to close the question hour. You are well aware of it.

శ్రీ చాడా వెంకట రెడ్డి : కోనేరు రంగారావు గారు సిఫార్సులను ఇచ్చారు.

MR. SPEAKER : I am not getting into the subject. The only issue here is ఇప్పుడు 8 ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. దానిలో 4 డిఫరెంట్ సబ్జెక్ట్స్ పైన వచ్చాయి. అన్నీ కలిపి ఒకే సబ్జెక్ట్ పైన రాలేదు. అందుకని సభను ఇండివిడ్యువల్‌గా డీల్ చేస్తూ ఈ అవకాశాలు మీకున్నాయని తెలియజేయడం జరిగింది. We have also lost ten minutes. When we are finding ways and means to discuss the matters, when the House is finding ways and means of discussing the maters, నిన్నా, మొన్న జరిగిన ఇష్యూలు అన్నీ సభలోగాని, మంత్రివర్యుల దగ్గర గాని, ముఖ్యమంత్రి దగ్గర గాని మీరే చర్చించి, we are finding solutions to it. Let us continue with that practice now. Now, you have highlighted your issue. I have read it and disallowed and I also gave you the options. These are the options available to raise the matter. Kindly avail those options.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : మేము కొత్తగా చెప్పడం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టును బయట పెట్టమనండి. రోశయ్య గారిని చెప్పమనండి. మీరు పెడతారా, పెట్టరా? చెప్పండి. దానిలో ఏముందో చెప్పమనండి. సభ ముందు పెట్టండి.

MR. SPEAKER : You give me a notice. I will examine it. మిమ్ములను సంప్రదించిన తరువాతనే I am posting. Narasimhaiah Garu, I have specifically told you. Everyday, మీరు అడిగిన ప్రతి ఒక్క అంశాన్నీ మేము లిస్ట్ చేస్తూ, ఎజెండాలో టేకప్ చేస్తున్నాము. This is not good. Please go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రభుత్వం వినడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం వుంది, మీరు లేవనెత్తిన అంశాన్ని ఈ సభలో చర్చించే మార్గాలు వున్నాయి. అవకాశాలు వున్న తరువాత కూడా మరలా బయటకు రావడం It is not good. This is not good when everyday matters raised by you are being addressed. మీకు 304 వుంది, 74 వుంది, క్వొశ్చన్ అవర్ వుంది, జీరో అవర్ వుంది. వీటన్నింటిలో మీకు అవకాశం ఇస్తాను. I mean you are raising issues. Continue to do so. This is not the way. నేను చెబుతున్నాను కదా, I will fix up the time. Please go back.

శ్రీ నోముల నర్సింహయ్య : 50 లక్షల మందికి సరిపోయే భూమి వుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : డిస్కషన్ పెట్టమనండి.

MR. SPEAKER : If you want discussion, please give me a notice. Why don't you understand? You meet me in my Chambers. I will advise you and you do accordingly.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు చెప్పండి, గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇవ్వండి.

MR. SPEAKER : There is no confusion. You wanted the Document to be placed. మీరు ఆవేశంగా మాట్లాడుతున్నారు. నేను మీ ఆవేశాన్ని అర్థం చేసుకొని, దానికి మార్గాలు చూపిస్తున్నాను. మీరు లేవనెత్తిన అంశాన్ని ఈ సభలో చర్చించాలంటే దానికి మార్గాలు వున్నాయి. ఏ పద్ధతిలో, ఏ రూల్‌లో అనేది, you come and meet me in my Chambers. I will advise you and you do accordingly. Lest, అరగంటసేపు మనం దీనికే డెడికేట్ చేద్దామంటే సరిపోతుంది మరి. నేను ఇంతసేపు చెప్పే ప్రయత్నం ఎందుకు చేస్తున్నాను, so that we will save the time.

( ఈ దశలో శ్రీ పాటూరి రామయ్య స్పీకరు గారి వెల్ దగ్గరకు వచ్చి నిల్చున్నారు )

మిస్టర్ స్పీకర్ : రామయ్య గారూ, పెద్దలు మీరు. Please go back to your seat.

శ్రీ నోముల నర్సింహయ్య : రిపోర్టు పెడతారా, పెట్టరా అనేది చెప్పమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవనీయ వామపక్షాలు రంగారావు గారి కమిటీ నివేదికను ఈ సభలో పెట్టాలని కోరారు. ఇదేమీ సీక్రెట్ డాక్యుమెంట్ కాదు. ఈ రాష్ట్రములోని భూములు ఏవైతే అసైన్డ్ చేయబడినవో, వాటిని మరలా పేదవారికి చేరవేయడంలో మరిన్ని భూముల మీద హక్కులు కల్పించడానికి ఈ ప్రభుత్వం సీనియర్ మంత్రి అయినటువంటి రంగారావు గారి అధ్యక్షతన ఒక కమిటీని వేయడం జరిగింది. ఇది గతంలో అన్ని పార్టీలు కోరినటువంటి అంశమే. ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ఈ అంశం మీద ప్రత్యేకమైన శ్రద్ధ వుంది. కొన్ని సిఫార్సులు ప్రభుత్వానికి వారు ఇచ్చారు. ఇప్పటికే ఒక క్వొశ్చన్ కూడా అడ్మిట్ అయింది. మీరు అనుమతించినప్పుడు ఎలాగూ ఆ క్వొశ్చన్‌తో సహా ఈ సిఫార్సులు కూడా పెట్టడం జరుగుతుంది. అందినటువంటి సిఫార్సులకు ఒక పద్ధతి వుంటుంది. రాష్ట్రంలో అందినటువంటి సిఫార్సులను అమలు చేయడానికి, సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఉన్నతాధికారులకు పంపించడం జరిగింది. సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా పెడతాము. అదేమీ సీక్రెట్ డాక్యుమెంట్ కాదని అంటున్నాను. అది సభలో పెడతాము. అందుచేత సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా పెడతాము. అదే ప్రభుత్వం కోరిక. మరిన్ని భూముల మీద హక్కులు కల్పించే అవకాశాన్ని పరిశీలించే కమిటి. దాని కోసం ఇప్పుడు ఆందోళన

చేయవలసిన అవసరం లేదు. క్వొశ్చన్ అవర్ కొనసాగించమని కోరుతున్నాను. సందర్భం వచ్చినప్పుడు ఆ విషయాలన్నిటినీ గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది.

శ్రీ యం.ఎ. గఫూర్ : రహస్యం కాకపోతే సభ్యులందరికీ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మినిష్టరు గారు చెప్పిన దానిలో, నేను చెప్పిన దానిలో, మీరు అడిగిన దానిలో there is no confusion. You wanted the document to be placed in the House. అవునండీ, క్వొశ్చన్ వుందని చెప్పారు కదా. ఏ టైం, ఏ సెకండ్ అనేది ఎందుకు? When the subject comes up before the House, it will come up. When it will come up, it is in different forms. There is a question relating to that. There is also a request relating to that. I will examine all the aspects and place it before the House. Question No.6940 has been postponed at the request of the Member.

శ్రీ నోముల నర్సింహయ్య : మా 304ను కంప్లీట్ చేయండి.

MR. SPEAKER : I will examine it.

డా. జి. విజయరామారావు : బాబ్లీ ప్రాజెక్టు వల్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టు వల్ల తెలంగాణా ప్రాంతాలు ప్రమాదంలో పడతాయి.

MR. SPEAKER : On this issue also, Demands are going on. But if you want a separate Discussion on this, you give me a notice. Then, I will allow Discussion.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : డిమాండ్‌కు, దీనికి సంబంధము లేదు. గవర్నమెంట్‌ను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

MR. SPEAKER : You please give me a notice. I will take it up. Now, on the Statement also on Babli issue, under Rule 74, you can avail it. Now, first question.

డా. జి. విజయరామారావు : సార్, బాబ్లీ ప్రాజెక్టు విషయంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

MR. SPEAKER : You give me a notice. I will definitely take it up. If you want a Statement under Rule 74, you give me a notice. I will take it up. It is not the question of responding. We will take it up. Question No.7530 has been postponed at the request of the Member.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : బాబ్లీ ప్రాజెక్టును ఆపలేని రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత నశించాలి.

ఉ.8.50

MR. SPEAKER : Yes One Minute.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, బాబ్లీ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం చట్టానికి, మన ఇంట్రెస్ట్‌కి వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది అనే విషయం నిర్వివాదం. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం ఆపడానికి మన ప్రభుత్వం చట్టపరంగా, న్యాయపంంగా ఏయే కార్యక్రమాలు చేయాలో అవన్నీ కూడా చేస్తుంది. It is an interstate problem. దానికి సంబంధించి ప్రాపర్ ఫార్మ్‌లో రమ్మనమని చెప్పండి. మన ప్రభుత్వం ఇంతవరకూ ఏమేమి చేశాము, ఇంకా ఏమి చేయబోతున్నాము, ఏ విధంగా ప్రయత్నం చేశాము అనే విషయాలు డీటైల్డ్‌గా, కూలంకషంగా చర్చించడానికి మాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు.

(Interruptions from Sri T.Devender Goud)

I am addressing the Speaker. You are experienced person Devender Goud garu….

SRI T. DEVENDER GOUD : Let him give the statement..

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : దీనికి సంబంధించినటువంటి చర్చ మీరు ఎప్పుడు అనుమతిస్తే, ఆ విధంగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

MR. SPEAKER : Now that's enough. Whatever steps are to be taken up, they have taken up. At the same time, if you want discussion you give me notice. We will place it on top priority. దీనిని టాప్ ప్రయారిటీలో టేకప్ చేద్దాము. Yes, I will examine as to in what form it has to be taken up and then take it up.

Now Question No. 7530

(Interruptions from Dr.G. Vijaya Rama Rao)

డా.జి. విజయరామారావు : తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

(Interruptions from Sri G. Kishan Reddy)

శ్రీ జి. కిషన్ రెడ్డి : గీత కార్మికుల పట్ల వివక్షత వుండడం అన్యాయం.

MR. SPEAKER : You meet me in my Chambers I will fix up the time.

క్వొశ్చన్ నెం.7530

శ్రీ యం. మారెప్ప : 2006-07 సంవత్సరములో ......

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారూ, ఒక్క నిమిషం. రోశయ్య గారికి కూడా నోటీసు వచ్చింది. We will place it up. కాని వారికి ఏమిటంటే మీరు చెబితేనే సంతృప్తిగా వుంటుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను వారికి చెప్పడానికి అభ్యంతరము లేదు. ప్రతిరోజూ కిషన్ రెడ్డి గారు రేపు ఏమి సమస్య తీసుకొనిరావాలి అని చాలా కష్టపడుతున్నారు. ఆ కృషిని, శ్రమను అభినందిస్తున్నాను. కాని నేను మనవి చేసేది ఏమిటంటే అబ్‌రప్ట్‌గా ఒక సమస్య తీసుకొని వచ్చి, దాని మీద హామీ ఇవ్వండనో, దాని మీద ఇప్పుడే చర్చ జరగాలనో, ఈ పద్ధతి బహుశా ఎవరూ కూడా అంగీకరించేది కాదు. అనేక సార్లు మాట్లాడుకుంటాము. Yes, this is also an issue. స్పీకరు గారి అధ్యక్షతన జరిగే బిఏసి.,లో గాని,

నార్మల్‌గా కలసి మాట్లాడడం గాని, విడిగా మాట్లాడడం గాని జరిగేటప్పుడు కొంచెం టైం ఫిక్స్ చేయండి, వేరే ఫార్మ్‌లో నోటీసు ఇవ్వండి. Government also will reply.

కిషన్ రెడ్డి గారూ, నోటీసు ఇచ్చిన తరువాత, స్పీకరు గారు టైం ఇచ్చిన తరువాత, దానిని మీరు రెయిజ్ చేయడం, సంబంధిత మంత్రి దానికి జవాబు చెప్పవలసి వుంది. ప్రభుత్వం బాధ్యత తప్పించుకొని పారిపోదు, చెబుతుంది. కాని ప్రతిరోజూ అంటే, మీరు ఒక్కళ్లే అని కాదు, ప్రస్తుతం ఒకరే వున్నారు, పది కావచ్చు. లేకపోతే నేను ఎందుకు అంటున్నానంటే రోజుకొక సమస్యను తీసుకువచ్చి, ఈ సమస్య పైన ఇప్పుడే చెప్పాలి అనేటటువంటి దృక్పథం దయచేసి సరైంది కాదు. మీరు చేసేటటువంటి కృషిని అభినందిస్తున్నాను. సింగిల్ మెంబర్ అయినా చాలా కష్టపడుతున్నారు. అనేకమైనటువంటి ప్రజా సమస్యలు వెలికి తీసుకువస్తున్నారు, తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. But at the same time my request to you through the Chair is….. ఒక ఇస్యూ వుంటే తమరి దగ్గరకు తీసుకురావడం, మీరు టైం ఫిక్స్ చేయాలి. టైం ఫిక్స్ చేసిన తరువాత .......

( తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభ్యుడు శ్రీ నాయని నర్శింహారెడ్డి నుండి అంతరాయం )

శ్రీ నాయని నర్శింహారెడ్డి (ముషీరాబాద్) : సింగిల్ మెంబర్ కాదు, ఇద్దరున్నారు.

శ్రీ కె. రోశయ్య : ఇద్దరా, ఎప్పుడూ ఒక్కాయనే కనబడుతున్నాడు.

( బిజెపి., శాసనసభ్యుడు శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి : నన్ను పొగడకున్నా ఫరవాలేదు, గీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి.

శ్రీ కె. రోశయ్య : ఇవ్వాళ నా క్వొశ్చన్ ఒకటి వుంది. నాల్గవ క్వొశ్చన్ పైన నేను రిప్లయ్ చేయాలి. క్వొశ్చన్ పోస్ట్ అయింది కాబట్టి తమరి దగ్గరి నుండి నోటీసు వచ్చింది. కాబట్టి I have done some exercise. I have made the Officers…... ఆఫీసర్స్ కూడా తయారైవచ్చారు. Somehow it stood postponed. ఏ ఇస్యూ మీద అయినా నోటీసు వచ్చినప్పుడు స్పీకరు గారి అనుమతితో ప్రభుత్వం జవాబు చెప్పవలసి వచ్చినప్పుడు తప్పకుండా జవాబు చెబుతుంది. ప్రజా సమస్యల పట్ల అందరికీ సమానమైన ఆవేదన వుంది. ఇందులో భిన్నాభిప్రాయాలు లేవు. మీకున్న ఆవేదనను షేర్ చేసుకుంటాము. ఆ సమస్యను చర్చించడానికి ప్రాపర్ ఫార్మ్‌లో రండి.

మిస్టర్ స్పీకర్ : నర్శింహారెడ్డి గారూ, సింగిల్ మెంబర్ అని ఎందుకు అన్నారంటే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ సింగిల్ సిగ్నేటరీతోనే వారి దగ్గరకు వస్తుంది.

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## కృష్ణా జిల్లాలో ఎత్తిపోతల నీటి పారుదల పథకాలు

ప్రశ్న నెం.172 (7530)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), కె. శ్రీ వెంకటేశ్వరరావు(గుడివాడ), ఎస్. మారుతి (చొప్పదండి), నాగం జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు), కె. బలరామకృష్ణ మూర్తి (అద్దంకి)- గౌరవనీయులైన ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచాంం తెలియజేస్తారాః

(అ) 2006-07 సంవత్సరములో రాష్ట్రంలో ఎన్ని ఎత్తిపోతల సాగునీటి పథకాలు మంజూరు అయ్యాయి?

(ఆ) ఆ పథకాల ప్రగతి ఏమిటి?

(ఇ) కృష్ణా జిల్లాకు ఎన్ని ఎత్తిపోతల సాగునీటి పథకాలు మంజూరు అయ్యాయి, వాటి వివరాలేమిటి?

**ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి గారు ( శ్రీ యం. మారెప్ప ):**

(అ) 2006-07 సంవత్సరములో 33751 ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి, మొత్తం రూ.13039.90 లక్షల వ్యయంతో ఆర్‌ఐడిఎఫ్, రాష్ట్ర ప్రణాళిక క్రింద 52 ఎత్తిపోతల సాగునీటి పథకాలు మంజూరు అయ్యాయి.

(ఆ) 52 పథకాల ప్రస్తుత పరిస్థితి ఈ క్రింది విధంగా వుంది :-

| | |
|---|---|
| 1 ) టెండర్లు ఖరారై,పనులు ప్రారంభమైనట్టివి | - 10 |
| 2) మదింపు క్రింద వున్న టెండర్లు | - 4 |
| 3) టెండర్లను ఆహ్వానించినట్టివి | - 13 |
| 4) సాంకేతిక మంజూరును ఇచ్చినట్టివి, టెండర్లను ఆహ్వానిస్తున్నట్టివి | - 2 |
| 5) సాంకేతిక మంజూరు క్రింద వున్నట్టివి | - 11 |
| 6) సవరించిన పరిపాలన ఆమోదం ఇవ్వడానికి పరిశీలనలో వున్నట్టివి | - 1 |
| 7) సాంకేతిక మంజూరును ఇవ్వడానికి సవివరమైన ప్రాజెక్టు నివేదికలు రూపొందిస్తున్నట్టివి | - 11 |
| మొత్తం | - 52 |

(ఇ) 2006-07 సంవత్సరములో కృష్ణాజిల్లాలో రూ.302.32 లక్షల వ్యయంతో 2230 ఎకరాల ఆయకట్టుకు నీరందించే 4 ఎత్తిపోతల సాగునీటి పథకాలను మంజూరు చేయడమయింది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | పథకం పేరు | కార్యక్రమం | అంచనా వ్యయం ( రూ. లక్షలలో ) | ఆయకట్టు ఎకరాలలో | ప్రస్తుత పరిస్థితి |
|---|---|---|---|---|---|
| 1. | ఉల్లిపాలెం | ఆర్ఐడిఎఫ్ – XII | 102.95 | 850 | టెండర్లనుఆహ్వానించడమయింది |
| 2. | గొల్లగూడెం I | ఆర్ఐడిఎఫ్ – XII | 59.56 | 500 | సాంకేతిక మంజూరును ఇవ్వడమయింది. టెండర్లను ఆహ్వానించడమవుతున్నది. |
| 3. | గొల్లగూడెం II | ఆర్ఐడిఎఫ్ – XII | 57.66 | 500 | సాంకేతిక మంజూరును ఇవ్వడమయింది. టెండర్లను ఆహ్వానించడమవుతున్నది. |
| 4. | సొంకొల్లుయనమాదల | రాష్ట్ర ప్రణాళిక | 82.15 | 380 | టెండర్లను ఆహ్వానించడమయింది. |

మిస్టర్ స్పీకర్ : ప్రతి క్వొశ్చన్‌కు 7 నిమిషాలు. ఎందుకంటే ఇది మొదటి ప్రశ్నగా వచ్చింది. I am just appealing to everybody. It's already 9 o'clock we have to close the Question Hour by 10 o'clock. అన్ని ప్రశ్నలకూ సమయం రావాలంటే Let us all cooperate. I meant for everyone.

ఉ.9.00

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనే రాష్ట్రంలో 52 స్కీములు మంజూరైతే పది స్కీములు మాత్రమే టెండర్లు పూర్తి చేసుకొని గ్రౌండ్ అయ్యాయని చెబుతున్నారు. దీనినిబట్టి ఈ శాఖ పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది. ముఖ్య మంత్రిగారు ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేశారు. అధ్యక్షా, మీరు గత శాసనసభలో ప్రతిపక్ష శాసనసభ్యుడిగా ఇటు ప్రక్కన ఉండి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చాలా స్కీములు మంజూరు చేయించి పని చేయించారు.

ఈ శాసనసభ సమావేశాల్లో అనగా గత ఆగస్టులో జరిగిన సమావేశాల్లో ఎల్ఏక్యూ 2032 ప్రశ్నలో నేను చాలా స్పష్టంగా నందిగామ నియోజకవర్గంలోని కంచికచెర్ల, వీరులపాడు, నందిగాము, చందర్లపాడు మండలాల్లో పన్నెండు స్కీములు పెండింగ్‌లో ఉన్నాయని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. కానీ ఇప్పటికి ఒక్క స్కీముకు కుడా పరిపాలనా అనుమతి ఇంతవరకు రాలేదు. ఒక్క స్కీం కూడా ప్రారంభం కాలేదు.

అదే విధంగా ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లాల్లో పర్యటనలో భాగంగా ప్రత్యేకంగా నా మీద ఉన్న ప్రేమతో 2004వ సంవత్సరం జూలై నెలలో నా నియోజకవర్గానికి వచ్చారు. నా నియోజకవర్గంలో మా సోదరుడు స్వర్గీయ దేవినేని వెంకట రమణ కృష్ణా నదిపై వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటుచేసి కృష్ణా నది నుంచి 2300 హెచ్‌పీ మోటార్లతో 1650 డయాతో నీరు 250 అడుగుల ఎత్తులో ఎత్తిపోసి 5.2 కిలోమీటర్ల పొడవునా కృష్ణానది నీరు ఎత్తిపోసేందుకు పథకాలు సిద్ధం చేయడం జరిగింది. ఆ రోజు ముఖ్యమంత్రిగారు పల్లెబాట కార్యక్రమంలో వచ్చి ఆ స్కీములను ప్రారంభించి జరిగిన కార్యక్రమాన్ని చూసి చాలా ఆనందించారు. ముఖ్యమంత్రిగారు రెండో దశ వేదాద్రి లిఫ్ట్ పనులు ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకటన చేసి ఇప్పుడు మూడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నది కానీ ఇంతవరకు పనులు పూర్తి కాలేదు.

ఇదే కాకుండా నా నియోజకవర్గంలో దగ్గరదగ్గర పన్నెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు గుడిమెట్ల, తుర్లపాడు, చింతలపాడు, గణాతుకూరు, కంచికచెర్ల, మొగులూరు, కీసర, వెల్లంకి, సత్యవరం, కొణతాలపల్లి, కోనాయపాలెం, అంబార్‌పేట గ్రామాలలోని స్కీములన్నింటికి కూడా హైడ్రాలిక్ క్లియరెన్స్‌కోసం వెళ్లి ఇన్‌వెస్టిగేషన్స్ పూర్తి అయి మంజూరు దశలో ప్రభుత్వాదేశాలకోసం ఎదురు చూస్తున్నవి.

MR.SPEAKER: You wanted sanction for those మినిస్టర్‌గారు చెబుతారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. డెడికేటెడ్ పవర్ సప్లై కింద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు పదహారు గంటల కరెంటు ఇస్తామన్నారు. ఆ విషయం మీకు కూడా తెలుసు. మైనర్ ఇరిగేషన్ కింద బాగా పనిచేస్తున్న స్కీములను ఏపీఐడీసీకి అప్పగించారు. మైనర్ ఇరిగేషన్‌లో సంబంధిత అధికారులందరూ పనిలేక గోళ్లు గిల్లుకుంటున్నారు. కానీ ఏపీఐడీసీని చూస్తే పనిచేసేవారు ఇబ్బంది పడుతున్నారు. మా జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల రిపేర్లకోసం 8 కోట్ల రూపాయలు అడిగితే కేవలం ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారు. ఈ స్కీములకు డబ్బులు ఇవ్వకపోతే ఆ స్కీములకింద ఉన్న చివరి భూములకు నీరు అందదు. ముఖ్యమంత్రిగారు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ పెట్టమని చెబుతున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇవాళ ఏపీఐడీసీ ఎండీగా పరిశ్రమల శాఖలో ఏడీగా పనిచేస్తున్న కడప జిల్లా పులివెందులకు చెందిన వ్యక్తిని వేశారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి: అధ్యక్షా, ముఖ్యంగా ఏపీఐడీసీ స్కీముల గురించి మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 2006 సంవత్సరం వచ్చేసరికి దాదాపు మేజర్ ఇరిగేషన్ కింద సమర్థవంతంగా పనిచేస్తున్న స్కీములను ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం ఏపీఐడీసికి అప్పగించారు. కానీ ఆ స్కీములను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆ విభాగానికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. మైనర్ ఇరిగేషన్ కింద ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్న స్కీములను కూడా అప్పగించారు. అంతే కాకుండా ఇప్పుడు ఏపీఐడీసీ స్కీములు కూడా డిఫంక్ట్ అయి ఉన్నాయి. వీటిని పునరుద్ధరించడంకోసం ఏపీఐడీసీ వారు దాదాపు 17,67,63,000 రూపాయలు కావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ విషయంలో కూడా మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరముంది. మంత్రిగారికి సమాచారం ఉందో లేదో నాకు తెలియదు కానీ కృష్ణా జిల్లాలోని 18 స్కీములు ఐడీసీకి బదిలీచేయడం జరిగింది. ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని మొత్తం 87 స్కీములకు డెడికేటెడ్ పవర్ సప్లైకోసం ఐడీసీవారు, ట్రాన్స్‌కోవారు ఎస్టిమేషన్స్ తయారుచేసి ప్రభుత్వానికి పంపారు.

దాదాపు రెండో నెలలో వారికి అప్పగించడం జరిగింది. ఈ రోజు వరకు వాటికి అతీ గతీ లేదు. ఈ స్కీములన్నీ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించినవి. ఈ సమస్య రాష్ట్ర మొత్తానికి సంబంధించినది. రోజూ ఏదో ఒక సమస్య వచ్చి అసలు సమస్యలన్నీ డైవర్ట్ అయిపోతున్నాయి. వీటిని సమర్థంగా నిర్వహించడానికి వారికి ఈ స్కీములమీద అవగాహన, చిత్తశుద్ధి ఉండాలి. కావున ఈ స్కీముల విషయంపై ఏదైనా నిర్ణయం తీసుకున్నారా అని మంత్రిగారు చెప్పాలి.

అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద కూడా కాలువ చివరి భూములకు నీటి సరఫరా కోసం దాదాపు 92 స్కీములు ఉన్నాయి . వీటన్నింటిని కూడా ఐడీసీకి అప్పగించారు. కావున రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం క్లారిఫై చేయవలసిన అవసరముంది. అంతే కాకుండా స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద రాష్ట్రం మొత్తం మీద వందల స్కీములు తీసుకోవడం జరిగింది. వాటికి కూడా ఈ రోజున విద్యుత్ సరఫరా సరిగా లేదు. ఆ స్కీములకు అప్పటి ప్రభుత్వం ఇరవై గంటలు, పదహారు గంటల విద్యుత్ సరఫరాకు డిజైన్ చేయడం జరిగింది. కానీ ఇప్పుడు ఏడు గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నామంటున్నారు. కానీ విద్యుత్ మాత్రం మూడు గంటలో, నాలుగు గంటలో ఇస్తున్నారు. సెపరేట్ లైన్లు వేయనిది మేం విద్యుత్ ఇవ్వలేమని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు, ప్రభుత్వం కూడా ఆ విషయాన్ని చెబుతున్నది. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి కానీ అందుకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క ప్రత్యేక లైన్ కూడా వేయకుండా ఇరవై గంటలు, పదహారు గంటల విద్యుత్ సరఫరాకు డిజైన్ చేసిన స్కీములకు మూడు గంటలు, నాలుగు గంటలు విద్యుత్ ఇచ్చి రెండు వేలు, ఐదు వేల ఎకరాల నీటి పారుదల జరగాల్సిన భూములకు వంద, రెండు వందల ఎకరాలకు మాత్రమే నీటిసరఫరా జరుగుతూ మిగిలిన భూములు బీడులుగా మారుతున్నాయి. దాని మీద తక్షణం చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు తీసుకోబోయే చర్యల గురించి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం .మారెప్పః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. మూడు సంవత్సరాలలో 8 స్కీములు నందిగామ నియోజకవర్గంలోనే కమిషన్ చేయబడ్డాయి.

(శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావునుంచి అంతరాయం)

అవి వేదాద్రి, కంచికచెర్ల, ఏటూరు, పోలంపల్లి, కోవూరు, కొక్కలూరు, పున్నంపల్లి, వేదాద్రి అన్నవరం 2, దొడ్డదేవరపాడు. అదే విధంగా గౌరవ శాసనసభ్యులు నందిగామలో ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములున్నాయని అడిగారు. ఎనిమిది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కమిషన్ చేయబడ్డాయి. 2487.2 లక్షల రూపాయలతో 15,686 ఎకరాలకు నీరు అందించడం జరిగింది. నందిగామ నియోజకవర్గంలోనే 4472 ఎకరాలకు నీరివ్వడం జరుగుతున్నది. హైడ్రాలిక్ క్లియరెన్స్‌కోసం రెండు స్కీములు వచ్చాయి. 9700 ఎకరాలకు నీరు ఇవ్వడానికి ఎస్టిమేషన్స్ కూడా తయారు కాబడ్డాయి. మిగిలిన పది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు హైడ్రాలిక్ క్లియరెన్స్‌కోసం వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయి. వాటిని కూడా మంజూరు చేయించడం జరుగుతుంది. అదే విధంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ బలరామకృష్ణమూర్తిగారు నిన్న కూడా ఒక ప్రశ్న వేశారు. నిన్న deemed to be answered, అధ్యక్షా, నాకు సంవత్సరానికి ఒక ప్రశ్న మాత్రమే వస్తుంది. అది కూడా దురదృష్టవశాత్తు పోస్ట్‌పోన్ కావడం, లొల్లి జరగడం, బయటకు పోవడం జరుగుతుంది. ప్రజలకు కాస్తా కూస్తో చేయాలనే ఉద్దేశంతో 7.9.1974లో లిఫ్ట్ ఇరిగేషన్ శాఖను ఏర్పాటు చేసి సన్నకారు, చిన్నకారు రైతులకు ఆదుకోవడానికి

ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే మన ప్రియతమ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు 14.5.2004న రాష్ట్ర ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రైతులకు ఉచిత కరెంటు ఇన్వడవేస కాకుండా.......

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, సభను కంట్రోల్‌లో పెట్టండి. నేను గంట సమయంపాటైనా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. 1600 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు రద్దుచేయడానికి ముఖ్యమంత్రిగారు వెనకాడలేదు. గత ముప్పై సంవత్సరాలలో 1289 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు 354 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మా ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన 32 నెలల కాలంలో 140 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మంజూరు చేసి 663 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికే దక్కుతుంది ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఉ..9.10

ఆ ప్రభుత్వం కేవలం కల్లబొల్లి మాటలు చెప్పి,ఏవో చిల్లర పథకాలు చేపట్టారు తప్ప శాశ్వత పథకాలు చేపట్టలేదు. కాని ఈ ప్రభుత్వం శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా రాజశేఖర్‌రెడ్డిగారు భారీ నీటిపారుదల ప్రాజక్టులు కట్టించి, పూర్తి చేస్తున్నారు....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, పవర్‌లైన్స్ గురించి వారు అడిగారు. దాన్ని గురించి చెప్పండి.

శ్రీ ఎం.మారెప్ప : స్పీకర్ సార్, నేను నిదానంగా, నిబ్బరంగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. వాళ్లకు ప్రజలంటే గాని, సభ అంటే గాని ఇష్టం లేదు. ఏదో పేపర్లో వ్రాసిన దాన్ని చూసి లొల్లి చేసి, బయటకు వెళ్లిపోవడం, మీడియా ద్వారా ఏదో ఫోకస్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, వాళ్లు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ఫీడర్ లైన్స్ ఏవయితే ఉన్నాయో , వాటి గురించి అడుగుతున్నారు. అది చెప్పండి.

శ్రీ ఎం. మారెప్ప : వాళ్లు అడిగిన దానికి పూర్తి సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. అయితే నాకు రాక రాక సంవత్సరానికి ఒక క్వశ్చన్ వస్తుంది. దాన్ని కూడా వాళ్లు తప్పుదోవ పట్టిస్తున్నారు....

మిస్టర్ స్పీకర్ : చెప్పండి. Nobody is stopping you.

శ్రీ ఎం. మారెప్ప : స్పీకర్ సార్, రాష్ట్ర ప్రజలకు, రైతులకు సంబంధించిన ప్రశ్న ఇది. రాష్ట్రంలో 247 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు డెడికేటెడ్ పవర్ లైన్స్ 16 గంటలపాటు ఇవ్వడానికి గాను రూ. 39 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఒక్క కృష్ణా జిల్లాలోనే 23 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు రూ. 3.28 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అధ్యక్షా, 87 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు రూ. 17.68 కోట్లతో డెడికేటెడ్ పవర్ లైన్స్ ఇచ్చే విషయం పరిశీలనలో ఉంది. ఒక్క కృష్ణా జిల్లాలోనే రూ. 3 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 1739 .......

(అంతరాయం)

MR. SPEAKER: I request all the Members to please take their seats. Please take your seats. Anything more, Balaram garu?

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా క్వశ్చన్ రాకపోవడం మా దురదృష్టం. ఆయనది కాదు. లేక లేక ఆయనకు ఒక క్వశ్చన్ వస్తే, దాని గురించి థరోగా ప్రిపేర్ అయి ఉండి సమాధానం చెప్పవలసింది పోయి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మాకు ఈ విషయం అర్థమయ్యే, నిన్న పోస్టుపోన్‌మెంట్ గురించి లెటర్ ఇచ్చాము. మీరు పోస్టుపోన్ చేశారు. He is misleading the House. Deemed to have been answered అని చెప్పారు. He is misleading the House.

MR. SPEAKER: I will clarify that.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి : అవగాహన లేకుండా మంత్రిగారు మాట్లాడిన మాటల్ని మమ్మల్ని వినమని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది....

మిస్టర్ స్పీకర్ : ఒక నిమిషం బలరామ్‌గారూ, నిన్న మధ్యలో మీ రిక్వెస్టు వచ్చింది. That has been agreed. It is accepted. ఇప్పుడు మీరు ఈ ప్రశ్నకు సంబంధించి సమాధానం అడగండి.

శ్రీ కె. బలరామకృష్ణ మూర్తి : అధ్యక్షా, డెడికేటెడ్ పవర్ లైన్స్ గురించి మంత్రిగారు చెప్పారు. రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక, 2004 సం.లో ఎత్తిపోతల పథకాలకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఓ.కే. బాగానే ఉంది. అదే విధంగా 2006, మార్చి 5వ తేదీన మీ జిల్లా నిజామాబాద్‌కు వచ్చేటప్పటికి, అలీసాగర్, గుత్ప, అదే విధంగా దేవాదుల, తాటిపూడి, పుష్కరం తదితర భారీ ఎత్తిపోతల ప్రాజక్టులకు రోజుకు 16 నుండి 24 లక్షల రూ.ల వరకు విద్యుత్ ఖర్చు అవుతుంది, ఇవన్నీ రైతులే భరించాలని చెప్పారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్ విషయంలో కూడా అంతా అస్థవ్యస్తం చేస్తున్నారు అవగాహన లేకుండా. కనీసం సభలో చర్చకు వచ్చిన ఈ క్వశ్చన్‌కు కూడా మంత్రిగారు సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీరు ఈ ప్రశ్నకు సంబంధించి ఉప ప్రశ్నలు అడగండి.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి : ఇప్పుడు దీనికి వచ్చేటప్పటికి, ఈ స్కీమ్స్ అన్నీ 31-01-06న ఐ.డి.సి. వారు టేకప్ చేశారు. కొన్ని స్కీమ్స్ అయితే 2006 ఫిబ్రవరి నెలలో టేకోవర్ చేసినవి కూడా ఉన్నాయి. వాటి గురించి సమాధానాలు చెప్పడం లేదు. దానికి క్లారిటీ ఇవ్వాలి. ఐ.డి.సి. ప్రభుత్వానికి ఒక లెటర్ వ్రాసింది -- ఏమనంటే, డెడికేటెడ్ పవర్ లైన్స్ కొరకు రూ. 17,67,63,000 /- కావాలని చెప్పి. అయితే మంత్రిగారు ఆ మొత్తాన్ని అంతా శాంక్షన్ చేసేసినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : బలరామ్‌గారూ, ఒక నిమిషం వినండి. ఇప్పుడు,I will be closing the issue.ఈ ఇష్యూకి సంబంధించి Anything specific?

శ్రీ కె. బలరామకృష్ణ మూర్తి : నేను స్పెసిఫిక్‌గానే అడుగుతున్నాను. 20 గంటలు, 16 గంటలు పాటు పనిచేసే విధంగా లిఫ్టులను డిజైన్ చేశారు. గతంలో పూర్తిగా కరెంట్ ఉండేది కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా కాలువ చివరి భూములకు కూడా నీరు పారేది. అయితే ఈ రోజున లిఫ్ట్ ఆన్ చేసిన తర్వాత, మళ్లీ మధ్యలో ఏడు గంటలు అని, అయిదు గంటలు అని, నాలుగు గంటలు అని చెప్పి విద్యుత్ ఇస్తుండటం వల్ల మొత్తం సిస్టమ్ అస్తవ్యస్థం అవుతోంది. పారిన చోటే పారుతోంది. ఏడు కి.మీ. నిడివి ఉన్న కాలువలో ఒక కి.మీ. వరకే నీరు పారి, పంటలు పండుతున్నాయి. మిగతా పొలాలన్నీ బీడుగా తయారవుతున్నాయి. ప్రతి జిల్లాలో ఇదే పరిస్థితి.
ఉ..9.20

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, డెడికేటెడ్ ఫీడర్ లైన్స్ గురించి చెప్పండి.

శ్రీ ఎం. మారెప్ప : అధ్యక్షా, గౌ.సభ్యులు బలరామకృష్ణమూర్తిగారు మాట్లాడుతూ నేను హౌజ్‌ను మిస్‌లీడ్ చేస్తున్నానని, ప్రిపేర్ కాలేదని, అసత్యాలు మాట్లాడుతున్నానని చెప్పారు. నేను కూడా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌నే. అంతో ఇంతో సబ్జెక్టు ఉంది. నేను అబద్దాలు చెప్పే వాడిని కాదు. ఏదైనా ఉంటే, straight forward గా మాట్లాడే వ్యక్తిని.

వారు చెప్పిన అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల పథకాలు ఐ.డి.సి. పథకాలు కావు. తర్వాత, మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించిన ఎన్.ఎస్.పి. ప్రాజక్టు కింద 75 హెచ్.పి.ల పైబడిన 87 స్కీమ్‌లకు రూ. 17 కోట్ల విలువ గల డెడికేటెడ్ పవర్‌లైన్స్ మంజూరు దశలో ఉన్నాయి.

MR. SPEAKER: If you do not want to listen to me what can I do? Let us not waste time on one question only. The matter is closed. You have taken 25 minutes. He has replied.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

మీరు అడిగారు, వారు చెప్పారు. కూర్చోండి.

(ఈ దశలో శ్రీ డి. ఉమామహేశ్వరరావు మరియు శ్రీ కె. బలరామకృష్ణమూర్తిలు వెల్ దగ్గరకు వచ్చి, అంతరాయం కల్గించసాగారు)

మీరు దయచేసి ఒక నిమిషం వినండి. .....

(అంతరాయం)

What is this? He has replied. You cannot take more time. We will continue with other questions. You will get other opportunities.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి : ఒక్క చిన్న విషయానికి క్లారిఫికేషన్ ఇప్పించండి సార్.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పారండీ ! ప్రతి ప్రశ్నకు ఇలా ఇక్కడకు రావడం , It is not good.do..మీరు ఒకటికి, రెండు సార్లు మాట్లాడారు. మీ అభిప్రాయాలు చెప్పారు. If you want anything more to discussఇంకా ఫర్దర్‌గా డిస్కస్ చేయాడానికి అవకాశాలు వస్తాయి. ఇది క్వశ్చన్ అవర్. ఒక్క క్వశ్చన్‌కే 25 నిమిషాలు అయింది. మీ ప్రశ్న వచ్చింది కాబట్టి అక్కడనే ఆగాలంటే కష్టం. We will continue with other questions. ఎస్.....క్వశ్చన్ నంబర్ 7440, మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్.

## యూనిట్ భూమి కొనుగోలు ధర పెంచుట

ప్రశ్న నెం. 173 (7440)

సర్వశ్రీ /శ్రీమతి వంశీ కృష్ణ (అచ్చంపేట), సిహెచ్. వెంకట్రామి రెడ్డి , జె. కృష్ణారావు(కొల్లాపూర్), డి.కె.అరుణ(గద్వాల్) - గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) గత రెండు దశాబ్దాలుగా యూనిట్ భూమి కొనుగోలు ధర కేవలం రూ. 60,000/-లు మాత్రమేనన్న విషయం వాస్తవమేనా?

(ఆ) యూనిట్ భూమి కొనుగోలు ధరను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ):**

(అ) లేదండీ. 28-7-2005 తేది గల సాంఘిక సంక్షేమ (ఎస్‌సిపి. II-2) శాఖ ఎం.ఎస్. నంబరు 64 జి.ఓ. ద్వారా యూనిట్ ధరను రూ. 40,000/- నుండి రూ. 60,000/-లకు పెంచడమయింది. ఈ పెంపుదల 6-11-2004 తేదీ నుండి అమల్లోకి వచ్చింది.

(ఆ) అవునండీ.

(ఇ) యూనిట్ ధరను ఎకరాకు రూ. 1,00,000/-లకు (రూ. 90,000/- ఎన్‌ఎస్‌ఎఫ్‌డిపి రుణం, రూ. 10,000/-లు ప్రభుత్వ సబ్సిడీ) పెంచే ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతున్నది.

డా.సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, యూనిట్ ధర లక్ష రూ.లకు పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉందని చెప్పినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు బాగా పెరిగాయి. దానికి ముఖ్య కారణం జలయజ్ఞం. జలయజ్ఞం అంటే గతంలో కూడా మునులు జలయజ్ఞం అని చేసే వాళ్లు . అదే విధంగా గత ప్రభుత్వంలో కూడా జలయజ్ఞం జరిగింది. అయితే ఆ జలయజ్ఞానికి, ఈ జలయజ్ఞానికి ఉన్న తేడా ఏమిటంటే, వాళ్లు జలయజ్ఞం పేరిట గుట్టల కొద్దీ ఇంకుడు గుంతలు మాత్రమే త్రవ్వారు. రూ. 52 వేల కోట్లు ఖర్చు పెట్టి, ఎక్కడ కూడా ప్రాజక్టులు పూర్తి చేయలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, 26 పెద్ద ప్రాజక్టులు చేపట్టడమయింది. అందుకు రాష్ట్ర ప్రజలందరూ రాజశేఖర్‌రెడ్డిగారికి రుణపడి ఉన్నారు. జలయజ్ఞం అంటే నాకు తెలిసినంత వరకు ఆకాశగంగను కిందకు తేవడం, పాతాళగంగను పైకి తేవడం. ఈవేళ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పాతాళగంగను లిఫ్టుల ద్వారా పైకి లేపి, దాదాపు 20 లక్షల ఎకరాల్ని సాగులోకి తీసుకుని వచ్చిన ఘనత వారికే దక్కుతుంది. ఈ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర

ముఖ్యమంత్రిగారు పెద్దఎత్తున జలయజ్ఞం చేపట్టడం వల్ల ఈవేళ ప్రతి చోట కూడా, ప్రతి జిల్లాలో భూముల రేట్లు పెద్దఎత్తున పెరగడం జరిగింది. అంతేకాకుండా, ఉచిత కరెంట్ ఇవ్వడం ద్వారా గాని, రైతులకు సబ్సిడీలు ఇవ్వడం వల్ల కాని, సబ్సిడీలు ఇచ్చి ఎరువులు కొని ఇవ్వడం వల్ల గాని, పెద్దఎత్తున భూముల రేట్లు పెరిగాయి. ఎందుకంటే రాష్ట్రంలో Infrastructure development కానివ్వండి, Investment security వల్ల కాని, భూముల కొనుగోలు బాగా జరుగుతోంది. తద్వారా ఈ రోజు ఏ ప్రాంతంలో చూసినా, ఆఖరికి మా పాలమూరు జిల్లాలో కూడా ఒకప్పుడు డ్రైల్యాండ్ ఎకరం 20, 30 వేల రూ.ల కంటే ఎక్కువ ఉండేది కాదు, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఎకరం 60,80 వేల రూ.లు, లక్ష రూ.ల వరకు కొనుగోలు జరుగుతోంది. అయితే మంత్రిగారు యూనిట్ ధర లక్ష రూ.ల వరకు పెంచుతామంటున్నారు. నాకు తెలిసినంత వరకు ఎస్సీలకు డ్రైల్యాండ్ అయితే రెండు ఎకరాలు కొని ఇవ్వాలి. అదే విదంగా వెట్ ల్యాండ్ అయితే, ఒక ఎకరం కొని ఇవ్వాలి. మంత్రిగారు లక్ష రూ.లు ఇస్తామంటున్నారు. లక్ష రూ.లు సరిపోదు. దయచేసి దానిని లక్షన్నర రూ.లకు పెంచితే బాగుంటుంది. అదే విధంగా ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో, ఏ మండలంలో అయితే ఎస్సీ జనాభా అధికంగా ఉంటుందో, దానికనుగుణంగా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ ద్వారా ఎస్సీ లబ్దిదారులకు భూమి కొని ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రభుత్వం. అంతేకాకుండా, ఇందిరా ప్రభ .......

మిస్టర్ స్పీకర్ : ఎస్, వంశీకృష్ణగారూ, మీరు ఒక నిమిషం కూర్చోండి. మినిస్టర్‌గారూ చెపుతారు.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్: అధ్యక్షా, సోదరుడు వంశీకృష్ణ గారు అభినందించినందుకు వారికి ధన్యవాదాలు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, ఎస్సీ లబ్దిదారులకు ఇచ్చే యూనిట్ కాస్ట్ రూ. 40 వేలు మాత్రమే ఉండేది. అయితే పెరిగిన భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని గాని, ఎస్సీ లబ్దిదారులకు ఇంకా ఎక్కువ మేలు చేయాలనే ఉద్దేశ్యంతో గాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత యూనిట్ విలువను రూ. 40 వేల నుండి రూ. 60 వేలకు పెంచడం జరిగింది. ఆ విధంగా దళిత లబ్దిదారులకు ఎక్కడయితే 30,40 వేల రూ.లకు ఎకరం వస్తుందో, అక్కడ రెండు ఎకరాలు భూమి కొనుగోలు చేసి ఇప్పించే కార్యక్రమం చేశాము. అదే విధంగా ఎక్కడయితే వెట్ ల్యాండ్ ఎకరం రూ.60 వేలు ఉందో, అక్కడ ఎకరం భూమి ఇప్పించే ప్రయత్నం చేశాము. అయితే రాష్ట్రమంతటా భూముల విలువలు పెరిగాయని సభ్యులు చెపుతున్నారు. అది వాస్తవం. అందుకోసమే ప్రభుత్వం ఆలోచించి, యూనిట్ విలువను 60వేల రూ.ల నుండి లక్ష రూ.లకు పెంచాలని ఆలోచిస్తున్నది. తప్పకుండా పెంచడం జరుగుతుంది. నిన్ననే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ద్వారా యూనిట్ ధరను లక్ష రూ. లకు పెంచుతూ జి.ఓ. కూడా ఇష్యూ చేశాము. సోషల్ వెల్ఫేర్ నుండి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసే భూములకు కూడా యూనిట్ ధరను లక్ష రూ.లకు పెంచుతూ వారం, పది రోజుల్లో జి.ఓ. ఇష్యూ చేయడం జరుగుతుంది. అంటే ఒక్కొక్క లబ్దిదారుడికి మేము లక్ష రూ.లు ఇస్తాము. ఒక జిల్లాలో ఎకరం రూ. 50,60 వేల రూ.లకే దొరికితే, ఎకరంన్నర వరకు భూమి ఇస్తాము. మరో జిల్లాలో ఎకరం లక్ష రూ.లు ఉంటే ఎకరమే కొనుగోలు చేసి ఇస్తాము. అంటే యూనిట్ ధర మాత్రం లక్ష రూ.లు ఉంటుంది. అదే విధంగా వంశీకృష్ణగారు ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో అయితే ఎస్సీ జనాభా అధికంగా ఉంటుందో, అక్కడ ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలన్నారు. ఇప్పుడు ఆ విధంగానే జిల్లాల్లోని ఎస్సీ జనాభాను ప్రాతిపదికగా చేసుకుని, ఎస్సీ కార్పొరేషన్ నుండి నిధులు కేటాయించడం జరుగుతోంది. జిల్లా కలెక్టర్లు కూడా ఎస్సీ జనాభాను దృష్టిలో పెట్టుకునే స్కీమ్‌ల్ని గ్రౌండ్ చేస్తున్నారు.

డా.సిహెచ్. వంశీ కృష్ణ: అధ్యక్షా, ఇప్పటి వరకు ఏయే జిల్లాల్లో ఎంతెంత భూమిని కొనుగోలు చేశారు? మీరు ఇస్తామంటున్న లక్ష రూ.లు సరిపోదు. ఎందుకంటే చాలా ప్రాంతాల్లో భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి. డ్రైల్యాండ్ రెండు ఎకరాలు, వెట్ ల్యాండ్ అయితే ఎకరం ఇవ్వాలి కాబట్టి, యూనిట్ ధరను కనీసం లక్షన్నర రూ.లకు పెంచినట్లయితే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, భూముల విలువలు బాగా పెరిగి, రైతులకు లాభం చేకూరుతున్నది. ఈ రోజు మారుమూల గ్రామాల్ని చూసినట్లయితే, ఎకరం మూడు నుండి నాలుగు లక్షల రూ.లు వరకు ధరలు ఉన్నాయి. అదే రోడ్ సైడ్ భూములయితే, అయిదారు లక్షల రూ.ల వరకు ఉంది. మంత్రిగారు సమాధానం చెపుతూ, యూనిట్ ధరను లక్ష రూ.లు వరకు పెంచే విషయం పరిశీలనలో ఉందని చెపుతున్నారు. అయితే ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ కింద సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ కేటాయించే డబ్బులు ఖర్చు కాక, జిల్లాల్లో మిగిలిపోతున్నాయి. ఎందుకంటే, లక్ష రూ.లకు పావు ఎకరం కూడా రావడం లేదు. కాబట్టి యూనిట్ ధరను కనీసం రెండు, మూడు లక్షల రూ.లకు అయినా పెంచితే బాగుంటుందని, ఆ విధంగా దళితుల్ని మనం ఆదుకున్నట్లు అవుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌ.సభ్యురాలు సునీతగారు లక్ష రూ.లు సరిపోదు, రెండు, మూడు లక్షల రూ.లకు అయినా పెంచితే బాగుంటుందని సూచించారు. వారి సూచన బాగానే ఉంది. నాకేమి అభ్యంతరం లేదు. కాని ఇందులో చిన్న ఇబ్బంది ఉంది. ఎందుకంటే, ఒక్కొక్క లబ్దిదారునికి మనం లక్ష రూ.లు ఇస్తాము. అందులో రూ. 10 వేలు సబ్సిడీ కింద, మిగతాది మనం ఎన్ఎస్ఎఫ్డిసి ద్వారా రుణం ఇప్పిస్తాము. ఆ లబ్దిదారుడు ఆ అప్పును తిరిగి చెల్లించవలసిన అవసరం ఉంది. కాబట్టి రెండు లక్షల రూ.లకు పెంచితే, అతను అంత పెద్ద మొత్తాన్ని తిరిగి చెల్లించడం కష్టమవుతుంది. ఇంకొకటి, భూముల విలువలు బాగా పెరిగాయి, రోడ్ సైడ్ భూముల రేట్లు కూడా విపరీతంగా పెరిగాయంటున్నారు. మనం రోడ్ సైడ్ భూములు ఇప్పించం. మనం ఇచ్చే భూమి ఇళ్ల కోసం కాదు. వ్యవసాయం చేసుకోవడానికి. మనం ఇప్పిస్తున్న భూమి వ్యవసాయ యోగ్యంగా ఉండాలి. వంశీకృష్ణగారు కూడా యూనిట్ ధర పెంచాలన్నారు. మీరు చెపుతున్నది వాస్తవం. 2004-05 లో మనం యూనిట్ ధర పెంచాము. ఇప్పుడు మళ్లీ పెంచబోతున్నాము. ఇది కూడా సరిపోదని అనుకుంటే, మళ్లీ పరిశీలిస్తాము. ఇప్పుడు మాత్రం లక్ష రూ.లు మాత్రమే పెంచుతున్నాము. వారం, పది రోజుల్లో జి.ఓ.ను ఇష్యూ చేస్తున్నాము. వంశీకృష్ణగారు ఇప్పటి వరకు ఎంత భూమి కొనుగోలు చేశారని అడిగారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మనం 74,828 ఎకరాలు కొనుగోలు చేసి, 64,663 మంది లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. దీనికి గాను మనం రూ. 203.41 కోట్లు ఖర్చు చేయడమయింది.
ఉ.9.30

MR. SPEAKER: Q. No.174(7493) is postponed at the request of the Member.

## ఏనిమేషన్ విధానం

ప్రశ్న నెం.175(7022 )

సర్వశ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని), శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం)–

గౌ.న గనులు, భూ విజ్ఞాన మరియు సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములను తెలిపెదరాః

అ. యానిమేషన్ విధానాన్ని ప్రకటించాలన్న విషయం రాష్ట్ర ప్రభుత్వం యోచనలో ఉన్న మాట వాస్తవమేన్నా

ఆ. యానిమేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్న మాట వాస్తవమేనా?

మరియు

ఇ. ఐతే, యానిమేషన్ అకాడమీ రూపకల్పన ఎప్పటిలోగా జరుగును?

సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ల శాఖా మాత్యులు (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి )

అ. అవునండి

ఆ. అవునండి

ఇ. యానిమేషన్ అకాడమీ ఏర్పాటు యోచన యానిమేషన్ విధానంతోపాటుగా నిర్ణయించి, అమలు చేయటం జరుగుతుంది మరియు దీని పూర్తి రూపకల్పన 2008-09లోగా జరుగును.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా, ఐ.టి.,ఐ.టి.ఎస్., పి.పి.ఓ., సేవలకు అనువైన సదుపాయాలు కల్పిస్తూ, సానుకూల వాతావరణాన్ని గత మూడు సంవత్సరాల నుండి కల్పించి పరిశ్రమలను విస్తృతంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతున్న మన గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారి పని తీరును ఈమధ్య నాస్కాం అధ్యక్షుడు కిరణ్ గార్నిక్‌గారు అభినందించడం జరిగింది. ఈ క్రమంలో ఇప్పుడే గౌరవ మంత్రిగారు యానిమేషన్ అకాడమీని ప్రత్యేకంగా పెరుగుతున్న ఈ యానిమేషన్ ఇండస్ట్రీని రాబోయే కాలంలో దేశంలోనే 100 బిలియన్ డాలర్ల ఇండస్ట్రీ మన దేశానికి సంబంధించి వచ్చే నేపథ్యంలో ఒక యానిమేషన్ అకాడమీని ఏర్పాటుచేసేందుకు మన ముఖ్యమంత్రిగారు చెబుతున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నేను వేసిన ఈ ప్రశ్న ప్రత్యేకించి యానిమేషన్ అకాడమి పెట్టిలంటే మానవ వనరులు అవసరం. హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌చేయడానికి అవకాశం కల్పించవలసిన పరిస్థితులను ఏర్పాటు చేసుకోవలసిన విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు డిగ్రీలో, యూనివర్సిటీలో పలు సబ్జక్ట్స్ ఈ యానిమేషన్ సబ్జక్ట్ ఒక స్పెషలైజ్డ్ సబ్జక్ట్‌గా తీసుకొని దానిని ప్రవేశపెడితే డిగ్రీ చదువుకున్నవారు, పి.జి. చదువుకున్నవారు రాబోయే కాలంలో మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో పోతే మంచి ఉద్యోగావకాశాలు కల్పించే రీతిలోమన రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఒక ఉదాహరణగా ఉంటుందని మా అభిప్రాయము. గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, మాకు తెలిసిన విషయం ప్రకారంగా, రాష్ట్రంలో యానిమేషన్, గేమింగ్ రంగంలో పెట్టుబడులకు, ఉపాధి అవకాశాలు ఏ మేరకు ఉన్నాయో అడుగుతున్నాను. రెండవది, ఏదైనా స్థలాలు ఈ యానిమేషన్ రంగంలో, గేమింగ్ రంగంలో ఏమైనా

స్థలాలు ముందుకు వచ్చాయా? యానిమేషన్ రంగంలో మీరు ఏర్పాటు చేస్తామనుకున్న అకాడమి హైదరాబాద్‌కు పరిమితం చేస్తారా? లేకుంటే డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో తీసుకువెళ్లే ఆలోచన చేస్తున్నారా? ఏమయినా పట్టణాలకు అవకాశం ఇచ్చి ఏదైనా ఆలోచన చేస్తున్నారా? ఈనాడు రాష్ట్రంలో నెలకొల్పాలనుకున్న యానిమేషన్ అకాడమికి చేపట్టే కార్యక్రమానికి ఒక పాలసి నిర్ణయం తీసుకుంటామని 2007-08లో తీసుకుంటామని చెప్పారు. ఎప్పుడు తీసుకుంటారనీ, త్వరగా తీసుకుంటే దేశంలోనే మనం ప్రో-యాక్టివ్‌గా ఉంటాము, దానివల్ల మన పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉంటుంది కాబట్టి ఎప్పుడు తీసుకుంటారని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఐ.టి, మన రాష్ట్రంలరోని నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతంలోని ప్రతీ బడుగు, బీద కుటుంబాలకు సమగ్ర, ఆర్థిక మరియు సాంఘిక అభివృద్ధికి ఒక పనిముట్టుగా ఉపయోగపడాలన్నది గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ఆశయం. ఈ ఆశయంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన ప్రియతమ ముఖ్యమంత్రిగారు అదే లక్ష్యంతో ఐ.టి. రంగాన్ని కూడా మారుమూల గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనే పట్టుదలతో ఉన్నారు. కాబట్టి, ఐ.టి. రంగం గణనీయమైన ప్రగతిని సాధించింది. ఐ.టి ఆధారిత సెవల్లో యానిమేషన్ విధానాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావించింది. ఈ రంగంలో, డిగ్రీ చదివిన విద్యార్థులతోపాటు తక్కువ విద్యార్హత కలిగిన వారికి కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఫైన్ ఆర్ట్స్‌లో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ కలిగినవారికి యానిమేషన్‌లో 6 నెలల శిక్షణ పూర్తి చేసుకుంటే, ఉద్యోగావకాశాలు వెంటనే దొరికే అవకాశాలు ఉన్నాయి. పదవ తరగతి లేదా, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూడా ఎక్కువల కాలం శిక్షణ ఇవ్వడం ద్వారా యానిమేషన్ మరియు గేమింగ్ ఇండస్ట్రీలో ఉపాధి పొందే అవకాశాలున్నాయని స్పష్టంగా అర్థమవుతోంది. ప్రపంచంలో యానిమేషన్, గేమింగ్ ఇండస్ట్రీలో ఉపాధి పొందే అవకాశాలున్నాయి. ప్రపంచంలో యానిమేషన్, గేమింగ్ మార్కెటింగ్‌కి రు.80 బిలియన్ యు.ఎస్. డాలర్లు, అంటే రు.3 లక్షల 60 వేల కోట్లు 2006కి మార్కెటింగ్ జరుగుతుంది. 2010కి 123 బిలియన్ యు.ఎస్ డాలర్లు అంటే, దాదాపు రు.5 లక్షల 53 వేల కోట్లు అవుతుందని అంచనా వేయడం జరుగుతుంది. భారతదేశంలో చూస్తే, 2006 వరకూ 354 బిలియన్ యు.ఎస్. డాలర్లు అంటే రు.1,593 కోట్లు మార్కెటింగ్ చేస్తున్నాము. 2010 నాటికి రు.869 మిలియన్ యు.ఎస్. డాలర్లు, రు.3,910 కోట్లు అవుతుందని అంచనా. రాష్ట్రంలో 16 యానిమేషన్ కంపెనీలు పని చేస్తున్నాయి.

ఉ.9.40

దీనిని ప్రస్తుతానికి తీసుకుని, ఇంటర్మీడియెట్, డిగ్రీ, పి.జి. చదివిన వారికి ఉద్యోగావకాశాలు వైడర్ స్కోప్‌లో కల్పించడానికి దీనిలో మీ పాలసీ నిర్ణయంలో తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబిత : పాలసీ నిర్ణయం వంటిది తప్పకుండా చర్చించడానికి అవకాశాలు కల్పించడానికి, వస్తున్న కంపెనీలకు ఎటువంటి సదుపాయాలు కల్పించాలి, ఏ విధంగా వెసులుబాటు కల్పించాలి అనేది ఆలోచిస్తూ, ఉపాధి కల్పించడం అనేది విధివిధానంలో రావడం జరుగుతుంది. ఈ సంవత్సరంలో ప్రత్యేక పాలసీని అనౌన్సు చేయడం జరుగుతుంది.

## భువనగిరి మునిసిపాలిటీలో త్రాగునీటి సమస్య

ప్రశ్న నెం.176(7411)

సర్వశ్రీ కె. నగేష్(ఆలేరు), శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి (చేర్యాల), శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. నల్గొండ జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో త్రాగునీటి సమస్యను, ప్రాథమిక అవసరాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు వున్నాయా;

ఆ. అయితే, వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారు?

ఇ. ప్రస్తుతం అమలు పరుస్తున్న పథకాల వివరాలు, వాటి ప్రగతి ఏమిటి;

ఈ . జిల్లాలో ఇతర మునిసిపాలిటీల మాదిరిగా భువనగిరి మునిసిపాలిటీని అభివృద్ధి పరచకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ. అవునండీ. కేంద్ర ప్రభుత్వ పథకాల క్రింద నీటి సరఫరా పంపిణీ నెట్‌వర్క్, మురికివాడల అభివృద్ధి, సి.సి. రోడ్లను సమకూర్చడానికి ప్రతిపాదనలు వున్నాయి.

ఆ. యుఐడిఎస్ఎస్ఎంటి, ఐహెచ్ఎస్‌డిపిల కింద ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది.

ఇ. సైనిక్‌పురి మాస్టర్ బ్యాలన్సింగ్ రిజర్వాయరు నుండి శుద్ధి చేసిన నీటితో రూ.23.65 కోట్ల వ్యయంతో నీటి సరఫరా పథకాన్ని చేపట్టి, పూర్తి చేయడమయింది. పథకాన్ని త్వరలో ప్రారంభించడమవుతుంది. దరిమిలా, రోడ్లు, డ్రెయిన్స్ వంటి అభివృద్ధి పరమైన పనులను చేపట్టేందుకు మునిసిపాలిటీకి ప్రత్యేక గ్రాంటుగా రూ.2.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది. 70 శాతంప పనులు పూర్తయ్యాయి.

ఈ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె. నగేష్ : అధ్యక్షా, ఈ రోజు భువనగిరి మునిసిపాలిటీలో 50,407 మంది జనాభాతో 30 వార్డులతో జిల్లాలో మొట్టమొదటి మునిసిపాలిటీగా ఉన్నదానికి ఇప్పటి వరకూ అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. 1967-68 నుంచి వాటర్ సప్లయ్ సిస్టం ఏర్పడింది. అప్పటి నుంచి గత 10-15 సంవత్సరాల నుంచి ప్రజలకు నీళ్లు 3 రోజులకు, 2 రోజులకు వస్తున్నాయి. ఇప్పుడు 3 నుంచి 5 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి. నెలకి రూ.9 లక్షల నుంచి రూ.10 లక్షల ఆదాయం మునిసిపాలిటీకి ఉన్నా, రూ.6 లక్షలు మునిసిపల్ ఉద్యోగుల జీతభత్యాలకు పోగా, మిగిలినది నీళ్లకు అవుతున్నాయి. రూ.23 కోట్లతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ నీళ్లు త్రాగే అవకాశం లేదు. పైపులైను వేస్తే అక్కడ పగిలిపోయే పరిస్థితి. దాదాపు 9 ఓహెచ్ఆర్‌లు, 2 ఓపెన్‌వెల్స్ 68 సబ్‌మెర్సిబుల్ పంప్స్,

171 బోర్సు విత్ హేండ్ పంప్సు ఉన్న పట్టణంలో 4,036 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. పైపులైను డైరెక్టుగా తీసుకోవడం వల్ల ప్రజలకు నీరు అందని పరిస్థితి ఉంది. రోజుకు రూ.18,900లు ఖర్చు చేయడం వల్ల డబ్బులు ఏమాత్రం సరిపోవడం లేదు. భువనగిరి చెరువులో 360 ఎకరాల వైశాల్యంతో 1346 ఫసలీ సంవత్సరం నుంచి ప్రారంభమైన దీనికి, లేకలేక మొన్న మొట్టమొదటిసారి చెరువు నిండింది. బుంగలుపడి మొత్తం నీళ్లు పోయాయి. మత్తడి చాలా రిపేర్లు ఉన్నా ఇప్పటి వరకూ ఎవరూ పట్టించుకోలేదు. దాని వల్ల రోజూ నీళ్లు వేస్టు అయి, 10 సంవత్సరాల భూగర్భ జలాలు ఎండిపోయి, దీనావస్థలో ఉంది. ఇప్పటివరకూ పైపులైను రూ.23 కోట్లతో సైనిక్‌పురి నుంచి వచ్చినప్పటికీ ఇంకా భువనగిరికి డిస్ట్రిబ్యూటరీ లైన్సు వేయలేదు. దీనికి రూ.7 కోట్లు మునిసిపాలిటీకి కట్టాలని చెప్పడం వల్ల పనులు ఆగిపోయాయి. ఆ రూ. 7 కోట్ల నిధులు గవర్నమెంటు డైరెక్టుగా కట్టి, భువనగిరి ప్రజల దాహార్తిని తీర్చాలి. 2005-06లో నాన్‌ప్లాను కింద రూ.2 కోట్లు మంజూరు చేశారు. కాని వాటిలో ఒక కోటి రూపాయలు మాత్రమే రిలీజు అయింది. ఇంకో కోటి రిలీజు చేయాలి. ప్రభుత్వం త్వరగా రిలీజు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గత ఉగాదికి వార్డుకు లక్ష రూపాయలు ఇస్తామని పెద్దలు ప్రకటించారు. మళ్లీ సోమవారం నాడు ఉగాది వస్తోంది. ఇంకా లక్ష రాలేదు. ఎందుకంటే భువనగిరి పైపు లైను ద్వారా యాదగిరిగుట్టకు లక్షలాది ప్రజలకు నీళ్లు వచ్చే పరిస్థితి. కాబట్టి భువనగిరి పైపులైను ద్వారా మా యాదగిరి గుట్టకు నీళ్లు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ప్రశ్నలో ఇతర మునిసిపాలిటీల మాదిరిగా అభివృద్ధి పరచకపోవడానికి కారణాలు ఏమిటంటే, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. అది కరెక్టు కాదు. నూటికి నూరు పాళ్లూ తప్పు. మిర్యాలగుడా మునిసిపాలిటీకి రూ.48.5 కోట్లు డ్రైనేజి కోసం, వేరే వాటి కోసం ఇచ్చారు. పనులు అవుతున్నాయి. అదే విధంగా పురా కూడా అక్కడే ఇచ్చారు. పురా మిర్యాలగూడకి కాదు, భువనగిరికి ఇవ్వాలి. ఎందుకంటే, ప్రపంచంలో అరుదైన ఏకశిలా దుర్గం ఉందిక్కడ. మొన్న తెలంగాణా జాతర సమయంలో లైటింగ్ పెడితే గోల్కొండ కంటే బ్రహ్మాండంగా ఉంది. దానికి లైటింగ్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి. హైదరాబాదుకు 46 కిలోమీటర్ల దూరంలో ఉంది. నల్గొండకు 34.5 కోట్లు డ్రైనేజి కోసం ఇచ్చారు. రూ.4.5 కోట్లు నీటిసరఫరా కోసం ఇచ్చారు. పనులు పూర్తయ్యాయి గత సంవత్సరం. సూర్యాపేటకు రూ.23.5 కోట్లు ఇచ్చారు. ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు అంటే, దానిని మినిస్టరు గారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. భువనగిరి మునిసిపాలిటీకి నిధులు ఇవ్వాలని స్పష్టంగా కోరుతున్నాను.

MR. SPEAKER: You have raised too many supplementaries. You leave at least half of them to the Constituency Member.

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డి(భువనగిరి) : స్పీకర్ సార్. మంత్రి గారు ప్రాజెక్టు పూర్తి అయింది కాని ఇంకా నీళ్లు అందించలేదని అన్నారు. 3 నెలల క్రితం మేము అధికారులతో మాట్లాడినపుడు ఇమీడియెట్‌గా ఇస్తామని అన్నారు గానీ ఇప్పటి వరకూ నీళ్లు విడుదల చేయలేదు. అదే విధంగా గతంలో ఈ ప్రాజెక్టు మంజీరా వాటర్ బోర్డు వాళ్లు ఇవ్వం అని అన్నపుడు ముఖ్యమంత్రి గారితో వత్తిడి తీసుకువచ్చి హడ్కో తో టైఅప్ పెట్టుకుని రూ.23 కోట్లతో చేయించడం జరిగింది. దీనికి రూ.17 కోట్లు హడ్కో రుణం ఇచ్చినా రూ.7.5 కోట్లు కౌంటర్ గ్యారంటీ ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఇంటర్నల్ పైపులైనుకి కొంత కౌంటర్ గ్యారంటీ ఇచ్చి, ఆ మిగిలిన ఎమౌంటు రిలీజు చేస్తే, అది పెండింగులో ఉందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా 4 వ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. అన్ని మునసిపాలిటీలతో సమానంగా భువనగిరికి ఎందుకు ఇవ్వలేదని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇది మునిసిపల్ ఛైర్మన్ అసమర్ధతా లేక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు కాబట్టి ఇవ్వకూడదని ఉద్దేశ్యమా? మంత్రి గారిని అడుగుతున్నాను. ఏది ఏమయినా భువనగిరికి మంచి నీటి ఎద్దడి చాలా ఉంది. సమ్మర్ వచ్చేసింది. గతంలో మా ప్రభుత్వం ఉన్నపుడు సంవత్సరానికి రూ.30 లక్షల వరకూ ఇచ్చి, ట్యాంకర్లతో నీళ్లు అందించే పరిస్థితి ఉండేది. ఈ మూడున్నర సంవత్సరాలలో ట్యాంకర్లకు నిధులు ఒక్క పైసా విడుదల కాలేదు. ఎందుకు విడుదల చేయలేదని అడుగుతున్నాను. ఈ మంజీరా నీటి పథకానికి వీలైనంత త్వరగా నీళ్లు వదలాలి. పని పూర్తి అయింది. నీళ్లు వదిలితే వచ్చే పరిస్థితి ఉంది.

ఇంటర్నల్ పైప్‌లైను కొంతమేర పాతది ఉంది. కొత్తలైన్సుకు ఇమీడియెట్‌గా టెండరు పిలవండి. నీళ్లు వదలేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని డిమాండు చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నాగేష్ గారు చాలా గంభీరమైన ఉపన్యాసం ఇచ్చారు. కాని మాకు పక్షపాతం లేదు. పక్షపాత రహితంగా రాష్ట్రంలో ఉండే అన్ని మునిసిపాలిటీలను ఆదర్శవంతంగా చేయాలనే సద్భావంతో మంచినీటి పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ప్రత్యేకంగా భువనగిరి విషయంలో, ఇతర మునిసిపాలిటీలతో సమానంగా ఎందుకు అభివృద్ధి పరచలేదూ అంటే మేము వచ్చేక చాలా మంచిగా అభివృద్ధి చేయడానికి, అంతకు ముందు ఏర్పాటు చేసిన పథకాలను ఇంప్లిమెంటు చేసి, ఆ పనులు పూర్తి చేసి, మంచినీటి సమస్యను ప్రధానంగా పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంది. డిపార్టుమెంటుకు కూడా ఉంది.

గౌరవ సభ్యులు నగేష్ గారికి మనవి చేస్తున్నాను. ఒక మంచినీటి స్కీము పూర్తి అయింది. ఆయన ఎక్కడో రూ. 250 కోట్లు, రూ.150 కోట్లు పట్టణాలకు ఇచ్చారంటున్నారు. కాని ఇది పురాతనమైన పట్టణం. ప్రాధాన్యత కలిగినది. ఆ పట్టణానికి ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత నిచ్చి, మంచినీరు గాని, సిసి రోడ్లు గాని, డంపింగ్ యార్డులు గాని సమకూర్చడం మరియు ఈ పట్టణంలో రూ.2300 మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది.

**ఉ . 9 . 50**

అదేవిధంగా 23 వందల వ్యక్తిగత మరుగుదొడ్లు ఆ పట్టణంలో ఏర్పాటుచేయడమయింది . ఇంకా 13 వందల మరుగుదొడ్ల నిర్మాణం చేయడానికి కావలసిన పథకాన్ని ఇప్పుడు అమలుచేస్తున్నాము . సిసి రోడ్లు వేయడానికి పథకాన్ని ఒకటి ప్రతిపాదించాము . ఈ మంచినీటి సమస్య కాకుండా ఇంకా రు . 2 కోట్లు మా ప్రభుత్వం నుండి ఇతర సౌకర్యాలు కల్పించడానికి ఇవ్వడం జరిగింది . ఇప్పటికి రు . 1 కోటి విడుదల చేశాము . ఇంకా రు 1 కోటి విడుదల ఏప్రిల్‌లో చేస్తాము . మొత్తం 75 శాతం పనులు పూర్తి అయ్యాయి . గౌరవ శాసనసభ్యురాలు చెప్పినట్లు తప్పకుండా మంచినీటి కొరత పరిష్కరిస్తాము . 4, 5 రోజులకు ఒకసారి ఇస్తున్నారు అని, నాగేష్‌గారు చెప్పారు కానీ రోజు విడిచి రోజు మంచినీరు ఇస్తున్నాము . పవర్ బోర్లు పనిచేస్తున్నాయి, హ్యాండ్ బోర్లు కూడా పనిచేస్తున్నాయి . పాత స్కీము పనిచేస్తున్నది . ట్రాన్స్‌పోర్టేషన్‌కు తప్పకుండా ప్రాధాన్యత ఇచ్చి ఈ రెండు మూడు సంవత్సరాలలో

ఎక్కడా మంచినీటికి కొరత లేకుండా చేశాము . ఇప్పుడు కూడా అదే ప్రాధాన్యత ఇచ్చి మంచినీటి కొరత లేకుండా భువనగిరి పట్టణానికి ప్రవేశపెట్టిన స్కీములన్నీ కూడా అతిత్వరలో పూర్తి చేసి, ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా సౌకర్యం కలిగిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : వాటర్ ట్యాంకర్స్ నీటి ఎద్దడి ఉన్న సమయంలో కొనసాగిస్తారా అని అడిగారు . చెప్పండి .

శ్రీ కోనేరు రంగారావు : స్పీకర్ సర్, వాటర్ కొరత ఏదన్నా ఉంటే , ఇబ్బంది ఉంటే ట్రాన్‌పోర్టేషన్‌కు మేము చాలా ప్రాధాన్యత ఇస్తున్నాము . ప్రతి పట్టణంలోను ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టి ఇబ్బంది ఉన్నచోట మంచినీరు సరఫరా చేస్తున్నాము . ఇక్కడకూడా తప్పకుండా చేస్తాము .

( గౌరవ సభ్యురాలు శ్రీమతి ఎ ఉమా మాధవరెడ్డి తమ స్థానం నుండి లేచి నిలబడి దీనికి సంబంధించి ఒక సమావేశం ఏర్పాటుచేయాలని కోరసాగారు )

మంచినీరు గురించి చెప్పానమ్మా, అతి త్వరలోనే మేము ఈ స్కీమును ప్రారంభిస్తాము . ఈ స్కీము అతిత్వరలోనే పూర్తయింది, ఇంకా నెట్‌వర్క్ ఉంది . ఆ నెట్‌వర్క్‌ను కూడా చూడకుండా మంచినీరు ఇవ్వడానికి లేదు ఈ స్కీము ప్రారంభించడానికి ఆలోచన చేస్తున్నాము .

అధ్యక్షా, ఏదన్నా సమస్య ఉంటే తప్పకుండా పరిష్కారం చేస్తాము . భువనగిరి పట్టణం విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నాము . ఆ స్కీములన్నీ పూర్తి చేసాము . మీకు ప్రత్యేకంగా మీటింగ్ పెట్టాల్సిన అవసరం లేదు . కావాలంటే మీరు మా అధికారులతో మాట్లాడండి, నేను చెబుతాను . కావాలంటే మీ సజెషన్ ఏమన్నా ఉంటే చెప్పండి .

ఉ.**10-00**

**MR. SPEAKER : LAQ Nos. 177(7203 ), 178(7476) and 179(7283) have been postponed at the request of the Members.**

**ఖాయిలా పడిన పరిశ్రమలకు బడ్జెట్ కేటాయింపు**

ప్రశ్న నెం.**180(7171)**

**Sri Akbaruddin Owaisi**(Chandrayanagutta)**, Mumtaz Ahmed Khan(Yakatpura), Syed Ahmad Pasha Quadri(Charminar), Mohd. Moazam Khan (Asifnagar), G. Kishan Reddy(Himayatnagar) -** Will the Minister for Tourism, Sugar, Major Industries, Commerce and Export Promotion be pleased to state:

a) Whether it is a fact that the Government had announced in the last Budget Session 2006-2007 for allocating budget to Sick industries under Industrial Infrastructure Development Funds?
b) f so, the amount required, allocated and released in the last 2 years?
c) he number of industries restarted with the help of this fund and number of them in progress; and
d) The details thereof?

**MINISTER FOR TOURISM( SMT. J. GEETHA REDDY) :**

a) No sir.
b) Does not arise.
c) Does not arise.
d) Does not arise.

SRI AKBARUDDIN OWAISI : Sir, through you, my question to the Hon'ble Minister is that without any funds being allocated how would the small scale industry sector be revived. Sir, if I am wrong, I may be corrected.

Sir, the total industries in Andhra Pradesh are 1.43 lakhs and out of that 38,000 units have already been closed down due to sickness. Sir, if we have to go by the figures, in Ranga Reddy Dist. alone, the total number of industries are 12,647 out of which only 5477 are functioning now and 6770 units have been closed down.

Sir, with regard to Hyderabad District, the total number of industries are 8010 and out of that 3722 are functioning and 4287 have become sick. Sir, if we go into other districts, the total number of industries are 3190 and out of that 1482 are functioning and 1707 have become sick.

Sir, through you, I would like to know from the Minister whether these figures are correct? If my figures are not incorrect, they may kindly be corrected. Sir, through you, I would also like to know from the Hon'ble Minister about the 1) total number of sick industries in the State, 2) their capital investment, 3) the number of employees employed by them, 4) the reasons as to why they have become sick, and the 5) measures required for their revival and rehabilitation. Sir, I would also like to know as to whether any survey has been conducted by the Industries Department on these sick industries.

MR. SPEAKER : (Addressing the Minister) : The Member is asking as how the Government would revive these industries without making any sort of allocation ?

DR. J. GEETHA REDDY : Sir, the Hon'ble Member has asked me as to whether any allocation has been made in the budget to revive these sick industries under the Industrial Infrastructural Development Fund ? So, the question itself is self-explanatory, in the sense that he is questioning about the fund for the revival of industries. The infrastructural development fund is basically for the development of infrastructure. But it is not for the revival of sick industries. Sir, though the intentions of the Member are sincere and honest, I think his question would have put in a different form. Sir, if the question would have put in the right form, I would have given him the right answer.

Sir, in fact, Government does have a fund for the revival of the small-scale industries. I wish to to into those details, if the Chair would accord me permission to do so.

MR. SPEAKER : You can proceed.

DR. J. GEETHA REDDY : Sir, now the Member does really understand that the question has not been raised correctly because here we are talking about the Industrial Infrastructural Development Fund, which is entirely different from the Revival Fund. Sir, this government under the Chief Ministership of Dr. YS Rajasekhara Reddy Garu, is very.....very concerned about the sick industries. We are doing our best. Now, coming

back to the subject of small scale industries, though the question is a little bit different, I am still making an effort to show that this Government is a Humanitarian Government, a Caring Government. So, I wish to give an answer even though the question has not been raised in the right form.

Sir, we have basically got a scheme which is known as Small Scale Industries Revival and Rehabilitation Scheme. This has come up in the year 2006, vide GO No.203, which is nothing but a modification of an earlier GO which is now known as AP Small Scale Sick Industries Revival and Rehabilitation Scheme. This GO was issued on 20th July 2006. I would like to inform the Hon'ble Member that the Government has earmarked the said fund under AP Small Scale Sick Industries Revival and Rehabilitation Fund but not under Industrial infrastructure Development Fund. Sir, that is where he has gone wrong. So, for the purpose of partially compensating the crisis, an arrangement was made with financial institutions and various banks for rehabilitating sick small scale industries. Sir, under GO No.203, they will be given relaxations under Land Ceiling Act, they will also get interest rebate from banks and financial institutions, they will get deferment of arrears from Commercial Taxes Department and they will also get some relief from paying energy charges.

Sir, in this procedure, the banks and other financial institutions play a major role. They will scrutinize case by case and if they are convinced they they will recommend the case for revival along with a package to the State Level Committee headed by the Principal Secretary to Industries. Sir, this is about the Small Scale Industries.

With regard to Medium and Major Industries, there is a Board for Industrial Financial Reconstruction, BIFR we call it, and there is also an institution called AIFR. Sir, once the Board decides as to which one is the sick industry, it is referred to a Four Member Board constituted by the State Government in 1988. Once the Board looks into the case and gets satisfied with the situation, no coercive measures will be applied to collect the arrears. In some cases, the managements are being transferred to workers and in such cases the workers will also become part of the package and the benefits will also be extended to them. Benefits such as Sales Tax Exemption, moratorium for two years, Waiver of Penal Interest on Term Loan, Permission to Sell Land, to reduce rate of interest by 2%, sanction of Additional Term Loan are some of the benefits extended to them.

Under the scheme extended under GO No.203, during the year 2004-05, 29 units were given concessions and during 2005-06, 70 units were extended similar concessions. Sir, if the Members wants further more details, year wise and district-wise, the same can be made available to him from my side. Sir, this Government under the Chief Ministership of Dr. Y.S. Rajasekhara Reddy Garu is committed for the revival of sick industries.

SRI SKBARUDDIN OWAISI : Sir, the Hon'ble Minister gave a detailed reply. She has rightly said about the Industrial Infrastructure Fund. But Sir, through you, I would like to request you to see my question once again. It says " Whether it is a fact that the Government has announced in the last Budget Session 2006-07 for allocating budget to Sick Industries under Industrial Infrastructure Development Fund?" So, the question itself is with regard to sick industries and there is no doubt about that. Hon'ble Minister has also well said about the Industrial Revival and Rehabilitation Scheme for 2006-07. She had also mentioned about the Small Scale Sick Industries Revival and

Rehabilitation Fund. Even though she has mentioned about it, she had not spelt out about the amount earmarked under this fund.

Sir, on page No.59 of the Economic Survey it was said that for the purpose of partially compensating, sacrifices made by the financial institutions, banks etc. She had at length spelt out the relief measures being taken up for the revival of sick industries. Sir, but these relief measures can not be implemented without any funds being earmarked for this purpose. Sir, again it was said that interest rebate would be given on the loans given by banks and other financial institutions. It was said that 6% interest subsidy will be given. Even for that also funds are needed.

Next, the Hon'ble Minister had also informed that 29 units have been revived. Sir, one could imagine that out of these 38,000 sick units, only 29 units have been revived. The reason behind this poor revival rate is mainly due to meagre allocation of funds. Sir, if we see the amount earmarked for the revival, it is only Rs.3.00 crores. Therefore, the pace of revival is not what it should be.

Sir, again to study the sickness of SSI units, Rs.5.00 crores have been sanctioned during the last year. Through you, my question to the Minister is what were the findings of that study and how far they have been implemented? Secondly Sir, there was also a mention about AP Small Scale Industries Revival and Rehabilitation Board. Sir, through you, I would like to know the efforts put in by the Board to revive the sick industries and recommendations, if any, are given by them?

ఉ10.10

At the beginning, the Hon'ble Minister has said that the Member is not understanding the question and I was just sitting quiet and not interrupted the Hon'ble Minister's reply. When I am on the question, I need a proper reply. If there is no reply, it is very sad and disheartening. When we come prepared, we do not get proper answers and they say that time is not sufficient. Sir, we are here for the revival of the sick units.

DR. J. GEETHA REDDY: Sir, the Member already knows what is in the budget and that is what I want to reiterate. However, if the demand increases, this Government is very, very caring and concerned. It will certainly do its possible. I would like to remind one thing that Dr. Rajasekhara Reddy's Government after coming into power has revived six sugar factories and they are now doing extremely well. Of course, the prices are coming down. After revival of these six sugar factories, they have made a profit of Rs.32 crores and that credit goes to this Rajasekhara Reddy's Government. We are taking up this matter very seriously.

SRI AKBARUDDIN OWAISI: Sir, I want to register my protest. Everyone is aware that the Congress Party in its election manifesto has promised that it is going to revive the sick industries in the state. But the Congress Party has failed in reviving the 38000 sick industries and inspite of repeated number of requests, the government has failed in reviving these sick industries, due to which so many people have not only lost their employment but the five hundred acres of land, which are alloted to these sick units are being getting sold away and the government is not acting seriously in reviving the sick units. In this regard, I on behalf of my party would like to register strong protest.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### క్రొత్తగా ఏర్పడిన పురపాలక సంఘాలలో వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి టారిఫ్

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 180-ఎ(7523-S)

Smt. K. Prabhavathamma(Rajampet), Dr. D.L. Ravindra Reddy (Maidakur) & Smt. K. Sujathamma(Dhone)- Will the Minister for Information and Public Relations, Energy & Coal be pleased to state:

(a) The tariff fixed for the street Lights, Pump Sets etc., in the Major Gram Panchayats in the state;
(b) The tariff fixed in the newly formed Municipalities; and
© Whether there is any proposals with the Government to fix the same tariff for the newly formed Municipalities as was fixed for Major Gram Panchayats?

**HON'BLE MINISTER FOR ENERGY & COAL (SRI MOHD. ALI SHABBIR):**

(a) The tariff fixed by the APERC for the Major Gram Panchayats for the 2006-2007 is as follows:

**<u>A. Stree Lighting:</u>**

| | |
|---|---|
| Major Panchayats | : 208 paise per unit |
| Minimum charges | : Rs.2.00 per point per month |

FSA will be extra as applicable.

**<u>B. Public Water Supply Scheme:</u>**

**Minor / Major Panchayats:**

| | |
|---|---|
| Upto 2500 units | : 20 paise per month |
| Above 2500 units | : 50 paise per unit |

FSA will be extra as applicable.

(b) The tariff fixed by the APERC for Municipalities for the 2006-2007 is as follows:

| **A. Street Lighting:** | **For all units consumed.** |
|---|---|
| Nagarapalikas & Municipalities Gr. 3 | : 274 paise per unit |
| Municipalities Gr. 1 & 2 | : 326 paise per unit |
| Municipalities Selection & Spl. Grade | : 353 paise per unit |
| Minimum charges | : Rs.6/0 per point per month |

FSA will be extra as applicable.

**<u>B. Public Water Supply Scheme:</u>**

**All Nagarapalikas & Municipalities**

| | **Energy Charges** | **Fixed Charges** |
|---|---|---|
| Upto 1000 units | 375 paise/unit | Rs.20/HP/Month |

Balance units 405 paise/unit of contracted load to a minimum of Rs.100

FSA will be extra as applicable.

© No, sir.

శ్రీమతి కె. ప్రభావతమ్మ: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాలా బాగుంది. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత దాదాపు 17 మేజర్ గ్రామపంచాయతీలను – సబ్జెక్ట్ టు కరెక్షన్ – మునిసిపాలిటీలుగా మార్చారు. గతంలో ఈ మేజర్ గ్రామపంచాయతీలకు విద్యుత్ ఛార్జెస్ యూనిట్‌కు రు. 0.50 పైసలు వుండేది. ఇప్పుడు మునిసిపాలిటీలుగా మార్చిన తరువాత రు. 2.40 చేశారు. గతంలో రు. 80,000, రు. 90,000 కరెంట్ ఛార్జెస్ వస్తూ వుంటే, యిప్పుడు దాదాపు రు.3 లక్షల 50 వేలు దాకా విద్యుత్ బిల్ వస్తోంది. పంచాయతీలను మునిసిపాలిటీలుగా మార్చిన తరువాత వనరులను పెంచుకోవడానికి కొంత కాలం పడుతుంది. ఆ కొంత కాలం విద్యుత్ ఛార్జెస్ రు. 0.50 పైలు వున్న దాన్ని కంటిన్యూ చేయవలసిందిగా కొత్తగా చేయబడిన మునిసిపాలిటీస్ అన్నీ రిజొల్యూషన్ చేసి పంపించడం జరిగింది. కానీ రెగ్యులేటరీ కమిషన్ నుండి ఎటువంటి స్పందన లేదు. చాలాసార్లు ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేసిన సమావేశాల్లో కూడా ఈ విషయం చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు. కడప జిల్లాలోనే ఐదు మేజర్ పంచాయతీలు మునిసిపాలిటీలు అయినాయి. అవి పులివెందుల, రాజంపేట, రాయచోటి, జమ్మలమడుగు, బద్వేల్. ఇంత పెద్ద మొత్తంలో బిల్స్ కట్టమంటే మాకు చాలా భారంగా వుంది. ముఖ్యమంత్రిగారికి కూడా యిబ్బందే, ఆయన మునిసిపాలిటీలో కూడా కట్టవలసి వస్తుంది. మేము అడిగేది ఒకటే. ఐదు సంవత్సరాల పాటు మాకు పాత టారిఫ్‌నే కంటిన్యూ చేయండి. ఈ ఐదు సంవత్సరాల్లో మునిసిపాలిటీలు వనరులను పెంచుకున్న తరువాత మీ టారిఫ్ మేము కడతాము. అంతవరకు కన్సెషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాము. అధ్యక్షా, చిన్న ఉదాహరణ చెబుతాను. Please bear with me for a minute. 2004 ఆగస్ట్‌లో రు. 96 వేల412 కట్టగా , అదే 2006 లో ఒక నెలకు రు. 3 లక్షల 26 వేల 772 కట్టవలసి వచ్చింది. నాలుగింతలు పెరిగింది. ఇంత మొత్తాల్లో కట్టాలంటే మునిసిపాలిటీలకు భారం అవుతుంది. ఈ భారం మేము మోయలేకపోతున్నాము. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు హౌస్‌లోనే వున్నారు. మాకు పాత టారిఫ్‌నే ఐదు సంవత్సరాలు కంటిన్యూ చేయవలసిందిగా కోరుతున్నాము. అంతే కాకుండా ఇప్పుడు మేము కట్టిన డబ్బు పాత రేట్ ప్రకారం రాబోయే రోజుల్లో ఎడ్జస్ట్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ: స్పీకర్ సర్, గౌరవసభ్యురాలు ప్రభావతమ్మ చెప్పినట్లుగా మాకు రిప్రజెంటేషన్స్ చాలా చోట్ల నుండి వచ్చాయి. నేను ఆరు నెలల క్రితం రాజంపేటకు పోయినప్పుడు మునిసిపల్ ఛైర్మన్ రిప్రజెంటేషన్ యిచ్చారు. ఎపిఇఆర్‌సి 2006-07 కి సంబంధించి పాలసీ డెసిషన్ తీసుకుంది. 2007-08 కి సంబంధించి యింకా పాలసీ డెసిషన్ రాలేదు. ఈమధ్య మేజర్ గ్రామ పంచాయతీలు మునిసిపాలిటీలుగా కన్వర్ట్ అయినవారు రిజొల్యూషన్ చేసి ఎపిఇఆర్‌సికి పంపించారు. గవర్నమెంట్‌కు కూడా రిప్రజెంటేషన్స్ వచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం మేజర్ పంచాయతీలు మునిసిపాలిటీలుగా అయినవాటికి గౌరవసభ్యురాలు చెప్పినట్లుగా 4, 5 సంవత్సరాలు వాళ్లు వనరులు పెంచుకోవడానికి సమయం పడుతుంది కాబట్టి , యిమీడియేట్‌గా యిప్పుడున్న టారిఫ్ వేస్తే భరించలేరు

కాబట్టి , గౌరవ సభ్యురాలు ఉదహరించినట్లుగా రు. 50 వేలు కట్టేవాళ్లు రు. 5 లక్షలు దాకా విద్యుత్ బిల్ పే చేయవలసి వస్తున్నది కాబట్టి , దాని విషయంలో ప్రభుత్వం తప్పకుండా సానుకూలంగా ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. నాలుగు సంవత్సరాలు కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంటామని యిప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. చాలా మునిసిపాలిటీలకు ఈ సమస్య వుంది. ఈ నిర్ణయం తీసుకొని హౌస్‌లో ప్రకటిస్తాను.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి: అధ్యక్షా, గతంలో పే చేసిన ఎమవుంట్‌ను ఎడ్జస్ట్ చేస్తారా? 2005-06 లో పే చేసిన ఎమవుంట్‌ను 2006-07 సంవత్సరంలో ఎడ్జస్ట్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. దానికి కూడా ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. అందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

( ' అన్నీ కడపకేనా' అని టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

శ్రీ మహమ్మద్ షబ్బీర్ ఆలీ: ఇది ఒక జిల్లాకు సంబంధించిన సమస్య కాదు. రాష్ట్రం మొత్తం మీద 24 మేజర్ గ్రామపంచాయతీలను మునిసిపాలిటీలుగా చేయడం జరిగింది. ఇది వారందరికీ వర్తిస్తుంది. ఎక్స్‌ట్రా కలెక్ట్ చేసిన బిల్స్‌కు సంబంధించి రియంబర్స్‌మెంట్ చేసుకుంటామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీమతి కె. ప్రభావతమ్మ :- అధ్యక్షా, ఎప్పుడైనా ప్రశ్నలు వేసినప్పుడు, ప్రభుత్వం నుండి సానుకూలమైన స్పందన వస్తూనే ఉంటుంది. ఆ ప్రక్కన ఉండే శాసనసభ్యులు (ప్రతిపక్షాలు) మా ప్రశ్నలను అడగడానికి ఆస్కారం కల్పిస్తే, మేమేమో కొన్ని మంచి పనులు చేస్తాము. మా ఒక్కరికే కాదు, వారి ప్రాంతాల్లో కూడా మునిసిపాలిటీలు అప్‌గ్రేడ్ అయ్యాయి. వారికి కూడా నేను అడిగిన ప్రశ్న వల్ల లబ్ది చేకూరుతోంది. వారు మాకు అవకాశం ఇవ్వడం లేదు. మా బాధంతా అదే. రోజూ ప్రశ్నలు చర్చకు రాకుండా పోతున్నాయి. మా ప్రభుత్వం చేసే మంచిపనులు ప్రజలకు చేరాలంటే, ప్రతి రోజు క్వశ్చన్స్ ఆన్సర్ కాబడాలి. కాని అలా కావడం లేదు. మనం అనుకొన్న ఫలితాలు ప్రజలకు చేరడం లేదు. నేను సవినయంగా నమస్కారం పెట్టి అడిగేదేమంటే, ప్రతి రోజూ క్వశ్చన్ అవర్ నడవబడే విధంగా సహకరిస్తే, మేము ప్రశ్నలను అడుగుతాము. అందరికి మేలు జరుగుతుంది. 2004వ సంవత్సరంలో నేను అడిగిన ఒక ప్రశ్న వల్ల ఏడున్నర కోట్ల రూపాయల విలువగల ఒక బ్రిడ్జీ మంజూరు కాబడింది. మొన్నీమధ్యనే ముఖ్యమంత్రి గారు ఇనాగరేట్ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు జరగాలంటే, శాసనసభ్యులను ప్రశ్నలు అడిగించే కార్యక్రమానికి ఆస్కారం కల్గించాలి. ఆ విధంగా అవకాశం కల్పించాలని వారిని (ప్రతిపక్షాలను) రిక్వెస్ట్ చేస్తున్నాను. మహిళా శాసనసభ్యులు ప్రశ్నలను అడుగుతుంటే వారికి అడ్డు పడవద్దని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సభ్యుల అందరి అభిప్రాయం కూడా అదే.. సభలో ఎక్కువగా చర్చించినప్పుడు సమస్యలు ఎక్కువగా పరిష్కరించబడతాయి. అదే విధంగా మనందరం నడుద్దాం.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గార్ని అభినందిస్తున్నాను. కాంగ్రేస్ పార్టీ శాసనసభ్యులు చెప్పిన వాటికే స్పందించకుండా, మేము కూడా ప్రజల కోసం మంచి పనులు, మంచి సమస్యలు

మీ ద్వారా లేవనెత్తినప్పుడు ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తే, ఇంకా సభ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది. మేము కూడా దాన్నే ఆశిస్తున్నాము.

MR. SPEAKER : Very good. No second opinion on that. చర్చలు జరగాలి. సమస్యలు పరిష్కారం కావాలి.

## ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నికల్ కళాశాలల్లో ప్రత్యక్ష నియామకాలపై నిషేధం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-బి(7520-ఎం)

సర్వ శ్రీ ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు), కె. లక్షణమూర్తి(నాగూరు), నోముల నర్సింహయ్య(నకిరేకల్), టి.వీరభద్రమ్(ఖమ్మం), శ్రీ పాటూరి రామయ్య (నిడుమోలు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), సున్నం రాజయ్య(భద్రాచలం), కె. వెంకట నరసయ్య (మధిం), ఎం. నర్సింహ(ఇబ్రహీంపట్నం)- గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ;

అ) 27-03-2006 తేదీ ఉన్నత విద్య (సిఇ.II-I) శాఖ ఎమ్.ఎస్.నెఠ 35 జి.ఓ. ద్వారా నేరు నియామకంపై నిషేధం విధించిన కారణంగా, ఎయిడెడ్ జానియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో తీవ్రమైన సంక్షోభం ఎదురైన విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) పై సంస్థల పనితీరులో సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు నిషేధాన్ని తొలగించేందుకు చర్య తీసుకోవడమవుతుందా?

ఇ) రాష్ట్రంలోని ఎయిడెడ్ సంస్థల పనితీరును మెరుగు పరచడానికి వీలుగా 24-05-05 తేదీ ఆర్థిక (టి.ఆర్.ఎఫ్ - 1) శాఖ ఎంఎస్.నెం. 103 జి.ఓ.ను అమలు చేసేందుకు తీసుకున్న, తీసుకోబోయే చర్యలు ఏమిటి ?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) ఎలాంటి తీవ్రమైన సంక్షోభం ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు. అయితే, ప్రయివేటు ఎయిడెడ్ కళాశాల యాజమాన్యాలు, ఎయడెడ్ కళాశాలల లెక్చరర్ల, అసోసియేషన్ల నుండి ఈ విషయమై కొన్ని విజ్ఞాపనలు అందాయి.

ఆ) జి.ఓ.ఎం.ఎస్. నెం. 35లోప్రకటించిన విధాన నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలిస్తున్నది. ఈ సమీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకొని ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుంది.

ఇ) ప్రధాన కార్యస్థానం నుడరి ఎలాంటి ప్రతిపాదనకు నిరీక్షించకుండా ప్రతి త్రైమాసిక ప్రారభానికి ఒక వారం ముందే సహాయక గ్రాంటుకు సంబంధించి బడ్జెటు విడుదల ఉత్తరువును జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాలపరిమితిని ఒక వారం నుండి ఒక నెలకు పెంచడానికి చర్యను ప్రారంభించడమయింది.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :- అధ్యక్షా, ఈ రోజు సభ మూడ్ బాగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విధంగానే ప్రతి విషయంలో స్పందిస్తారని అనుకొంటున్నాను. ఈ రోజు మంత్రి గారి జన్మదినం. మంత్రి గారు

తన జన్మదిన కానుకగా ప్రజలకు ఇస్తారేమో అనుకొంటున్నాను. ఆయన సొంతగా ఇవ్వలేకపోయినా, ముఖ్యమంత్రి గారితో సంప్రదించి ఇస్తారేమో అని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, సంక్షోభం లేదని అంటున్నారు. జి.ఓ. నెం.35ని విడుదల చేసిన తరువాత, ఉన్నత విద్యలో కాలేజీ స్థాయిలో, రిటైరైన లెక్చరర్ల పోస్టులను, వేరే వారితో భర్తి చేయడం లేదు. ప్రమోటైన వారి స్థానాలను కూడా భర్తీ చేయడం లేదు. ఇదే కాకుండా, రేషనలైజేషన్ పేరుతో ఒక విద్యార్థి సంఖ్య నిర్ణయించి, అంత కంటే తక్కువ ఉన్నారు కాబట్టి లెక్చరర్లు అక్కరలేదని అంటున్నారు. దీని వల్ల ఎయిడెడ్ కాలేజీల్లో గందరగోళ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఎయిడెడ్ కాలేజీల్లో లెక్చరర్లు లేరు. విద్య చెప్పే వారు లేరు. మంత్రి గారు సంక్షోభం లేదంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు గందరగోళమౌతోంది. జి.ఓ.35 వల్ల విద్యారంగంలో చాలా తీవ్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. విద్యార్థులు లెక్చరర్లు లేక ఇబ్బంది పడుతున్నట్లు రోజూ చెపుతున్నారు. ఎయిడెడ్ కాలేజీలో 73శాతం ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. మైనారిటి విద్యార్థులు ఉన్నారు. ఉన్నత వర్గాల పిల్లలు ఈ ఎయిడెడ్ కాలేజీలకు రారు. వారు మంచి కాలేజీల్లో చదువుకొంటారు. వెనుకబడిన పేద పిల్లలు ఈ కాలేజీల్లో చదువుతున్నారు. అటువంటి కాలేజీల్లో లెక్చరర్లు లేకుండా చేస్తున్నారు. లెక్చరర్లు లేరు, విద్య చెప్పే వారు లేరు. కాబట్టి జి.ఓ. నెం. 35ని దయచేసి విత్‌డ్రా చేయండి. లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయండి.

మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ విషయానికి వచ్చినప్పుడు కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉంది. మైనారిటీ విద్యాసంస్థలను కాపాడాలి. వారి సాంస్కృతిని కాపాడాలి. విద్యారంగంలో మైనారిటీల అభివృద్ధికి తోడ్పడాలి. ఈ రోజు ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వల్ల మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ మూత పడుతున్నాయి. కాబట్టి జి.ఓ. నెం. 35ని వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. ఇప్పుడు చేస్తారా, లేదా చెప్పాలి.

ప్రతి నెల ఒకటవ తేదీన లెక్చరర్లకు జీతాలు ఇస్తామని ప్రభుత్వం జి.ఓ. నెం.103 ని జారీ చేసింది. ఇది 2005వ సంవత్సరంలో జారీ అయినా ఇంతవరకు యింప్లిమెంట్ కాలేదు. అసలు పట్టించుకోవడం లేదు. జి.ఓ. 35ని 2006 సంవత్సరంలో ఇచ్చారు. దాన్ని వెంటనే యింప్లిమెంట్ చేశారు. కానీ 2005లో జారీ చేసిన జీ.ఓ.ని యింప్లిమెంట్ చేయడం లేదు. అలాగే జి.ఓ. నెం.12 గురించి పట్టించుకోవడం లేదు. ఏ మైనా ఆందోళనలు చేసినప్పుడు కేవలం జీ.ఓ.లు జారీ చేస్తున్నారే కానీ యింప్లిమెంటేషన్‌లో శ్రద్ధ చూపడం లేదు. జి.ఓ. నెం.103, జి.ఓ. నెం 12 అంతో ఇంతో ప్రయోజనం చేకూరేవి కాబట్టి వాటిని వెంటనే అమలు చేయాలి. జి.ఓ. 35ని వెంటబడి మీరు ఇంప్లిమెంట్ చేస్తున్నారు. జి.ఓ. నెం. 35ని వెంటనే విత్‌డ్రా చేస్తారా లేదా చెప్పాలి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఇంతకు ముందు ప్రభుత్వం 17.12.1999వ సంవత్సంలో ఎయిడెడ్ కాలేజీల్లో నియామకాలను ఆపు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దానికి అనుగుణంగానే ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది. కోర్టులో ఉన్న కేసులకు సంబంధించి కూడా ఈ జి.ఓ. తీసుకురావడం జరిగింది. ఈ జి.ఓ. ద్వారా కాలేజీల్లో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డట్లు మా దృష్టికి ఎక్కడా రాలేదు. కొన్ని కాలేజీల పరిస్థితులు సరిగా లేవని ఆ కళాశాలలను రద్దు చేయడం జరుగుతోంది. వీటన్నిటికి పునఃసమీక్షించడం జరుగుతోంది. క్రొత్త ప్రైవేటు జూనియర్ కాలేజీలు 3500 ఉన్నాయి. డిగ్రీ కాలేజలు 1435 ప్రైవేటువి ఉన్నాయి. వీటిలో జూనియర్ కళాశాలలు 206 మాత్రమే మనం ఇచ్చాము. ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు కేవలం 179 మాత్రమే ఉన్నాయి. వీటిలో పోస్టులు కొంత వరకు ఖాళీ అయిన మాట వాస్తవం. డిగ్రీ

కాలేజీల్లో దాదాపు 350 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డిగ్రీ కాలేజీల్లో దాదాపు 30% అంటే, దాదాపు 2500పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవం. దీనికి సంబంధించి ప్రమోషన్స్ ఆపు చేశామని అన్నారు. మేము ప్రమోషన్స్ ఎక్కడా ఆపడం లేదు. ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్స్ భర్తీ చేసుకోవడం జరిగింది. ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ రిసోర్సెస్ ప్రకారం ఎక్కువగా జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సూచనల మేరకు, ఫైనాన్షియల్ క్రమశిక్షణ కోసం, డిసిప్లీన్డ్ సిస్టమ్ తీసుకురావడానికి కొత్తగా నియామకాలను ఆపు చేయడం జరిగింది. ఇది ఇప్పుడు పెట్టింది కాదు. 1999వ సంవత్సరంలో ఆపు చేసిన నిర్ణయాన్ని బట్టే ఈ ప్రభుత్వం కంటిన్యూ చేస్తోందని మనవి చేస్తున్నాను. అలాగే బడ్జెటుకి సంబంధించి చెప్పారు. దీనిపైన ఆల్‌రెడి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు మూడు, నాలుగు పర్యాయాలు అధికారులతో చర్చించి, ఎట్టి పరిస్థితుల్లో అయినా జీతాలు ఒకటవ తేదీనే ఇవ్వాలని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా, ఎవరైతే క్వార్టర్లీ బడ్జెట్ రిలీజ్ చేస్తున్నారో ఫైనాన్స్ శాఖ నుండి , ఆ క్వార్టర్లీ రిలీజ్ దాటి పోకుండా, మా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి రిలాక్సేషన్ ఇవ్వమని అడిగాము. దానికి వారు ఏమన్నారంటే, One week ముందుగా రిలీజ్ చేస్తామని, దానికి సంబంధించి, ట్రెజరీకి వీటికి అనుకూలంగాఎప్పటికప్పుడు రిలీజ్ అయ్యేట్లు చూస్తామని చెప్పారు.

ఉ. 10.30

దానికి గాను వారు ఆవేదనతో ఒక వారం ముందు రిలీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక వారం రోజుల ముందు రిలీజ్ చేయడానికి సాధ్యం కాదు. అందుకు ఆ వారం రోజులు సరిపోవు, ఒక నెల రోజుల ముందు రిలీజ్ చేయమని ఫైనాన్సు డిపార్టుమెంటును కోరడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉంది. దాని వల్ల జీతాలన్నీ ఫస్ట్ తారీకుకు ముందు వచ్చేట్లు చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : గఫూర్ గారూ ఎనీ మోర్?

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : సార్ ఎనీ మోర్ అంటున్నారు. వారు ఏమీ చెప్పింది లేదు సార్. ఎనీ థింగ్ మోర్ అంటున్నారు. నేను చెప్పేదేమంటే ఎలాంటి బర్డెన్ పడటం లేదు అంటున్నారు. ఇప్పుడు నేను చెబుతున్నది, లెక్చరర్సు పోస్టులలో చాలా ఖాళీలున్నాయి. వాటిని ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. కాబట్టి ప్రైవేట్ లెక్చరర్సును ఎంగేజ్ చేయాలి. దానివల్ల ఏమవుతుంది సార్. పిల్లల మీద బర్డెన్ పడుతుంది. సెల్ఫ్ ఫైనాన్సెడ్ కోర్సులు పెడుతున్నారు. ఆ కోర్సుల పేరుతో ఎయిడెడ్ కాలేజీలలో రూ. 4 లేక 5 వేల డబ్బు కడితే తప్ప విద్యార్థులకు సీట్లు ఇవ్వడంలేదు. అంటే పేద, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారటీ పిల్లలకు మంచి చదువు ఉండ కూడదని, వారు చదవకూడదని మీరు అనుకుంటున్నట్లు ఉంది. డబ్బు ఉన్న వారు మాత్రమే చదువుకోవాలి. చదవాలంటే డబ్బు ఉండాలి. లేకపోతే లేదు. ఇది ఏమి సిద్ధాంతమండీ? వారు ఏమంటున్నారంటే పోయిన వారు చేయించారన్నారు. సార్ పోయిన వారు చేయించారు కాబట్టే వాళ్లు ఇక్కడకు వచ్చారు, మీరు ఎక్కడకు పోదలచుకున్నారు? ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రభుత్వం అక్కడ ఒక లోపం జరుగుతున్నపుడు వాళ్లు చేశారు కాబట్టి మేము చేశామంటే, మీరు ఎందుకక్కడికి వచ్చారు? వాళ్లు చేయలేదు కాబట్టి మీరు అక్కడ కూర్చున్నారు. మీ ప్రభుత్వాన్ని కోరుతున్నది, ఎయిడెడ్ కాలేజీలలో తీవ్రమైన సంక్షోభం ఉంది. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థులపై బర్డెన్ పెడుతున్నారు. లెక్చరర్ పోస్టులు ఖాళీ అయిపోయాయి. ఇలా అయితే ఎయిడెడ్ కాలేజీలను క్లోజ్ చేయవలసిన పరిస్థితి వస్తుంది. జీవో

35 ను పునఃపరిశీలన చేస్తామంటున్నారు. ఎప్పటిలోగా చేస్తారు? ఎప్పటి లోగా పునస్సమీక్ష చేస్తారు? దీనిని రద్దు చేస్తారా లేదా? స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : త్వరగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను. అది ఇమీడియెట్‌గా చేసే పరిస్థితి లేదు. దీని మీద ఆలోచించి, నిర్ణయం తీసుకోవలసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం బడ్జెట్ టైములో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికిప్పుడు ఇమీడియెట్‌గా చేసే ప్రశ్నే లేదు.

మిస్టర్ స్పీకర్ : త్వరలో దానిపై నిర్ణయం తీసుకుంటామంటున్నారు.

శ్రీ నాయని నరసింహా రెడ్డి : నిర్ణయం తీసుకునేలోగా సంవత్సరం అయిపోతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : నేననేది ఏమిటంటే, త్వరలో నిర్ణయం తీసుకుంటాం అంటే కాదు. కనీసం మనిషి వయస్సు వంద సంవత్సరాలు అనుకుంటే, యాభై సంవత్సరాలు అయిపోయింది. సగం కన్నా ఎక్కువ అయిపోయింది. మూడు సంవత్సరాలు అయిపోయింది. రేపు మండలి వచ్చింది కాబట్టి, మరీ తలనొప్పి. అసలు మీరేమి చేయదలచుకున్నారు? ఇప్పుడు మీరు చెప్పిన 206, 179 డిగ్రీ కాలేజీలలో మొత్తం వంద శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ పేద పిల్లలు ఉన్నారు. కావాలంటే మీరు సర్వే చేయించండి. ఆ పిల్లలకు చదువు చెప్పించడం అదంతా ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ తీసుకుని, లెక్చరర్లు ఉండి, స్టాఫ్ ఉండి ఉంటే వారికి చదువు వచ్చివుండేది. దానికి సంబంధించి, ఆలోచిస్తామని, త్వరలో ఆలోచిస్తామని అంటే మీరు అటెండెన్సు తక్కువ ఉండి, ఈ పిల్లలకు హాల్ టికెట్లు ఇవ్వబోమని అంటే వాళ్లు సూసైడ్ చేసుకుంటారు. వాళ్లకు ఎండాకాలంలో క్లాసులు పెడతారు. అంటే లెక్చరర్సు లేని క్లాసులు పెట్టబోతారా? అందుకోసం మేము అడిగేది ఒక్కటే. మంత్రి గారు ఇక్కడ చెప్పడం కాదు. ముఖ్యమంత్రి గారు ఇందాకా రియాక్టు అయ్యారని చెబుతున్నారు. వారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ జీవో 35 నుంచి ప్రభుత్వం జూనియర్ కళాశాలల విషయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విషయంలో గాని, వారిని రియాక్టు కమ్మనండి. సక్రమంగా వారికి జీతాలతో బాటు ఖాళీలు ఏవైతే అయ్యాయో అవన్నీ కూడా ఖచ్చితంగా భర్తీ చేస్తామని, పేద విద్యార్థులకు చదువు చెబుతామని మంచి మెసేజ్ ఒకటి ఇవ్వమని చెప్పండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : దీని మీద ఇందాకనే చెప్పడం జరిగింది సార్. నిర్ణయం తీసుకుంటాము. నిర్ణయం తీసుకోవడం ఇమీడియెట్‌గా సాధ్యపడే విషయం కాదు. తొందరలో మేము మీటిం గు ఏర్పాటు చేసుకుని, డిపార్టుమెంట్సుకు అలాగే ముఖ్యమంత్రి గారితో సమావేశమై, నిర్ణయం తీసుకున్న తర్వాత నేను చెప్పగలుగుతాను. అప్పటివరకూ ఇమీడియెట్‌గా చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. జీవో 35ను రద్దు చేసే ప్రశ్న, ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు సార్.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు మాత్రం చాలా ధైర్యంగా చెప్పారు. వారి ధైర్యానికి నా అభినందనలు. ఎందుకంటే, మేము ఎలాగైనా అటువైపు పైకి పోతున్నాము, మాకిక ఏమీ అవసరం లేదు అన్న ఆలోచనతో ఉన్నారు. ఈ జీవో 35 వాళ్ల మనసులో మాట కాదు. ఇది ప్రపంచ బ్యాంకు కండిషనాలిటీస్‌లో పాత అప్పు ఉన్నా, కొత్త అప్పు తీసుకున్నా దానిలో ఉన్న రూమత్ ఇది. ఈ రూమత్ వారికి కూడ ఎక్కిన తర్వాత పేద పిల్లలకు చదువును దూరం చేస్తున్నటువంటి స్థితి. ఈ దుర్మార్గమైన స్థితిలో ఈ ప్రభుత్వం

కొనసాగుతున్నది. అంటే, మేము అనేది, ఈ రోజు ఎయిడెడ్ కళాశాలలకు సంబంధించి, ఇతర విద్యార్థులకు సంబంధించిన విషయం ఇది. ఒకసారి చూడండి సార్. డీటెయిల్సు ఇవ్వమనండి. ఒక్క కృష్ణా జిల్లాలో ఉన్నన్ని మొత్తం కళాశాలలు తెలంగాణా ఏరియా మొత్తంలో ఉన్నాయి. మొత్తానికి మొత్తం అంటే, కృష్ణా జిల్లా సస్యశ్యామలంగా ఉన్నటువంటి జిల్లా. ఆంధ్రదేశం అంతా ఈ విధంగా ఉందని, మీరు చెబుతున్నది. మీరు చేస్తున్నది ఏ విధంగా ఉందంటే, పేద పిల్లలకు కళాశాలలు లేవు. ఈ రోజు కృష్ణా జిల్లాలో కూడా లెక్చరరు పోస్టులు ఖాళీ అయ్యాయి. ఈ రోజు ఈ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పేదలు, దళితులు అయిన విద్యార్థులంతా విద్యకు దూరం అవుతున్నారు. వారంతా మీరు ఎన్నికల ముందు ఈ విషయంలో చేసిన వాగ్దానాలను చూసి ఆశపడ్డారు. మీరు అప్పుడు లెక్చరర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. ఇంకో రెండు నెలలు ఆగండి, నెల రోజులు ఆగండి, మేము ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత పోస్టులు భర్తీ చేస్తామని అప్పుడు అన్నారు. మీరు ప్రభుత్వం లోకి వచ్చి ఇప్పటికి 3 సంతవ్సరాలు అయింది. 3 సంవత్సరాలు అయిన తర్వాత కూడా ఎయిడెడ్ కళాశాలలకు సంబంధించి, పోస్టుల భర్తీకి సంబంధించి ఈ విధంగా చేయడం అత్యంత బాధాకరంగా ఉంది. ఈ విషయంలో, ఈ ప్రభుత్వానికి మీకు ఎటువంటి సంబంధం లేదా? మీరు చెప్పేది ఇదెలా ఉందంటే, ' బరువు తగ్గాలంటే నెత్తిని తీసి వేయాలన్నట్లు ఉంది. అంటే నెత్తిని తీసి వేస్తే బరువు తగ్గుతుందా? ఆర్థిక పరమైన భారం కోసం అని ఇప్పుడు మాట్లాడుతున్నారు. మళ్లీ ఇప్పుడు ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులలో నియామకాలు చేస్తామంటున్నారు. నిషేధం ఉన్న తర్వాత ఏ విధంగా ఆ నియామకాలు చేస్తారు? ఇది, 'నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరిస్తున్నట్లుగా ' ఉంది. మీరు ఏరకంగా చేయాలని చూస్తున్నారు? 3 సంవత్సరాలు అయిన తర్వాత కూడా ఇంకా ఏదో కాలం గడపాలని, చూస్తున్నట్లుగా ఉంది. ఇది అత్యంత దుర్మార్గమైనటువంటి పరిస్థితి . ఈ రోజు ఉన్నత వద్యకు సంబంధించి మొత్తానికి మొత్తంగా పేద ప్రజలకు ఉరి వేస్తున్న పరిస్థితి ఇది. ఏ రకంగా కూడా విద్యార్థులకు సంబంధించి వెసులుబాటు కోసం మీరు ఆలోచించడంలేదు.

ఈ రోజు ఎవరైనా చదువుకోవాలంటే, డబ్బున్నవాడే చదువుకోవాలి తప్ప, పైసలు లేకపోతే చదువు లేకుండాపోతాడు మాకేమిటి అన్నట్లు ఉన్నారు. ప్రభుత్వాన్ని ఇంతకు ముందు పెద్దలు రాజశేఖర రెడ్డి గారు ఇక్కడ ఈ సీట్లో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని మా రెస్క్యూకు రావాలని అనేవారు. వారప్పుడు ప్రభుత్వాన్ని ' ఇది ఖడ్గమృగమా, దీని తోలు మందమైందా ' అని అనేవారు. ఇప్పుడేమనాలి సార్? నేనుఅనేది మీరు ఖడ్గమృగం కాదుమీరు సున్నిత మనస్కులు. పేదల సమస్యలను అర్థం చేసుకుంటారు అనుకుంటున్నాం . అందుచేత మేము చెబుతున్నది ఇది అత్యంత దుర్మార్గమైన పరిస్థితి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారటీలు పేదలకు సంబంధించి మీరు దగాచేస్తున్న పరిస్థితి ఇది. దానికి సంబంధించి , ఈ దగాకు సంబంధించి ప్రభుత్వం ఈ విధంగానే ఉంటే అనేక రకాలుగా లెక్చరర్సు ఆందోళనలు సాగిస్తున్నారు. పాపం ఇది వారికి ఇక్కడ పుట్టినటువంటిది కాదు, ప్రపంచ బ్యాంకు దూత, వీరి డిపార్టుమెంటులో ఉన్నారు. ఆ దూత ఇచ్చే సలహాలను బట్టి ఇప్పుడు వీరు ఈ విధంగా చేస్తున్నారు. అతడు ఇప్పటికే నాశనం చేశాడు. కాంట్రాక్టు లెక్చరర్సును ఒక రకంగా, ఎయిడెడ్ లెక్చరర్సును ఒక రకంగా నాశనం చేశారు వారు. మీరు ఈ విధంగా నాశనం చేసినందుకు, సరస్వతి శాపం ఇస్తుంది. ఆ సరస్వతీ శాపం ఉత్తిగా పోదు. అందుచేత మీరు చేస్తున్న ఈ దగాకు వ్యతిరేకంగా, ఎయిడెడ్ లెక్చరర్సు నియామకాలు, సిబ్బంది నియామకాల విషయంలో మీరు చేస్తున్న ఈ ప్రపంచ బ్యాంకుకు అనుకూల ధోరణికి వ్యతిరేకంగా మా సిపిఎమ్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఎం. పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నరసింహయ్య గారు వాకౌట్ చేస్తున్నారు. వారు విని వెళితే బాగుంటుంది. నరసింహయ్య గారికి కూడా దేవుడిపై భక్తి పెరిగింది. సరస్వతీ దేవి పెట్టే శాపనార్థాల వరకూ వచ్చారు. చాలా మార్పు ఉంది వారిలో .

డా. జి. విజయ రామారావు : అధ్యక్షా, ప్రభుత్వ విధాన నిర్ణయం కార్పొరేట్ సెక్టార్సును, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించే విధంగా, వారిని మొదటి నుంచి కూడా ఎంకరేజ్‌మెంట్ చేసే విధంగా ఉంది. ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా , అక్కడ ఉపాధ్యాయుల ఖాళీలను నింపకుండా విద్యా విధానానికి అంతరాయం కలిగే విధంగా , అందులో ఉన్నటువంటి వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు జాతులు, తరగతులు, మైనారటీ వర్గాలకు సంబంధించిన విద్యార్థులను నిజంగా నిర్వీర్యం చేయడమే సార్.

ఉ.10.40

చదువుకోకపోయినా ఫర్వాలేదు, చేతనైతే కార్పొరేట్ సెక్టార్‌కు వెళ్లండి, కార్పొరేట్ కళాశాలల్లో చదువుకోండి, ప్రభుత్వపరంగా కళాశాలల్లో విద్యాబోధన అందించే పరిస్థితిలో మేము లేము, మేము అంతా నిర్వీర్యం చేస్తున్నామనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. దీనికి నిరసనగా టి.ఆర్.ఎస్. పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఎయిడెడ్ టీచర్స్ విషయంలో ప్రభుత్వం ద్వంద్వ విధానాన్ని అవలంభిస్తోంది. పులివెందులలో మాత్రం రెండు ఎయిడెడ్ టీచర్ పోస్ట్‌లను ఇటీవలే శాంక్షన్ చేసుకుని మిగతా ప్రాంతాలలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ఎయిడెడ్ స్కూల్స్, కాలేజెస్‌లో పోస్ట్‌లు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నందుకు మేము నిరసన తెలియచేస్తున్నాము.

(గౌరవసభ్యులు ఈ సందర్భంగా నిరసన తెలియచేసి సీటులో కూర్చున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఎయిడెడ్ టీచర్స్ విషయంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రొత్తగా చేసింది ఏమీలేదు. ఇంతకుముందు ఉన్న పరిస్థితినే, పాలసీలనే, ఇంతకుముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం 1999 నుండి ఏమి చేస్తూ వచ్చిందో మేము కూడా అదే చేస్తున్నాము. క్రొత్తగా ఏమీ చేయటంలేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): ముఖ్యమంత్రిగారు మేము గతంలో అవలంభించిన పాలసీలు అన్నింటినీ అమలుచేస్తున్నారా? ఇది ఒక్కటి తప్ప అన్నీ మేము చేసినవే అమలుచేస్తున్నారా? మీకు ఏది అనుకూలంగా ఉంటే అది మాత్రమే కావాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మీరు చేసినవన్నీ అమలుచేస్తున్నామని చెప్పలేదు. ఈ పర్టిక్యులర్ పాలసి 1999 నుండి అమలుచేస్తున్నామని చెప్పాము. మీ పాలసీలే అన్నీ అమలుచేస్తున్నామని చెప్పానా?

# జీరో అవర్

శ్రీ వి. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్): రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలోని 1200 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోంది. ఈ భూమి 1950లోనే అంతకుముందు నిజాం ప్రభుత్వంవద్ద పనిచేసే శివరాజ్ బహదూర్‌కు డిక్రీ అయి ఉంటే 1950లో భరణాలు చెల్లించి ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. వారి పిల్లలు కూడా లేరు. వారికి వారసులమని చెప్పి, వారసులు పుట్టుకువచ్చి ఆ భూమి అమ్మటం, వేరేవారు కొనటం, రిజిస్ట్రేషన్ అయిపోవటం జరిగాయి. ఆల్‌రెడి ఎమ్.ఆర్.ఓ. కోర్టులో కేసు వేశారు. ప్రభుత్వ భూమి అని స్పష్టంగా చెప్పటం జరుగుతోంది. దాదాపు 392 ఎకరాలు ఒకటే ఇంటి నంబర్‌పైన, హౌస్ నంబర్.265, రోడ్ నంబర్.10, జూబ్లీహిల్స్‌పైన రిజిస్ట్రేషన్ జరిగింది. కొన్న వ్యక్తి స్థోమత ఏమిటి? అతను ఒక జడ్.పి.టి.సి. ఈ ప్రభుత్వాన్ని నడిపే ప్రభుత్వ అధినేతకు ప్లస్ ఈ రాష్ట్రానికి సి.ఎమ్.డి.గా పేరు పొందిన కె.వి.పి.రామచంద్రరావుగారికి అనుచరుడుగా ఉన్నాడు..............

(అంతరాయం)

MR. SPEAKER: You have made a mention about certain lands in Zero Hour. Minister will make a note of it. అంత ఆవేశం ఎందుకు? మీరు కూర్చోండి. Please sit down. Narender Reddygaru, please sit down.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: స్పీకర్ సర్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. జీరో అవర్‌కు ఉన్న నిబంధనలు తెలిసి కూడా కొంతమంది వ్యక్తుల మీద ఆరోపణలు చేయటం, ప్రతిష్ట కలిగిన వ్యక్తుల మీద ఆరోపణలు చేయటం కరెక్ట్ కాదు. మీరు ఇంకొక ఫామ్‌లో రండి. జీరో అవర్‌లో ఇటువంటి విషయం ప్రస్తావన చేయటం కరెక్ట్ కాదు. ప్రభుత్వం దానిని గవర్నమెంట్ భూమని వాదిస్తోందని మీరే చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ జరిగినంతమాత్రాన టైటిల్ ట్రాన్స్‌ఫర్ అవుతుందా? అవాస్తవాలన్నీ చెప్పటానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను. ప్రభుత్వ భూమిని అన్ని విధాల రక్షించటానికి అన్ని చర్యలు తీసుకుంటాము. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్: మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. జీరో అవర్‌లో అంతకంటే సమాధానం రాదు. మీరు వెళ్లి కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): మేము ఇదే అంశాన్ని 304 క్రింద ఇచ్చాము. మీరు ఎలౌ చేయలేదు కాబట్టే జీరో అవర్‌లో రెయిజ్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చామని చెబుతున్నారు. If you have given a notice under Rule 304, I will take it up.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): పేద రైతులను బయటకు పంపిస్తున్నారు. రౌడీలను పంపిస్తున్నారు.

MR. SPEAKER: Please go back to your seats. This is not right. మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. Minister made a note of it. జీరో అవర్‌లో మిగిలిన సభ్యులకు కూడా అవకాశం ఉంటుంది. Minister has already made it very clear. మీకేమి కావాలి? Minister said that he made a note of it. మీరు చెప్పారు, వారు నోట్ చేసుకున్నారు. What is the procedure? You please go back to your seats. This is nothing but misuse of Zero Hour. You are not allowing other Members to speak in the Zero Hour. Please go back to your seats.

('ప్రభుత్వ భూమిని కాపాడండి' అని ఈ సందర్భంగా పోడియంవద్ద ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు నినదించారు)

MR. SPEKER: The House is adjourned for 15 minutes for tea.

(Then the House adjourned at 10.47 AM for tea)

-------

**( విరామానంతరం సభ ఉదయం 11.06 గంటలకు తిరిగి సమావేశమయింది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

(ఈ దశలో తెలుగుదేశం గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి కూర్చుని "కాపాడండి.... కాపాడండి.... ప్రభుత్వ భూములను కాపాడండి" అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: I request all of you to please go back to your respective seats. First of all let me please set the records straight.

శ్రీ పి.శశిధర్ రెడ్డి (మెదక్): ఈ విధంగా చేస్తే మిగతా పార్టీల వాళ్లకు జీరో అవర్‌లో అవకాశాలు పోతాయి సార్..... మరి మా లాంటి వాళ్ల సంగతేటి సార్....... ?

(పోడియం వద్ద కూర్చున్న తెలుగుదేశం సభ్యులు "కాపాడండి.... కాపాడండి.... ప్రభుత్వ భూములను కాపాడండి" అంటూ తమ నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు)

మిస్టర్ స్పీకర్: మీరు ఈ విధంగా చేయటం వలన మిగతా పార్టీల వారు అభ్యంతరం చెబుతున్నారు. దయచేసి వెళ్లి కూర్చోండి. I will let you know the position.

(పోడియం వద్ద కూర్చున్న తెలుగుదేశం సభ్యులు "కాపాడండి.... కాపాడండి.... ప్రభుత్వ భూములను కాపాడండి" అంటూ తమ నినాదాలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు)

MR. SPEAKER: I am appealing to the Members that if you can give me a notice, I will examine and post for discussion. మీరు ఈ విధంగా చేస్తే నేను చెప్పాలనుకున్నది ఏ విధంగా చెప్పగలను? నాకు నిన్ననే నోటీసు వచ్చింది. I will examine and post it.

(పోడియం వద్ద కూర్చున్న తెలుగుదేశం సభ్యులు "భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం నశించాలి"........ "భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం నశించాలి"........ అంటూ నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో మీరు ఈ విధంగా చేసి రేపట్నుంచి జీరో అవర్ నడపకుండా చేస్తారా? What kind of behaviour is it? During the course of the Zero Hour, each Political Party has

to get an opportunity to raise their matters provided if the House is in order and if you all can cooperate with the Chair.

DR. Y.S. RAJASEKHARA REDDY: I request the Members to resume their seats. I would like to react over the issue being raised by the Members. అధ్యక్షా, నాదర్‌గుల్ ల్యాండ్స్ గురించి అనుకుంటాను..... రెండు మూడు రోజులుగా వార్తాపత్రికల్లో వస్తున్న నాదర్‌గుల్ ల్యాండ్స్ వ్యవహారం గురించి బహుశా వాళ్లు ప్రస్తావించదలచుకున్నట్లుగా నాకు అనిపిస్తున్నది....... అధ్యక్షా, నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు....... నాదర్‌గుల్ ల్యాండ్స్‌కు సంబంధించి ఎప్పుడు ఏ విధంగా చర్చకు వచ్చినా కూడా ప్రభుత్వం జవాబు ఇవ్వటానికి సిద్ధంగా ఉంది.
ఉ.11.10

అధ్యక్షా, ఒక్కటే నేను మనవి చేయదలుచుకున్నాను. హౌస్ ఒక ఆర్డర్ ప్రకారం, ఒక ఎజెండా ప్రకారం నడవాలి. ఎప్పుడేదంటే అది మాట్లాడి, ఏదో ఒకరి మీద బురద జల్లే కార్యక్రమం చేస్తూ, ఇప్పటికిప్పుడే మేము చెప్పిన ప్రకారమే హౌస్ నడవాలంటే అలా జరగడం చాలా కష్టంగా ఉంటుంది. ఆవిధంగా కాకుండా ఎప్పుడైనా సమయం ఇవ్వండి, అవకాశం ఇవ్వండి, ఎజెండాలో తీసుకరండి. ఏవిధంగా తీసుకొచ్చినా after all, తప్పు చేసిన ఏ ఒక్కరినీ కూడా ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం మాకు లేదు. అది గవర్నమెంటు స్థలం అయితే తప్పకుండా ప్రొటెక్ట్ చేస్తాం, గవర్నమెంటు స్థలం అయితే ఏవిధంగానూ ప్రొటెక్ట్ చేయకుండా పోయే సమస్యే లేదు. ఏమీ ఎవిడెన్స్ లేకుండా, ఏమీ లేకుండా వార్తా పత్రికలలో ఏదో రాశారని అదేదో తీసుకొచ్చి ఇష్టం వచ్చినట్లుగా అసెంబ్లీలో మాట్లాడడం పద్ధతిగా లేదు. Let them come in any possible form. This Government is ready to give reply to any sort of Debate that takes place in this House.

(INTERRUPTIONS)

MR. SPEAKER : I have already received the notice. It will be taken up. Now, no more on that. What am I saying? I have said I have already received the notice. It will be taken up.

శ్రీ పి. కేశవ్ : డేట్ అండ్ టైమ్ చెప్పమనండి. ఇప్పటికే నాలుగుసార్లు సభా దృష్టికి తీసుకొచ్చాం . దీన్ని 20 వ తారీఖున షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయండి.

మిష్టర్ స్పీకర్ : ఈవిధంగా వుంటే ఏదీ కూడా చర్చకు రాదు. Is this the way we have to go? Then, you get nothing for discussion. That matter will be taken up. It will be taken up. I have received the notice. It will be taken up for discussion.

డా. యన్ . జనార్థన్ రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి మీద్వారా ఒక్కటే సబ్‌మిట్ చేస్తున్నాం . దీనికి సంబంధించిన డాక్యుమెంట్స్ టోటల్‌గా అవైలబుల్‌గా వున్నాయి. ఈరోజు ముఖ్యమంత్రిగారే చెప్పారు, మేము సిసిఎల్ఏ ను పంపించామన్నారు. ఇంతవరకు ఒక్క అధికారి కూడా అక్కడికి వెళ్లలేదు. అటువంటపుడు ఎంత బాధేస్తుంది సార్ . వాయిదా తీర్మానాలు మేమందరమూ ఇచ్చాం, నాలుగుసార్లు ఇచ్చాం .

మిష్టర్ స్పీకర్ : ఈ సబ్జెక్ట్ చర్చకు వస్తుంది. One minute Janardhana Reddy Garu. You please listen to me. Your request is considered. I received your notice. I will post it. It will be taken up. Will you please sit down for a minute, I will tell you.

Now, the question is as to whether this subject will be taken up for discussion. అధికారులు పోయారా లేదా అన్నది ఆ విషయాలు చర్చకు వచ్చినపుడు మీరు మాట్లాడండి. I have already received notice from your party and it will be taken up. In what form will it be taken up? As per that notice, it will be taken up. I t will be taken up for discussion. సబ్జెక్ట్ చర్చకు వచ్చినపుడు ఆ వివరాలు మాట్లాడండి.

డా. యన్ . జనార్ధన్ రెడ్డి ః నేను వివరాల్లోకి వెళ్లడం లేదు సార్. 70, 80 ఏళ్లనుంచి ఆ భూములను రైతులు అక్కడ అనుభవిస్తున్నారు. ఈరోజు వారిని డిస్ప్లేస్ చేశారు. ముఖ్యమంత్రిగారు ఎలాగూ చర్చకు ఒప్పుకున్నారు కాబట్టి ఈ సబ్జెక్టును 20 వ తారీఖు షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేయడానికి అస్యూరెన్స్ ఇవ్వండి.

MR. SPEAKER : Whether it will be taken up under Short Discussion, or Rule 74 or Rule 304, I will examine the notice and I will take appropriate action on that.

డా. కె. నగేష్ ః అధ్యక్షా, తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ రేపటి నుంచి తెలంగాణాలోని ప్రతి గ్రామంలో నీళ్లు, అదే విధంగా కరెంటు లేకుండా చేస్తూ ధర్నాలు చేయడం కోసం సిద్ధమవుతున్నారు, ఆవిషయాన్నే నేను ఇప్పుడు ప్రస్తావించదలుచుకున్నాను. గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి వరకు నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీలలో నామమాత్రపు జీతాలతో కారోబార్, ఎన్ఎంఆర్, బిల్ కలెక్టర్లు, అటెండర్లు, పంప్ ఆపరేటర్లు, ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్, సఫాయిలు వీళ్లందరూ ఎన్నో కష్ట నష్టాలతో తమ ధర్మాన్ని నిర్వర్తిస్తూ పని చేస్తున్నారు. అయితే 1994 లో ఆరు జిల్లాలలో కొంతమంది సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తూ జీ.ఓ. 557 జారీ చేశారు. దాదాపుగా ఐదు వేల మంది వుంటే కేవలం 330 మంది సర్వీసులనే రెగ్యులరైజ్ చేశారు. తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ తరపున నేను కోరేదేమంటే, ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన పార్ట్టైము, ఎన్ఎంఆర్, కారోబార్ల తదితర ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా అర్హులైన ఎన్ఎంఆర్, కారోబార్ లను ఖాళీగా వున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలి. అలాగే గ్రామ పంచాయతీలలో స్కేల్ ఉద్యోగులందరికీ ట్రెజరీల ద్వారా జీతాలు ఇవ్వాలి. ఎందుకంటే, సర్పంచుల ద్వారా జీతాలు ఇవ్వాలంటే కష్టం వుంది కాబట్టి ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రేపటి నుంచి ఆ ఉద్యోగులందరూ తెలంగాణాలో ప్రతి గ్రామంలో నీళ్లు కరెంటు లేకుండా చేస్తూ ధర్నాకు సిద్ధమవుతున్నారు కాబట్టి వీరి విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తగు న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు –ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం – అంటూ నినాదాలు చేశారు.)

MR. SPEAKER : I have already made it very clear. If this is the way things go on, nobody can run the House. I am setting the records straight. Yesterday, Keshav came and met me. I said fine, give me a notice. I will take it up. గవర్నమెంటు ల్యాండ్స్‌పై నిన్న మాట్లాడారు, చెప్పాల్సింది చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడుతూ చెప్పారు, మీరు ఎజెండాలోకి తీసుకరండి, రిప్లై ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. మీకు కూడా అదే చెబుతున్నాను. I have already received the notice. దీన్ని రూల్ 74 లేదా రూల్ 304 క్రిందా, ఏవిధంగా టేకప్

చేయాలో I will go through the agenda and finalize it. I have already received a notice from your party. There is no ambiguity in this. The matter will be taken up. That is why I called the BAC also.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని) : అధ్యక్షా, తమరు చెప్పింది మేము వింటాం . అందులో రెండో ఆలోచనే లేదు. అయితే ఇంతకుముందు రెండుసార్లు ఇదే సబ్జెక్ట్ మీద వాయిదా తీర్మానాలు ఇచ్చాం . ఇంతకు ముందు కూడా మేము మా ఆందోళనను సభలో ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. నోటీసు ఇవ్వండి, తప్పకుండా ఎలౌ చేస్తామని మీరు కూడా అప్పుడు హామీ ఇచ్చారు. మీరు చెప్పిన ప్రకారమే మేము నోటీసు ఇచ్చాం . కానీ ఇంతవరకు ఆ సబ్జెక్ట్ లిస్ట్ కాలేదు.

MR. SPEAKER : Now, you please listen to me Ramakrishnudu Garu. Let us not get too technical. You kindly listen to me. Yesterday, I have received a notice. రామకృష్ణుడుగారూ, మీకు తెలియంది కాదు. Already, all are listed. How it is being listed, you know. Everything is being prepared as to what we have decided.

శ్రీ వై. రామకృష్ణుడు : నోటీసు ఇవ్వమంటే నిన్న ఇచ్చాం అధ్యక్షా . ఈరోజు మేము దాన్ని రెయిజ్ చేసినపుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆ విషయాన్ని చర్చించడానికి సిద్ధంగా వుందన్నారు. ఇది సీరియస్ ఇష్యూగా వుంది, అన్ని పార్టీల వాళ్లు ఒప్పుకుంటున్నారు కాబట్టి 20 వ తారీఖుకు పోస్ట్ చేయండి, డిస్కస్ చేద్దాం . గవర్నమెంటుకు కూడా ఏమీ అభ్యంతరం లేదని చెబుతున్నారు.

MR. SPEAKER : I will post it. సిపిఐ, సిపిఎం వాళ్లవి కూడా వున్నాయి, వారి అంశాలు తొలగించి ఇది టేకప్ చేయవలసి వస్తుంది. Is this the way we discuss the matter here? Is this the procedure we should follow? I said I will post it. Without wasting the time of the House, I said I will post it. Please go back.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా,ముఖ్యమంత్రిగారే స్వయానా చెప్పారు, ఎప్పుడు పోస్ట్ చేసినా మాకు అభ్యంతరం లేదు, చర్చించడానికి సిద్ధంగా వున్నామన్నారు. కాబట్టి ఈ సబ్జెక్టును 20 వ తారీఖుకు పోస్ట్ చేయండి, తమరి రిక్వెస్టు చేస్తున్నాం, డిమాండ్ చేయడం లేదు.

MR. SPEAKER : Your request has been considered. It will be taken up. I will examine and post it. When I say your request is considered, you have to agree. నేను ఇక్కడ కూర్చుని ఎజెండాను ఫైనలైజ్ చేయలేను కదా ! If you have anything more, you can come and meet me. The matter gets settled. Now, please go back to your seats. ఈవిధంగా సభా సమయం వృథా చేయడమెందుకు?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, రొటీన్‌గా రావాలంటే ఈ హౌస్‌లో స్కోప్ కనబడడం లేదు. ముఖ్యమంత్రిగారు అభ్యంతరం లేదన్నారు కాబట్టి 20 వ తారీఖున షార్ట్‌డిస్కషన్ క్రింద దీన్ని పోస్ట్ చేయండి. లేకపోతే ఫ్లోర్ లీడర్స్ యొక్క అభిప్రాయాలను తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ ః వారి అభిప్రాయాలు అవసరం లేదు. I have already announced. It will be taken up. There is no ambiguity. It will be taken up. We have already decided to take up. Please go back to your seats. What more do you want? It will be taken up for discussion. నేను మీకు ఏమి చెప్పాను, it will be taken up అని చెప్పాను కదా ! ఈవిధంగా చేయడమన్నది, it is not good. I have already made it very clear. It will be taken up. Now please go back to your seats. Let us not make a mockery of the whole thing.

ఉ.11.20

(టిడిపి సభ్యులు పోడియం వద్ద కూర్చుని ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః నేను మీకు ఏమి చెప్పాను. It will be taken up. Please go back to your seats.

SRI AKBARUDDIN OWAISI : Everybody has the right to speak sir. They cannot take the House to ransom. They can come and meet you in the Chambers.

MR. SPEAKER : I made it very clear. It will be taken up for discussion. What is that you want me to do?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, మనం మొదట్లో ఉగాది పండుగ 20వ తేది అనుకుని హాలిడే పెట్టుకున్నాము. కాని పండితులు 19వ తేదికి మార్చమంటే సెలవు 19కి మార్చాము. 20న వర్కింగ్ డే పెట్టుకొని 16న సెలవు ఇద్దామని అనుకున్నాము. మేము గవర్నమెంట్‌లో అనుకున్నంత మాత్రాన వెంటనే అంటే మర్యాద కాదు. తమరిని ఇక్కడ ప్రకటన చేయమని అడగడం పద్ధతి కాదు. అందుకే ఇమ్మీడియట్‌గా బిఎసి పిలిచారు. డేట్ పెట్టాలంటే ఇన్‌ఫార్మల్‌గా మీరు మాట్లాడి మీ కన్‌వీనియెన్సు చూసి పెట్టండి. గవర్నమెంట్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని చర్చకు పెట్టమని చెప్పాము. అక్కడి నుండి 20న పెట్టండి, 21న పెట్టండి అంటే న్యాయం కాదు. సభా కార్యక్రమాల పట్ల మనం అందరం గౌరవప్రదంగా నడుద్దాము. సాంప్రదాయాలను విస్మరించకండి. ఇలాంటి మార్పులను ఫలానా అంశాన్ని గురించి , ఫలానా రోజు చర్చించాలంటే కూర్చుని మాట్లాడండి. గవర్నమెంట్ అభ్యంతరం పెడుతుందని అనదు. డేట్ ఇప్పుడే డిసైడ్ చేయాలని అనడం న్యాయం కాదు.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP CONTINUED)

MR. SPEAKER : It is considered. It will be taken up. Please go back to your seats. ఈ సెకన్‌లో ఇప్పుడే అంటే ఎలా? In spite of that, I made it very clear that it will be taken up. When is the House meeting again? Is the House meeting tomorrow? No. Is the

House meeting day after tomorrow? No. Whenever the House meets, on the next working day, it will be taken up. That is what I told. It will be taken up. What is this?

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః అధ్యక్షా, పత్రికలలో ప్రతిరోజు ఈ ఇష్యూ గురించి పుంఖానుపుంఖాలుగా వస్తుంది. ప్రభుత్వం సిద్ధమని అన్నారు. ఎప్పుడనేది మీరు నిర్ణయించాలి. మీరు ఛాంబర్‌లో డిసైడ్ చేయండి. వారు డిస్కషన్‌కు రాకుండా పోతాయని ఆందోళన పడుతున్నారు. ఇది చాలా ఇంపార్టెంట్. ప్రభుత్వానికి కూడా మంచిది. అది వారికి గౌరవప్రదంగా ఉంటుంది. దీనికి సంబంధించి షార్ట్ డిస్కషన్ ఫిక్స్ చేయండి. మేము కూడా అప్పీల్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః గఫూర్ సర్ మీరు చెప్పారు. I have made it very clear that it will be taken up. Let us leave it here. But they are just dictating the terms. Another thing, the question here is that they made a request for discussion. Government have considered their request. They said when will you post it? I said 'at the earliest'? When I said 'at the earliest', they said, 'immediately'. దీనిలో పట్టింపులు ఏమిటి? ఇప్పుడే డేట్ చెప్పండి అంటే I said, I have considered. But the question here is, is this the way the House should be dictated? Is this the way the Members come and dictate to the Chair to decide now and tell them? That is why I have called BAC. This is not the way. In a situation like this, how will I function? How will the House function? If I have to take it on the next working day, CPI and CPI (M) will lose their chance. Now, you have to agree for that. For you to agree to lose your chance, it will be decided in the Chambers. This is the practice which has to be adopted. రేపు అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇవ్వనని నేను అడుగుతున్నానా? అడగడం లేదు కదా.

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నుండి వెళ్లి తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

MR. SPEAKER : Now, in the Zero Hour, Nagesh Garu you have already mentioned.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః గౌరవసభ్యులు నగేష్‌గారు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారిదృష్టికి తీసుకువెళతాను.

శ్రీ కె.లింగయ్య (నేరెళ్ల)ః అధ్యక్షా, దరిజనపల్లి, రంగంపేట, ఎల్లారెడ్డిపేట మండలాలలో 500 ఎకరాల భూమి 10 సంవత్సరాల నుండి ట్రైబల్స్, నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉంది. దయచేసి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం యొక్క జి.ఒ. ప్రకారం వారికి ఇప్పించాలి. ఆ విధంగా రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ః గౌరవసభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారిదృష్టికి తీసుకువెళతాను.

శ్రీ ఎమ్. నరసింహః అధ్యక్షా, నా నియోజక వర్గంలో గౌరవ ముఖ్యమంత్రిగారు జూన్ 13, 2004 వ తేదిన ఇబ్రహీంపట్నానికి వచ్చారు. ఇబ్రహీం పట్నంలో అధికంగా ఫ్లోరిన్ తఉంది. దాని నివారణ కోసం వారు రు.72 కోట్లు శాంక్షన్ చేస్తామని ప్రకటించడం జరిగింది. దీనిలో రు.40 కోట్లు నాలుగు మండలాలలో 89 గ్రామాలకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు 54 గ్రామాలలో పనులు పూర్తి అయ్యాయి. ఇంకా 87 గ్రామాలలో పూర్తి కావలసి ఉంది. రెండవ ఫేజ్‌లో రు.32 కోట్లు తక్షణమే రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో 250 గ్రామాలలో ఫ్లోరిన్ ఉంది. ఎండాకాలం వచ్చింది . త్రాగడానికి మంచినీటి ఎద్దడి

ఏర్పడింది.  సాగర్ రెండవ దశ పైప్‌లైన్ ద్వారా  ఇబ్రహీం పట్నంలోని అన్ని చెరువులను, కుంటలను నింపాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్‌ః నా మంత్రిత్వశాఖ, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులను నోట్ చేసుకున్నాను. వారి ఆవేదన అర్థం చేసుకున్నాను.  దానికి పరిష్కార మార్గం కనిపెడతాము.

శ్రీ షేక్ నాసర్ వలీ (విజయవాడ-పశ్చిమ)ః అధ్యక్షా, పాతబస్తీలో కోట్లాది రూపాయల విలువైన భూములు కబ్జాకు గురి అవుతున్నాయి.  అయినా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఉంది.  నగరంలో పాతబస్తీలో  ఆక్రమణకు గురి అవుతున్న వాటిని పట్టించుకోకుండా యధేచ్ఛగా కొనసాగుతున్న విషయం చూస్తున్నారు.  అర్థ బలం, అంగబలం, రాజకీయ శక్తుల అండదండలతో కబ్జాకు గురి అవుతున్న పరిస్థితి ఉంది. ఈ వివాదాస్పదమైన అసిఫ్‌గూడా మండలంలో  సయ్యద్ అలీగూడాలోని  సర్వే నెం .55, 56లో గల భూమి వివాదాస్పదమైనదిగా  హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆర్డర్‌లో 2172, 2004లో తీర్పు ఇచ్చారు.

ఉ. 11.30,

సయ్యద్ అలీ గూడాలోని  వివాదస్పద భూమిలోని ఎవరూ ప్రవేశించరాదని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ కొందరు బడా వ్యక్తులు ఆ భూమిని ప్లాట్లుగా విభజించి అందులో విలువైన విత్తన సామాగ్రాని యధేచ్ఛగా అమ్ముకుంటున్న విషయం చూస్తున్నాము. ఈ విలువైన భూమిలో పురాతన కట్టడాలను కూల్చి వేసి .

(యం.ఐ.యం సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Let him complete.

جناب محمد معظم خان - نام بولیئے کون grabbing کرے -

جناب نصر ولی - میں بعد میں بولوں گا -

All of you please sit down.  The Minister will make a note of it.  That's enough.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్:  సార్, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. తగు విధంగా చర్యలు తీసుకుంటాము.

MR. SPEAKER: If you have further information, you please send it, I will forward it to the Government.

SRI AKBARUDDIN OWAISI : He should spell out the name Sir.

(సి.పి.ఐ. (యం) పార్టీకి చెందిన శ్రీ ఎం.ఎ. గఫూర్ చే అంతరాయం)

SRI M.A.GAFOOR: Sir, are you allowing a discussion? ఈ రాష్ట్రానికి సంబంధించి మాట్లాడమనండి. వెస్ట్‌బెంగాల్‌కి సంబంధించి ఇక్కడ ఏమి మాట్లాడతారు?

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, the issue that I am raising in this Zero Hour is of very importance and it is not that I am just raising it for the Government to make a note of it but this issue needs to be noted by all political parties and that is regarding moving a resolution in this august House, condemning the act of West Bengal Government

ఉ. 11.40

MR.SPEAKER : Owaisi saab one minute. All of you please sit down.

SRI AKBARUDDIN OWAISI : Sir, I have a right to raise the question and when I raised the question, I have made it very clear that resolution be moved. If the question arises that this should not be moved…. this House has an example of moving a resolution when World Trade Centre was attacked. This House also moved a resolution when Afganisthan was attacked. This House also moved a resolution when Iraq was attacked. This House also moved a resolution when Gujrat ryots incident happened.

.

(ఈ దశలో సి.పి.ఐ. (యం) పార్టీకి చెందిన శ్రీ ఎం.ఎ. గఫూర్, శ్రీ పాటూరు రామయ్య, శ్రీ సి.హెచ్. లక్ష్మణమూర్తి, శ్రీ యం.నర్సింహ పోడియం వద్దకు వచ్చారు)

MR.SPEAKER : We will leave it here.

SRI AKBARUDDIN OWAISI : I have not completed Sir…….

MR.SPEAKER: Nothing is going on record. Please go back to your seats now.

( Interruptions from Sri M.A. Gafoor)

Let me advise you. All of you please go back to your seats.. You are talking about moving a resolution. On that aspect I will try to enlighten the Members. Please sit down. Let me first enlighten the House.

SRI AKBARUDDIN OWAISI : Sir half way through my mike was cut……….

MR.SPEAKER : Owaisi saab, I will come back to you. There are 2 issues before this House. One is, you want to condemn an act which has happened in some other State. Secondly, you want to move a resolution. If you want to move a non official resolution as a Member, you are entitled to move. It will be picked up through lot. You are very much within your limits and rights to move a non official resolution. On an act which has happened in some other parts of the Country, as a Member, you are very much entitled to condemn the act. But, if you want the Government to move an Official resolution then it is for the Government to decide. If you want to move Non official resolution, you are entitled. You can move as a Member. Now the question here is commenting on an incident which happened in other parts of the Country? Now as a Member of this august House if you want to condemn the Government Act then again it is a matter which needs to be looked into. If you want to condemn the incident where people have died then you can definitely express your sympathy

శ్రీ ఎం.ఎ. గఫూర్: పార్లమెంట్‌లో వాళ్ల మెంబర్ ఉన్నాడు. అక్కడ మాట్లాడమనండి.

Mr.SPEAKER : Yes, I will come back to you. His concern is about the Government there. Now the decision of that Government is not debated here at all. It cannot be debated.

(ఈ దశలో సి.పి.ఐ. (యం) పార్టీకి చెందిన శ్రీ ఎం.ఎ. గఫూర్, శ్రీ పాటూరు రామయ్య, శ్రీ సి.హెచ్. లక్ష్మణమూర్తి, శ్రీ యం.నర్సింహ పోడియం వద్ద నుండి వెళ్లిపోయారు)

If some people have been injured there and your party feels that you have to express your sympathy to the people who have died, you express your sympathy. But, regarding resolution aspect, I have made it very clear.

SRI AKBARUDDIN OWAISI : He should go to his place and speak….

SRI M.A.GAFOOR : I am the Deputy Leader Sir. When my Leader is not there I can speak. How can he dictate?

MR.SPEAKER : Now this is Zero Hour. Zero Hour is running for the last one hour. If we continue to make issues in Zero Hour, it will be difficult for the Government because of the limitation in Zero Hour and if you are asking the Chair to react, yes I can clarify the stand. On the issue I have made it very clear. Now, since the matter has come up let me clarify. This House is not going to look into the decision of the Government in other states. We are not discussing that at all and we should not discuss that also because, our House limits to our State and if at all on incidents, which happened outside our State, where people have lost their lives for whatever reasons, if a Member wants to express on that, to the extent of expressing his sympathies on the affected persons, can be permitted. Now, if you want to question the act of that Government, it cannot be done in the similar fashion as the other Assembly's cannot question our Government's act. This is a well established practice. Now incidents which happened nationally and internationally even though not directly but in-directly on such incidents, if the House feels to move a resolution, Official resolution can be moved. If the Member of a particular party feels to move a resolution, he can move non official resolution and they are well within their rights/ limits, to move the non official resolution, subject to the provision that it should not in case cast any aspersions on the Government, which cannot defend itself or any person who cannot defend himself. So, keeping these things in view, I would request the Members to limit their presentations or expressions.

Now Owaisi saab you have made your stand very clear. Gafoor saab, you have spelt out your concern and from the Chair I have made the matter very clearly. There is no ambiguity in it.

శ్రీ ఎం.ఎ.గఫూర్: సార్, మిమ్మల్ని క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మా రిక్వెస్ట్ ఏమిటంటే జీరో అవర్‌లో ....

MR. SPEAKER : Now what is that you are seeking?.

శ్రీ ఎం.ఎ.గఫూర్: సార్, పాయింట్ ఏమిటంటే, అక్కడ ఒక సంఘటన జరిగింది. ఇరుపక్షాల మధ్య ఘర్షణ కాదు. అక్కడ ఒక ఇన్సిడెంట్‌లో పోలీస్ ఫైరింగ్ జరిగింది. మంచి, చెడ్డ వివరాలలోకి వెళ్లడం లేదు. ఆ

ఇన్సిడెంట్ గురించి ఇక్కడ చర్చించడం, బురదజల్లే ప్రయత్నం ఎవరు చేసినా అది మంచిది కాదు. చర్చ మీరు పెట్టదలచుకుంటే, అట్లా రూల్స్ పర్మిట్ చేస్తే మీరు చర్చ పెట్టండి. We are ready. అట్లా కాకుండా బురద జల్లడానికి అవకాశం ఇవ్వడం న్యాయం కాదు.

మిస్టర్ స్పీకర్: నేను చెప్పాను కదా గఫూర్ గారు. We cannot take up discussion of the issue, which is here. The only thing which can be allowed is, if you want you can express your sympathy.....

(Interruptions from Sri M.A.Gafoor)

శ్రీ ఎం.ఎ.గఫూర్: సంతాపం వ్యక్తం చెయ్యమనండి, ఎవరు వద్దన్నారు?

SRI AKBARUDDIN OWAISI : Secondly I am requesting the Government to move a resolution, which is the rightful right of the Government. Thirdly what I was requesting to all the political parties sitting here whether TDP, CPI CPM TRS, BJP, Congress to condemn this act of brutality which has happened on innocent farmers in West Bengal in Nandigram, That is the reason why I was requesting that this should be condemned and I also say that when the Government is planning to have S.E.Z in the State of Andhra Pradesh, we should be very careful.

(Interruptions from Sri M.A. Gafoor)

శ్రీ ఎం.ఎ.గఫూర్: ఇవన్నీ ఏమిటి సార్? ఇక్కడ ఎవరు చేస్తున్నారో చెప్పమనండి, ధైర్యం ఉంటే చెప్పమనండి.

جناب اکبر الدین اویسی۔ویسٹ بنگال میں قتل عام ہوا ہے۔جس طریقہ سے گجرات میں بی۔جے۔پی۔ کے نریندر مودی کی حکومت اور ویسٹ بنگال کی حکومت میں کوئی فرق نہیں ہے۔ اتنا بڑا حادثہ ویسٹ بنگال میں ہوا ہماری پارٹی اس کی سخت مذمت کرتی ہے۔ مسلمانوں کا قتل عام ہوا اس پر ہم احتجاج کرتے ہیں۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ اس حادثہ پر مذمت کرنے کے لئے ایک ریزولیشن پیش کیا جائے۔ میں تمام اپوزیشن پارٹیوں سے بھی درخواست کرتا ہوں کہ اس حادثہ پر مذمت کریں۔

MR.SPEAKER : Yes. Ch.Rajeshwar Rao garu, what is the point of order?

SRI CH. RAJESWARA RAO (Siricilla): Speaker Sir, Rule 77 on resolution. నా అభిప్రాయం తరువాత మనవి చేస్తాను.

SRI CH. RAJESHWAR RAO : ''Any Member or a Minister who wishes to move a resolution shall give ten days notice of his intention and shall together with the notice submit the text of the resolution which he intends to move." దాని తరువాత అనేక కండిషన్స్ పెట్టారు. మీరు ఇదివరకే చెప్పారు. అధ్యక్షా, ఒక రిజల్యూషన్ అంటూ గౌరవసభ్యులు చేసారు. వెస్ట్‌బెంగాల్‌లో నిన్న జరిగిన ఘటన దురదృష్టకరం, చాలా బాధాకరం, ప్రాణ నష్టం జరిగింది, అమాయకులు చనిపోయారు,

సంతాపం తెలుపుతున్నామంటే నాకేమి అభ్యంతరం లేదు. నేను కూడా చెబుతాను. సంపూర్ణంగా మనందరం కూడా చెప్పవచ్చు. అయితే తీర్మానంగా కాదు. తీర్మానం చేసారు వారు.

మిస్టర్ స్పీకర్: తీర్మానం చెయ్యలేదు. చెయ్యాలని వారు అడిగారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: తీర్మానం అన్నప్పుడు, తీర్మానం కాపీ కావాలి. పది రోజుల ముందు మీకు నోటీసు ఇవ్వాలి. మీరు అనుమతి ఇవ్వాలి. దానికి సవరణ చేసే అధికారాలున్నాయి. వారు చెప్పినటువంటి డిస్కషన్‌కి స్కోప్ చాలా ఉంది. యావత్ ప్రపంచ విషయాల పైన భారతదేశంలోని ఇతర విషయాలపైన తీర్మానం చేసే సర్వ హక్కులు ఈ శాసనసభకు ఉన్నాయి. అయితే ప్రొసెసింగ్ ఉంది. పదిరోజుల ముందు తీర్మానం చూచి, ప్రభుత్వం మూవ్ చేస్తుందా, ప్రైవేట్ మెంబర్స్ మూవ్ చేస్తామా, అది చర్చకు పెట్టించే పైన సుదీర్ఘమైన చర్చ జరగాలి. ప్రాణ నష్టానికి సంతాపం అంటే ఎవరికీ అభ్యంతరం లేదు.తీర్మానం అంటూ చేసారు కాబట్టి అనుమతి ఇవ్వడానికి వీలు లేదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: సార్, గౌరవనీయ ఒవైసి గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల): సార్, ఇది గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించినది. అనంతపురం జిల్లాలో లాస్ట్ వన్ ఇయర్ నుండి వర్షాలు పడలేదు. భూగర్భజలాలు మొత్తం తగ్గిపోయాయి. ఇప్పటికే మా జిల్లాలో నీటి ఎద్దడి మొదలయ్యింది. మొన్న జరిగిన జెడ్.పి మీటింగ్‌లో కూడా జెడ్.పి సభ్యులంతా ఆందోళన వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడినప్పుడు నిధులు తగినంత లేవన్న సమాచారం అందడం జరిగింది. దయచేసి, నిరంతరం త్రాగునీటికి ఇబ్బంది పడే అనంతపురం జిల్లాకు కాన్స్‌టిట్యుయెన్సీకి రెండు కోట్ల రూపాయల చొప్పున ముప్పై కోట్ల రూపాయలు కేటాయిస్తే, మా జిల్లా దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడుతుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, శైలాజానాథ్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఇవ్వాళ కోట్లే అడుగుతున్నారు. ముప్పై కోట్లు, నలభై కోట్లు, యాభై కోట్లు అని అడుగుతున్నారు. మేము 400 కోట్ల రూపాయలు ఇచ్చాము వాళ్లకు. అనంతపురం జిల్లాకి ముఖ్యమంత్రి గారు బ్రహ్మాండమైన వాటర్ సప్లై స్కీమ్ తెచ్చారు. అది కంప్లీట్ అయితే ఈ ప్రాబ్లమ్స్ ఉండవు. But, anyway, డ్రౌట్‌ను, ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకుంటాము. తప్పకుండా ప్రజలను మంచినీటి ఎద్దడి నుండి ఆదుకునే స్టెప్స్ ప్రభుత్వం తీసుకుంటుంది.

శ్రీ కె. సత్యనారాయణ(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన విషయం సార్. ఎర్రకాలువ మా జిల్లా గుండా వెళ్తుంది. అది నా కాన్స్‌టిట్యుయెన్సీ తాడేపల్లి గూడెం మండలం నుండి వెళ్తుంది. అది ఎనమదూరు డ్రెయిన్ ద్వారా సముద్రంలో కలుస్తుంది. వర్షాకాలంలో చాలా ఉదృతంగా వర్షాలు వచ్చి ఆ గట్లన్నీ కూడా తెగిపోయే పరిస్థితి ప్రతి సంవత్సరం జరుగుతుంది. దీనికి ముఖ్యమంత్రి గారు కూడా స్పందించి దానికి సంబంధించిన చెయ్యమని చెప్పడం జరిగింది. దానికి సంబంధించి తాడేపల్లి గూడెం మండలంలో రామరాజు గట్టు ఒకటి ఉంది. దానికి కొంతవరకూ పని మొదలుపెట్టి మళ్లీ సి.ఇ, సి.డి.ఒ డిజైన్ కోసం వర్క్‌ను ఆపేశారు. అది కంప్లీట్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఆ స్ట్రక్చర్‌ను కంప్లీట్ చెయ్యడానికి

ఇరిగేషన్ మంత్రి గారు అధికారులకు తగిన సూచనలిచ్చి స్ట్రక్చర్‌ని పూర్తి చేయించడమే కాకుండా ఈ కెనాల్‌కు సంబంధించిన ఫండ్స్ అన్నీ శాంక్షన్ చెయ్యడానికి ఇమ్మీడియేట్‌గా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే గ్రామాలన్నీ మునిగిపోతున్నాయి. ఇది మీ ద్వారా ఇరిగేషన్ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఉ.11.50

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్‌: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా ఇరిగేషన్ శాఖమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఏ మేరకు వీలవుతుందో ఆ మేరకు పరిష్కారం చేయడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన వ్యవసాయ పద్దు పై - చర్చ

(కొనసాగింపు)

MR. SPEAKER: The matters under Rules 74 and 304 are postponed. We will continue with the Demands for Grants. Harishwar Reddy garu.

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి): అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు సభలో లేరు. ఎవరికి చెప్పాలి?

MR. SPEAKER: He already informed me. He took my permission and went out because of some immediate work. He already informed me. The Minister for Co-operation is making note. You please continue.

శ్రీ కె. హరీశ్వర్‌రెడ్డి: అధ్యక్షా, నేను వ్యవసాయ శాఖ మంత్రిగారికి కొన్ని సూచనలు చేసినప్పుడు వారు ఉంటే మంచిది. నోట్ చేసుకుంటామంటారు గానీ ఎవరూ నోట్ చేసుకోరు సర్. వ్యవసాయ పద్దులమీద మొన్న నేను మాట్లాడాను. మరలా మాట్లాడడానికి అవకాశం రావడానికి రెండు రోజులు పట్టింది. వ్యవసాయదారులు వ్యవసాయం చేయాలంటే రుణాలు ముఖ్యంగా అవసరం . ఈ ప్రభుత్వం ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయలు రైతులకు వ్యవసాయ రుణాల కోసం ప్లాన్ అప్రూవ్ చేశారు. కానీ 2005-06లో దాదాపు నలభై లక్షల మంది రైతులకు రుణాలు దొరకలేదు. దాదాపు ఇరవై లక్షలున్న కౌలు రైతులందరికీ కూడా అప్పులు దొరకలేదు.

నేను మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను. జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్స్‌తో సమావేశాలు నిర్వహిస్తున్నారు కానీ నాన్ ఆఫిషియల్స్‌ను ఆ సమావేశానికి ఆహ్వానించడంలేదు. కావున నాన్ అఫిషియల్స్‌ను బ్యాంకర్స్‌తో జరిగే సమావేశాలకు పిలవాల్సిన అవసరముంది. జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వంనుంచి ఈ విధమైన ఆదేశాలివ్వమని మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారిని కోరుతున్నాను. జిల్లా శాసనసభ్యులను బ్యాంకర్స్‌తో జరిపే సమావేశాలకు ఆహ్వానిస్తే ఏ ఏ బ్యాంకులు రైతులకు రుణాలివ్వడంలో ఇబ్బంది పెడుతున్నది ఆ సమావేశాలలో శాసనసభ్యులు బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకొస్తే కొంతమేరకైనా రైతులకు న్యాయం జరుగుతుంది. కావున

ఈ విషయాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా ఆలోచించి బ్యాంకర్స్‌తో జరిగే సమావేశాలకు పిలిస్తే బాగుంటుంది. రాష్ట్రంలో దాదాపు నలభై లక్షల మంది రైతులకు అప్పులు బ్యాంకులు ఇవ్వనందున, అప్పులకోసం ఇబ్బంది పడుతున్నారు కావున ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కానీ ఇరవై ఐదు లక్షలున్న కౌలు రైతులకు ఇప్పటివరకు అప్పులు ఇవ్వడం లేదు. ఈ విషయం ఎకనామిక్ సర్వేలో వచ్చింది తప్ప ఎవరూ చెప్పింది కాదు. వారే స్వయంగా సర్వే చేసి తేల్చి విషయం కావున దయచేసి ఈ విషయంలో మంత్రిగారు దృష్టి సారించాలని కోరుతున్నాను.

రైతులు పంటలు పండించాలంటే బ్యాంకులు రుణాలు అందించకపోతే చాలా కష్టం . వ్యవసాయదారుల్లో నూటికి తొంబై తొమ్మిది శాతం రైతులకు రుణాలు అవసరం. బ్యాంకులు రైతులకు రుణాలు ప్రస్తుతం సరిగా ఇవ్వడం లేనందున నాన్ అఫిషియల్స్‌ను కూడా ఇన్‌వాల్వ్ చేసినచో రైతులకు బ్యాంకులు మంజూరు చేయుటలో ఇబ్బందులుంటే నాన్ అఫిషియల్స్ బ్యాంకర్స్ దృష్టికి తీసుకరావడానికి అవకాశముంటుంది. పెద్ద రైతులు కొందరికే బ్యాంకులు రుణాలిస్తున్నాయి తప్ప పేద రైతులకు ఇవ్వడంలేదు. కనుక బ్యాంకర్స్‌తో జరిపే సమావేశాలకు ఎమ్మెల్యేలను ఇన్‌వాల్వ్ చేస్తే వారు తప్పకుండా రైతుల సమస్యలను బ్యాంకర్స్ దృష్టికి తీసుకరావడానికి అవకాశముంటుంది.

అదే విధంగా కోఆపరేటివ్ సొసైటీలు కూడా మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనాయయణగారి శాఖ కావున ఇంకొక విషయాన్ని వారి దృష్టికి తెస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కోఆపరేటివ్ సొసైటీలను కుదించి వేశారు. ఆ విధంగా కుదించడంవలన మండలానికి ఒక్క సొసైటీ మాత్రమే ఉంది. సొసైటీలను కుదించడంతోబాటు సభ్యుల సంఖ్యను కూడా కుదించారు. అలా సభ్యులను కుదించడంవలన రైతులకు ఏవిధమైన న్యాయం జరుగుతుందనేది మరొకసారి ఆలోచించాలని కోరుతున్నాను. కోఆపరేటివ్ సొసైటీలు ఉంటేనే రైతులకు కొంత రుణ సదుపాయం సులభంగా దొరుకుతుంది.

గత ప్రభుత్వం మహిళలకు సాధికారితకోసం డ్వాక్రా సంఘాలు పెట్టిన తరవాత వారు కొంత పొదుపు చేసుకొని కొంత ప్రభుత్వం సహాయంచేసిన తరువాత వారిలో కొద్దో గొప్పో ఆర్థిక స్వావలంబన వచ్చింది. అదే విధంగా గత ప్రభుత్వం హయాంలో రైతు మిత్ర సంఘాలను దాదాపు రెండు లక్షలు ఏర్పాటు చేశారు. వారు కొంత మొత్తం పొదుపు చేసుకుంటే, ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం చేస్తే రైతులకు బ్యాంకులు రుణాలివ్వకపోయినా వారంతట వారే పొదుపు చేసిన మొత్తంలో నుంచి కొంత మొత్తం తీసుకోవడానికి అవకాశముంటుంది. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుమిత్ర సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు రైతుమిత్ర సంఘాలు లేవు. ప్రభుత్వంనుంచి ప్రోత్సాహం లేదు. ఇది చాలా ముఖ్యమైనది కావున ఈ సూచనల మీద ప్రభుత్వం ఆలోచించాలి. రైతు మిత్ర సంఘాలను కూడా కొంతమేరకు పరిపుష్టం చేస్తే రైతులు కూడా పొదుపు చేసుకొని ప్రభుత్వంతో, బ్యాంకులతో కలిసి చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం.

గత ప్రభుత్వ హయాంలో కరవు వచ్చినపుడు రుణాలు రీషెడ్యూలు చేయడం జరిగింది. తరువాత అసలు, వడ్డీ కలిపి దాదాపు ఆరు వేల కోట్ల రూపాయల రుణం రీషెడ్యూలు చేసి 9 సులభ వాయిదాలుగా మార్చారు. ఆ మొత్తానికి ఇప్పుడు 1662 కోట్ల రూపాయల వడ్డీ పడుతుంది. కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీలో వడ్డీ మాఫీ లేదు. వడ్డీకి వడ్డీ కలిసి చక్రవడ్డీ అయింది. ఈ విషయాన్ని కూడా గమనించాలని కోరుతున్నాను.

ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీలో రీషెడ్యూలు చేసిన రైతులందరికి కూడా వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, కానీ ఇంతవరకు తీసుకోలేదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో మూడు శాతం వడ్డీకే రుణాలిస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు ఆ విషయంలో చర్య తీసుకోవడం జరగలేదు. ఈ ప్రభుత్వం దాని విషయంలో తదుపరి చర్యలు తీసుకొని రైతులకు తక్కువ వడ్డీకే రుణాలివ్వాలి. వడ్డీ రేటు ఎక్కువ ఉండడంవలన రైతులు రుణాలు చెల్లించలేకపోతున్నారు. వాతావరణ పరిస్థితులు సరిగా లేనందువలన, కరవు, వరదల కారణంగా రైతులు ఇబ్బందులకు గురై పంటలు సరిగా పండక, పండిన పంట నాణ్యత సరిగా లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు వడ్డీ తగ్గించే అవకాశముంటే బాగుంటుందని, ఆ విషయం కాంగ్రెస్ పార్టీ వారి ఎన్నికల మ్యానిఫెస్టోలోనే ఉందని తెలియజేస్తున్నాను.

రైతులకు అతి ప్రధానమైనది కరెంటు. ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నందుకు ధన్యవాదాలు. కానీ రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నది 7 గంటలు మాత్రమే, అది కూడా పగలు మూడు గంటలు, రాత్రి సమయాల్లో నాలుగు గంటలు ఇస్తున్నందున రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కావున రైతులకు సక్రమంగా తొమ్మిది గంటలు కరెంటు ఇస్తే బాగుంటుంది. మొత్తం రాష్ట్రంలో 24 లక్షల మోటార్లు ఉన్నాయి కావున తొమ్మిది గంటల చొప్పున కరెంటు ఇస్తే దాదాపు 50, 60 లక్షల ఎకరాలలో పంటలు పండించగలుగుతారు. మన రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు గానీ, కూరగాయలు కానీ అనేకమైన ఉత్పత్తులు పెరగడానికి అవకాశముంటుంది. అలా తొమ్మిది గంటలు విద్యుత్ ఇచ్చినచో రైతులు వారికి ఇష్టమున్న పంట వేసుకొని ఎక్కువ ఉత్పత్తి సాధించగలరు. కరెంటు సరఫరా తగినంత చేయకుండా వ్యవసాయోత్పత్తులు పెంచాలంటే జరిగే పని కాదు. కావున ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని గమనించాలి.

(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు.)

ఈ సంవత్సరం నీటి ప్రాజెక్టులలో నీరు పుష్కలంగా ఉంది. జలవిద్యుత్ కూడా బాగా ఉత్పత్తవుతోంది కావున రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయండి. ఉచిత విద్యుత్ ఇచ్చే సమయం తగ్గిస్తే రైతులను మోసం చేసినట్లవుతుంది కావున ఈ విషయాన్ని గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు రైతులందరికీ వరి వేయవద్దని, కమర్షియల్ పంటలు వేయమని విజ్ఞప్తి చేశారు. అలా కమర్షియల్ క్రాప్స్ ఎక్కువ వేస్తున్నారు. కమర్షియల్ క్రాప్స్‌లో పసుపు, మిర్చి పంటల రేట్లు తగ్గిపోయాయి. చెరకుతోటల్లో చెరకు ఎండిపోతున్నది చెరకు ఫ్యాక్టరీలు చెరకు క్రషింగ్ కొరకు తీసుకోవడంలేదు. ఇప్పటికే ముగ్గురు చెరకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కావున ప్రభుత్వం చెరకు రైతులను ఆదుకోవడానికి సమావేశం నిర్వహించి ప్రయత్నాలు జరగడంలేదు. చెరకు పండించిన ప్రాంతాలలో ఫ్యాక్టరీలు రైతులను ఇబ్బంది పెడుతున్నారు కావున రైతులు నష్టపోతున్నారు. నష్టాల భయంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చెరకు రైతులు బెల్లం తయారుచేసే స్థితిలో లేరు. చెరకు ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాలలో ఉన్న రైతుల పరిస్థితిని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. చెరకు రైతుకు న్యాయం జరగాలి.

రైతులకు తొమ్మిది గంటలపాటు విద్యుత్ ఇస్తే తప్ప రైతులకు మేలు జరగదు. ఇప్పుడిస్తున్న 7 గంటల విద్యుత్ సరఫరా ఏమాత్రం సరిపోదు. వ్యవసాయానికి రాత్రి సమయాల్లో ఇస్తున్న విద్యుత్ వల్ల నీరు పెట్టడానికి పొలంవెళుతున్న రైతులు కరెంటు షాక్‌వల్ల గానీ, పాముకాటువల్లగానీ ఇప్పటికి 218 మంది చనిపోయారు.

మ 12.00

వారికి కూడా ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదు. రాత్రివేళ కరెంటు ఇస్తే ఏమి జరిగిందో మెదక్‌లో మీరు చూశారు. నక్సలైట్లు అని కాల్చి పారేశారు. ఆ విధమైన ఇబ్బందులు ఉన్నాయి. నేను అనేది ఏమంటే 7 గంటలు కరెంటు ఇచ్చినా కంటిన్యూగా ఇవ్వండి. లేకపోతే రైతులకు ఇబ్బంది అవుతుంది. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్నాయి. కరెంటు ఉత్పత్తి అవుతోంది. కరెంటు ఉత్పత్తి అయినా కూడా ఇవ్వడం లేదు. మీరు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోండి. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటే రైతులకు కొంత మేలవుతుంది. ఈ ప్రభుత్వం రాగానే వ్యవసాయం మీద జయతీఘోష్ కమిషన్ వేశారు. వారు ఇక్కడ ఉండే అన్ని జిల్లాలు తిరిగి రైతుల ఇబ్బందులు నోట్ చేసుకుని ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ పంటలు పండిస్తారు, రైతులకు ఉన్న సమస్యలు ఏమిటి, ఆ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చేయాలి అని ఒక మంచి రిపోర్టు ఇచ్చారు. దాదాపు 174 సిఫా రసులు చేస్తే అందులో 90 ఇంప్లిమెంట్ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కొన్నిటిని కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లుగా ప్రభుత్వం చెబుతోంది. కానీ ఇప్పటి వరకు ఒక్కటి కూడా చేయలేదని జయతీఘోష్ గారే వారే స్వంతంగా చెప్పినారు. మేము ఇచ్చిన రిపోర్టు ఇప్పటికి కూడా బుక్స్ కూడా తెరచి చూడలేదు, చర్చ కూడా జరగ లేదు అని వారే స్వయంగా చెప్పిన మాట ఉంది. కమిషన్ వేయడం ముఖ్యం కాదు. కమిషన్ ఇచ్చిన రిపోర్టు కూడా ఇంప్లిమెంట్ చేయాలి. దాని మీద శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు ఆత్మహ త్యలు చేసుకోవడానికి కారణం ఏమిటి అని తెలుసుకోవడానికి రామచెన్నా రెడ్డి కమిషన్ వేశారు. రామచెన్నా రెడ్డి చాలా పెద్దాయన. వారు ఆ గ్రామాలు తిరిగి అక్కడ ఉండే రైతు కుటుంబాలలో ఆత్మహత్యలు చేసుకున్న వారితో మాట్లాడి ఒక మంచి రిపోర్టు తయారు చేశారు. వారు మాట్లాడినప్పుడు ప్రభుత్వ విధానల వల్ల ఈ ఆత్మహత్యలు జరిగాయి అన్నారు. దానిని వక్రీకరించి వీరు గత ప్రభుత్వ విధానాల వల్ల చనిపోయారని చెబుతు న్నారు. కానీ వారిచ్చిన రిపోర్టులో ఏమి ఉన్నదీ ఇప్పటి వరకు కూడా చర్చ జరగలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారిని, మంత్రులను దీనిని కూడా చర్చకు తీసుకుని అన్ని పార్టీల నాయకులను పిలిచి ఆత్మహత్యలను ఏ విధంగా కంట్రోలు చేయాలి, ఏ విధంగా రైతులను, ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి అని ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఇప్పటి వరకు కూడా ఈ రిపోర్టు పైన ప్రభుత్వం స్పందించ లేదు. రిపోర్టు చూడలేదు. ఆ రిపోర్టు చూసి ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేయలేదు. అన్ని పార్టీల సహ కారం తీసుకోండి. ఎందుకంటే అందరికీ సంబంధించిన విషయం కనుక ఈ ఆత్మహత్యలను తగ్గించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను. రామచెన్నా రెడ్డి గారు కొన్ని సూచనలు చేశారు. వాటి మీద ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఏమీ ఆలోచన చేయలేదు – ఏ విధంగా చేసి ఈ ఆత్మహత్యలను తగ్గించే దానికి ప్రయత్నం చేయాలని. కేంద్రంలో యు.పి.ఏ ప్రభుత్వం రాగానే స్వామినాథన్ కమిషన్ వేశారు. ఇప్పటికే కొన్ని కమిషన్స్ వేసి ఉన్నారు. ఈ కమిషన్‌లు అన్నీ కూడా చాలా సూచనలు చేశారు. ఈ సూచనలు అన్నీ కూడా ఎక్స్ పర్ట్స్‌ను ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులను ఇక్కడ దాదాపు 80 శాతం రైతు కుటుంబం నుంచీ వచ్చిన

వారు ఉన్నారు. ఏ విధంగా చేస్తే బాగుంటుంది అని ఒక్క మీటింగ్ కూడా వారితో జరపలేదు. ఏ విధంగా ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తారు? అందరి సూచనలు తీసుకుని, వ్యవసాయం మీద ఇంటరెస్టు ఉన్న ఎమ్ ఎల్‌ఏలతో ఒక మీటింగ్ పెట్టాలని కోరుతున్నాను. ఏ విధంగా ఈ రాష్ట్రంలో ఉండే రైతులకు మేలు జరుగు తుందంది, ఏ విధంగా ఈ రాష్ట్రంలోని రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది, వారికి ఉన్న ఇబ్బందులు ఏమిటి, ఏ విధంగా సాల్వ్ చేయాలి అని ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. స్వామినాథన్ కమిషన్ కానీ మిగతా వారు కానీ కొన్ని సూచనలు ఇచ్చారు. వ్యవసాయదారులకు రుణసదుపాయం, వ్యవసాయ రంగ విస్తరణా కార్యక్రమాలు, వ్యవసాయ రంగంపైన పరిశోధనలు, పంటల మార్పిడీ విధానాలు, రైతులకు అవగాహన కల్పించడం, విలువ ఆధారిత రంగాలపై కోళ్లు, గొర్రెలు, పాలు ఇటువంటి చిన్న *పరిశ్రమలను ప్రోత్సహించడం, ప్రకృతి వైపరీత్య నష్టా లపై దృష్టి, మేలైన వంగడాలను అందుబాటులోకి తేవడం, సకాలంలో ఎరువుల పంపిణీ జరగడం అన్నది సిఫార సులు చేశారు. కానీ ఇవి మాత్రం జరగడం లేదని మాకు ఆవేదన ఉంది. ఒక రైతుగా అడుగుతున్నాను. మేము అందరమూ రైతులం కనుక దీనిని దృష్టిలో పెట్టుకుని వారి సిఫారసుల కొరకు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులను అందరినీ సమీకృతం చేయాలి. ఈ రాష్ట్రంలో* మం చి ప్రోగ్రెసివ్ రైతులు ఉన్నారు. వారిని, ప్రజాప్రతి నిధులను ఇన్వాల్వ్ చేసి రైతుల సమస్యలను ఏ విధంగా పరిష్కారం చేయాలి అని ఆలోచన చేయవలసిన అవ సరం ఉంది. ఇప్పటికి కూడా ఒక్క సిఫారసు అమలు చేయలేదని స్వామినాథన్ గారే స్వయంగా అన్నారు. స్వయాన వారు హైదరాబాదు వచ్చినప్పుడు అన్న స్టేట్‌మెంట్ ఉంది. ముఖ్యమంత్రి గారు ఆనాడు పాదయాత్ర చేస్తూ చెప్పారు. దగ్గరలో మేము అధికారంలోకి వస్తున్నాము. మీకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాము. మార్కెట్ ఇంటర్‌వెన్షన్, దానికి ప్రత్యేకమైన రు.500 కోట్లతో నిధులు ఏర్పాటు చేసి ఏ పంట వచ్చినా రేటు తగ్గితే దానికి సపోర్టు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటామని పది సార్లు చెప్పారు. కానీ ఇప్పటివరకూ కూడా ఆ మార్కెట్ నిధి ఏర్పాటు చేయలేదు. నష్టపోతున్న రైతులను ఆదుకునే పరిస్థితి లేదు. వారు ఇచ్చినటువంటి మాట మీద మూడు సంవత్సరాలయిపోయింది. మూడు సంవత్సరాలయినా కూడా మార్కెట్ నిధి ఏర్పాటు ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దీనితోబాటు కొన్ని వేల కోట్ల రూపాయలు రైతులు నష్టపోతున్నారు. ఎందుకంటే ఈ రోజు పంట పండించగానే మార్కెటుకు తీసుకువెళితే ధరలు తగ్గించి కొంటున్నారు. దీని వ్యత్యాసం రెండు, మూడు నెలల తరువాత రేట్లు పెరుగుతున్నాయి. ఈ వ్యత్యాసం వల్ల రైతులు వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. రుణభారం కూడా పెరుగుతోంది.

ఈ రోజు పత్తి వేస్తున్నారు. పత్తికి పెట్టుబడి ఎంత? మీరు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి రు.2100 లు ఎనౌన్స్ చేసింది. ఈ రాష్ట్రంలో రు.1600, 1700 ల కంటే ఎక్కువ పోవడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎందుకు తీసుకోవడం లేదు? ఏ విధంగా చేస్తే బాగుంటుంది? సి.సి.ఐ పెట్టారు. సిసిఐ వారు రైతుల దగ్గర తీసుకోవడం లేదు. మధ్యన తీసుకున్నటువంటి వ్యాపారస్థుల దగ్గర తీసుకుంటున్నారు. రైతులు అమ్ముకుని పోయిన తరువాత వారి దగ్గర తీసుకుంటున్నారు.

ఈ రోజు పసుపు ఉంది. మన దగ్గర రు.1500 లకు పోతున్నది. సాంగ్లీలో రు.3000, 4000 లకు పోతున్నది. రాష్ట్రంలో పసుపు ధర గురించి ఎంత ఇబ్బంది పడుతున్నారో మీరు చూస్తున్నారు. శాసన సభలో కూడా మీరు చూశారు. అలాగే మిర్చి గురించి కూడా. మిర్చి ధర రు.6000 లు ఉన్నది రు.3000 లకు పడిపో యింది. సడెన్‌గా 20 రోజులలోనే పడిపోయింది. ఉత్పత్తిని రైతులు మార్కెట్‌కు తీసుకురాగానే ధర పడిపో యింది. దీని మీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని చేయకపోతే రైతులకు లాభం చేయలేము. వారి అప్పులు అలాగే ఉంటాయి. నేను వ్యవసాయ శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇతర దేశాలలో ఏ దేశానికి ఏ పంట

ఎంత అవసరం, పల్సెస్ ఎన్ని కావాలి, తిండి గింజలు ఎన్ని కావాలి, నూనె వస్తువులు ఎన్ని కావాలి అని లెక్క ఉంటుంది. ఈరోజు మనకు పంట ఎంత పండుతుంది? ఎంత పండితే మనకు సరిపోతుంది? ఎంత ఎక్స్‌పోర్ట్ చేయగలుగుతాము? అనావృష్టి వచ్చిందా, పంటలు తగ్గుతున్నాయా, దేని రేట్లు ఏ విధంగా ఉంటాయి అని ఎసెస్ చేయడానికి గవర్నమెంట్ వద్ద యంత్రాంగం లేదు. అందుకని పంటలు పండించి రైతు మార్కెట్‌కు తీసుకు వెళితే ఇమీడియట్‌గా ధరలు తగ్గిపోతున్నాయి. దానికి ఏ మాత్రం కూడా ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు. రైతులు గోలపెడుతున్నారు. మీరు చూస్తున్నారు. రైతులు దిగ్బంధనం చేస్తున్నారు. అందుకే రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రభుత్వం చెప్పిన మాట నిలబెట్టుకోలేదు. గత ప్రభుత్వంలో 9 సంవత్సరాలలో 900 మంది చనిపోతే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 4500 మంది చనిపోయారు. పార్లమెంట్‌లో కూడా చెప్పారు. కానీ ఇక్కడ ఒప్పుకోవడం లేదు. 1500 మందే, 1500 మందికే ఇచ్చాము అని చెబుతున్నారు. కనుక ఆత్మహత్యలు తగ్గించడానికి రైతులను ఏమాత్రం ఆదుకోవడం లేదన్నది మా ఆవేదన ఉంది. దానికి ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది.

(బెల్)

బెల్ కొడితే ఎలా అధ్యక్షా, రైతుల గురించి కూడా మాట్లాడకపోతే ఎలా? మాకు కొంచెం సమయం ఇవ్వాలి అధ్యక్షా.

CHAIRMAN: Please conclude. You have to regulate.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి:- ఈ రోజు కేంద్ర ప్రభుత్వంలో రు.2010 లు పత్తికి రేటు ఫిక్స్ చేశారు. కానీ ఈ రాష్ట్రంలో చాలా తక్కువ రేటు వస్తున్నది. ప్రభుత్వం దాని మీద ఏమాత్రం కూడా చలనం లేదు. ఎందుకు తగ్గుతున్నది అనేది మార్కెటింగ్ శాఖా మంత్రి గారు, వ్యవసాయ శాఖా మంత్రి గారు కూర్చుని ఒక్క సమావేశం కూడా చేసినట్లు లేదు.

మ.12.10

మార్కెటింగ్, వ్యవసాయ శాఖా మంత్రిగారు, నిపుణులను, అధికారులను కూర్చోబెట్టి రైతులకు న్యాయం చేయాలి. లేకుంటే రెండు, మూడు నెలలకు అందరూ అమ్ముకుంటారు. ఈ రోజు పత్తి రైతులు, మిర్చి రైతులు అంతా కూడా నష్టపోతున్నారు. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. వరి వేయకుండా, కమర్షియల్ క్రాప్స్ వేయండని బహిరంగంగా రైతులకు ఒక లేఖ వ్రాశారు...

ఛైర్మన్: హరీశ్వర్ రెడ్డిగారూ, ఒక్క నిమిషం ఆగండి.

## సభా కార్యక్రమము

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమ అనుమతితో ఒక్క మాట చెప్పిన తరువాత వారిని కంటిన్యూ చేయమనండి. ఉగాది ఈ సంవత్సరం 20వ తేదీనా, 19వ తేదీనాఅని కొంత వాద ప్రతివాదనలు జరుగుతున్నాయి. మామూలుగా మనం హాలిడే నోటిఫికేషన్‌లో ఇచ్చేటప్పుడు తిరుపతిని ప్రధానంగా తీసుకొని తెలుగు పండగలు సూచిస్తాము. వారి క్యాలెండర్ చూసి సాధారణంగా ఇస్తాము. అలాగే 20వ తేదీఅని ఇవ్వడం జరిగింది. దాని దరిమిలా అనేకమంది పండితోత్తముల నుండి ప్రభుత్వానికి మామూలుగా అర్జీలు

రావడం జరిగింది. 19వ తేదీ అయితే మీరు 20వ తేదీన హాలిడే పెట్టారు, ఇది శాస్త్రీయం కాదు, శాస్త్ర సమ్మతం కాదని వాదన. ప్రభుత్వం దీనిని ఏమి చేయాలని ఆలోచించి, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కు, ప్రిన్సిపల్ సెక్రటరి, సుబ్బారావుగారికి ఒక మెమో పంపించి దీని మీద నిష్ణాతులైన వారి, పండితోత్తములైన వారి, పంచాంగకర్తలైన వారి, శాస్త్ర పరిజ్ఞానం కలిగిన వారితో సంప్రదించి ప్రభుత్వానికి సలహా చెప్పండని కోరాము . ఆ విధంగా వారు 7వ తేదీన పంచాంగాలు వ్రాసిన వారిని, పెద్దలను, కంచి కామకోటి పీఠం వారు, కుర్తాలం పీఠం వారు, జియార్ స్వామి పంచాంగం వ్రాసిన వారు, మైసూర్‌వారు ఇలా మొత్తం 33 మంది పండితోత్తములు హాజరై వారు తమ శాస్త్ర పరిజ్ఞానంతో నిర్ధారించింది 19వ తేదీ ఉగాది జరుపుకోవడం ఉత్తమోత్తమంఅని నిర్ణయించారు. కానీ ఆరుగురు మాత్రం వారి అభిప్రాయంతో విభేదించి 20వ తేదీ పండుగ జరుపుకోవడం ఉత్తమమని చెప్పారు. సహజంగా 33మంది నిష్ణాతులైన వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచించింది. దీనికి తోడు దేశంలో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో కూడా కొన్ని వివాదాలు కొన్ని పండగల మీద రావడం జరిగింది. ఆ వివాదాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 14 భాషలలో వారి వారి ప్రాంతాలలో ఉండే పండగలకు ఒక నోటిఫికేషన్ ఇస్తారు. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ కూడా. రాష్ట్రీయ పంచాంగం తెలుగులో ఉంటుంది. దీనిని రెఫర్ చేసి చూశాము. దీనిలో కూడా వారు స్పష్టంగా చెప్పింది ఏమంటే, 19వ తేదీ మార్చ్, భారతదేశంలో తెలుగు సంవత్సరాది అని వారి నోటిఫికేషన్‌లో వచ్చింది. అయితే, కొంత మంది గ్రహణం ఉందనీ, గ్రహణ శూల ఉంటుందని అంటున్నారు. అది పండితులు మాట్లాడవలసినది. దానిని చూశాము. ఈ గ్రహణం ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క టైమ్‌కి వస్తుంది. మరొక టైమ్‌కి వీడిపోతుంది. అన్ని రాష్ట్రాల్లో ఒక సమయంలో ఉండదు. హైదరాబాద్‌కి సంబంధించి 19వ తేదీ ఉ.6.50 ని.లకు గ్రహణం మొదలై ఉ.7.34 ని.లకు గ్రహణం వెళ్లిపోతుంది. వెళ్లిన తరువాత గ్రహణానంతర స్నానం, దేవాలయాలలో సంప్రోక్షణం జరుగుతుంది. 19వ తేదీన ఉదయం నార్మల్‌గా హిందూ దేవాలయాలు కొంచెం ఆలస్యంగా గ్రహణానంతరం తెరచి సంప్రోక్షణ చేసిన తరువాత దైవ దర్శనానికి అవకాశం ఉంటుంది. హెచ్చు మంది అభిప్రాయం ప్రకారం 19వ తేదీఅని పండితులు చెప్పారు. ఆ మాట కమీషనర్, ఎండోమెంట్స్ తెలియచేయడం, వారు ఏమి చెప్పారంటే, పండితుల చర్చ జరిగిన వివరాలుః 19వ తేదీ మార్చ్,2007న అత్యధిక భాగం పాడ్యమి ఉన్నందువల్ల పూజావ్రతాదులకు, అపరాహ్ణం సమయంలో పాడ్యమి ఉంటుందనీ, పండితులు తెలిపిన ప్రకారంగా 19.3.07న ఉగాది పండుగ జరుపుటకు ఆమోదం తెలిపారు. దీనిని ఆధారం చేసుకొని మార్పు చేశాము. ఇంకా భారత రాజ్యాంగం మీద వాద ప్రతివాదనలు జరుగుతూనే ఉంటాయి. అలాగే పండగల మీద పరిజ్ఞానం, శాస్త్రీయం తెలిసినవారు ఆదిఅని, అంతమని రకరకాలుగా చెబుతుంటారు. ఎవరి విశ్వాసానికి తగినట్లు వారుచెబుతారు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ 19న ఉగాది జరగడానికి నిర్ణయించి, చెప్పడం జరిగింది. ఎవరయినా, 20వ తేదీన జరుపుకుందామని అనుకుంటే ఎటువంటి అభ్యంతరం పెట్టము. విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి కాబట్టి, వాటిని రీ–షెడ్యూల్ చేసి ఏర్పాటు చేసుకున్నాము. ఇది ప్రజలలో ఇటీవల కలిగిన అపోహ దూరం చేసుకోవడానికి తమ అనుమతితో ఈ ప్రకటన చేశాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః రోశయ్యగారు, పెద్దలు చెప్పినట్లు, కొంతమంది పండితులు చెప్పారు. మొన్న తెలంగాణా భవన్‌కి 12 మంది పండితులు వచ్చి ఇది అరిష్టమని ప్రభుత్వానికి అరిష్టమని, రాష్ట్ర ప్రజలకు అరిష్టమని, గ్రహణమని ఆ రోజు పండుగ చేసుకోవద్దని చెప్పారు. మీరు ఆ రోజు చేసుకుంటే, తెలంగాణా వారు 20వ తేదీనాడు చేసుకుంటాము. మేము ఆ విధంగా నిర్ణయం తీసుకున్నాము. వారి ఇష్టం. వారికి అరిష్టం

ఉంటుందో, ఉండదో? వారు ఏమి చేసుకుంటారో చేసుకోమనండి. ఉగాది నుండే మనం విడిపోదాము. ఆంధ్రలో 19, తెలంగాణాలో 20వ తేదీ.

శ్రీ కె. రోశయ్యః నర్సింహారెడ్డిగారు అపోహ పడుతున్నారు. రాష్ట్రంలో ఉన్న వారందరిలో కూడా కొందరు 20వ తేదీ అనుకుంటున్నారు. కొందరు 19వ తేదీ అనుకుంటున్నారు. ఇది తెలంగాణా ప్రాంతీయులంతా 20వ తేదీన జరుపుకుంటారని వారు చెబుతున్నారు....

( అంతరాయం )

అది కాదు, అలా కాదని అక్కడ వారంతా అంటున్నారు. నేను కూడా ఇక్కడే ఉన్నాను. ఇక్కడ ఉన్న వారిలో కూడా వారి విశ్వాసం వారికి ఉంటే 20న జరుపుకోండి, అభ్యంతరం లేదు. పండగలు, లగ్నాలు మామూలుగా శాస్త్ర పరిజ్ఞానం కలిగినవారు నిర్ణయించేది. ఎవరి నమ్మకాలనుబట్టి అది ఉంటుంది. అభ్యంతరం లేదు.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన వ్యవసాయ పద్దు పై - చర్చ

**(కొనసాగింపు)**

శ్రీ కె. హరీశ్వర్‌రెడ్డిః ఈ రోజు పత్తి కొనుగోలులో కూడా సర్వీస్ ట్యాక్స్ దాదాపు12.5 శాతం వేస్తున్నారు. ఇది ఎవరు వ్యాపారస్థులు కట్టే విధంగా లేదు. రైతుల మీదే పడుతుంది. రైతులకు నష్టం వస్తుంది. దీని మీద ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, సర్వీస్ ట్యాక్స్, ఏ ట్యాక్స్ వేసినా రైతుల మీద పడుతుంది తప్ప వ్యాపారస్థుల ఎవరూ వేసుకోరు. వారు స్వంతంగా పెట్టరు. దీని మీద ప్రభుత్వం ఏ విధంగా చేస్తుందో ఆలోచన చేయాలి. ఈ రోజు గిట్టుబాటు ధరలు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయి. ధాన్యం, మిర్చి, పసుపు, శనగలు, మొక్కజొన్నలు, టమోటా ఇవన్నీ గిట్టుబాటు ధర లేకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారు. దీని మీద ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని చేయాలి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పంట వేస్తారు. నిజామాబాద్‌లో పసుపు పంట వేస్తారు. చిత్తూరు, ఒంగోలులో టమోటా పంట వేస్తారు. అటువంటి ప్రాంతాల్లో ఏదైనా స్పెషల్‌గా చేయకపోతే ఒక్క ప్రాంతంలో ఒక్కో పంట పండుతుంది. పంట రాగానే ధరలు పడిపోతున్నాయి. వ్యాపారస్థులు తగ్గించి ఇబ్బంది పెడుతున్నారు. దీని మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఎందుకంటే, దేశంలో 75 శాతం రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టివ్యవసాయం మీద ఎక్కువ శ్రద్ధ ప్రభుత్వానికి ఉండాలి. కానీ దీనిని ఈజీగా తీసివేస్తున్నారు. వ్యవసాయదార్ల కష్టాలను ఈరోజు ప్రభుత్వం పట్టించుకోలేని పరిస్థితి ఉంది. దయచేసి దీని మీద ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఉద్యానవన పంటలున్నాయి. ఈ రోజు మామిడి, ద్రాక్ష ఎక్స్‌పోర్ట్ జోన్ పెట్టారు. ఫ్లోరి కల్చర్ పెట్టారు. కానీ ఎంత మంది దగ్గర మామిడి తోటలు ఉన్నాయి, ప్రభుత్వం దగ్గర ఆ లెక్కలు లేవు

మ 12.20

నేను అడుగుతున్నాను. మా జిల్లాలో కూడా మామిడి, ద్రాక్ష ఎక్స్‌పోర్ట్ అవుతాయి. రైతులతో మీటింగ్ పెట్టుకుని, ఎక్స్‌పోర్ట్ చేసే అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని ఏ విధమైన నాణ్యమైన పండ్లు పండించాలి, ఏ విధ మైన నాణ్యమైన పూలు, కూరగాయలు పండించాలి అని ఇప్పటికి కాడా టెక్నికల్‌గా సలహాలు ఇచ్చే అధికారులు లేరు. ఏదైనా మీటింగ్ పెట్టుకున్నప్పుడు పండించే రైతులతో మీటింగ్ పెట్టుకుని చేయండి. రేపు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వస్తుంది ఎక్స్‌పోర్ట్ అవకాశాలు రైతులకు వస్తాయి. నాలుగు పైసలు రైతులకు గిట్టుబాటు ధరలు

వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ రోజు రైతులు బాధపడుతున్నారు. దానికి ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి, ఎక్స్‌పోర్ట్ జోన్ చేసి డిక్లేర్ చేసినంత మాత్రాన పనులు జరగడం లేదు. ఈ రోజు మామిడి, ద్రాక్ష, ఫ్లోరి కల్చర్ కు కూడా హైదరా బాదు చుట్టుపక్కల మంచి అవకాశం ఉంది. కానీ దీనికి ప్రభుత్వ పరంగా, అధికారులు సరైన చర్యలు తీసుకోక రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఎక్స్‌పోర్ట్ చేయడానికి, మంచి పంట వెరైటీగా పండించడానికి సరైన సూచనలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. ముఖ్యమంత్రి గారు ఉన్నారు ఇక్కడ. వారు ప్రతి మండలా నికి ఒక సైంటిస్ట్‌ను పెడతామని చెప్పినారు. మూడు సంవత్సరాలయిపోయింది కానీ ఇప్పటివరకూ కూడా జరగ లేదు. కానీ ఇప్పటికైనా మండలానికి ఒక మంచి సైంటిస్ట్‌ను పెడితే ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైతుకు కొంత మేలు జరుగుతుంది. Time to time చెబుతారనేది తమరు ఇప్పటికైనా ఆలోచించాలి. గత ప్రభుత్వంలో ప్రత్తి కి వెయ్యి హెక్టార్లకు ఒక ఎమ్.పి.ఓ ను పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక తీసివేశారు. ఈ రోజు ఒక ఏ.డి కానీ ఏ.ఓ కానీ ఏమాత్రం ప్రోగ్రామ్స్ వేసుకుని గ్రామాలలో తిరగడం లేదు. అది కూడా దృష్టిలో పెట్టుకుని ఎంప్లాయ్ మెంట్ పెంచి ఏదైనా రైతులకు మేలు చేయాలి. అగ్రికల్చర్ గురించి చదువుకున్న వారు లేకున్నా సరే ఇంటరెస్ట్ ఉన్న ఎంతోమంది గ్రామాలలో చదువుకున్న యువకులు ఉన్నారు. వారికి ట్రైనింగ్ ఇస్తే ఒకటి రెండు సంవత్సరా లలో వారు కూడా ట్రైనంగ్ అవుతారు. దీనిని కూడా గమనించవలసిందిగా నేను కోరుతున్నాను.

పొగాకు కూడా రు.65 లు ఉన్నది రు.55 లు అయింది. ఇతర రాష్ట్రాలలో ఉన్న రైతులకు ప్రభుత్వం కొంత సహాయం చేస్తున్నది. మన రాష్ట్రంలో ఉన్న రైతులకు వారు పండించిన దానికి ధరలు తగ్గుతున్నాయి. కనుక ముఖ్యమంత్రి గారు మరొకసారి ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రి గారు మిర్చి, పసుపు వేయవద్దు అన్నారు. కమర్షియల్ క్రాప్స్ వేయమని ఒకసారి, మిర్చి, పసుపు వేయవద్దని ఒకసారి అన్నారు. ఏదైతే పంటలు ఎక్కువ పండుతాయో అవి వేయవద్దు అని అంటే రైతులకు కన్‌ఫ్యూజన్ వస్తుంది. ఆ ప్రాంతంలో భూములను బట్టి, సాంద్రతను బట్టి పంటలు పండించే అవకాశం ఉంటుంది కనుక వేయవద్దు అనే మాట బైండింగ్‌గా వెళ్ల వద్దు. ఏ పంట పండించినా వారికి ఉపయోగపడే విధంగా చేయాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే ఎమ్.ఎస్.పి మద్దతు ధరలు లేని పంటలు ఏవైతే ఉన్నాయో పూర్తిగా ప్రతి సంవత్సరం మీకు ఉన్నటువంటి భూమిలో అంతా అదే వేసుకో కుండా మీకు ఉన్నటువంటి భూమిని కొంత డివైడ్ చేసుకుని ఎమ్ఎస్‌పి ఉన్నవి కొంత, ఎమ్.ఎస్.పి లేనివి మిర్చి కానీ ఇతరత్రా కాని కొంత వేసుకుంటే ఇవన్నీ కూడా ఎమ్.ఎస్.పి ఉన్నా, లేకున్నా కొంత కవర్ అవుతాయని చెప్పారు తప్ప పూర్తిగా వేసుకోవద్దని ముఖ్యమంత్రి గారు చెప్పలేదు. దాని వల్ల రైతుకు యావరేజ్‌మీద కవర్ అవుతుంది అని చెప్పారు తప్ప దానిని వక్రీకరించి ముఖ్యమంత్రి గారు చెప్పారని చెప్పడం కరక్టు కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు టెక్నికల్‌గా చెప్పారు. నేను కాదనడం లేదు. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో చదువుకున్న రైతులు చాలా తక్కువ. నేను థైవాన్, కొరియా వెళ్లినప్పుడు చూశాను. అక్కడ ప్రభుత్వాలు ఏమి నిర్ణయం చేసినా ఈ గ్రామంలో ఇదే పండించాలి అంటే పండి స్తాయి. ఆ దేశం మొత్తం మీద డీవియేషన్ లేదు. కానీ ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో అటువంటిది లేదు. రైతు లను ఎడ్యుకేట్ చేసే ఆలోచన కూడా చేయడం లేదు. ఏ పంట ఎన్ని ఎకరాలలో పండిస్తే ఎంత పంట వస్తే ఈ దేశానికి ఈ రాష్ట్రానికి సరిపోతుంది అనేటువంటి అలోచన ఇక్కడ లేదు. ఇతర దేశాలలో ఉంది. అక్కడ అందరూ ఎడ్యుకేటెడ్ రైతులు ఉన్నారు కనుక జరుగుతోంది. ఇక్కడ పసుపు వేయవద్దు అని, వరి వేయవద్దు

అని ముఖ్యమంత్రి గారు చెబుతుంటే కాడా రైతులు వరి వేయడం మానడం లేదు. ఎందుకంటే ఆ భూమిలో వరి వేస్తే గ్యారంటీగా పంట వస్తుంది అని ఆ రైతు యొక్క నమ్మకం. కనుక ఆ విధమైన ఎడ్యుకేషన్ ఇవ్వవలసిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉందని ఈ సందర్భంగా చెబుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ:- వరి కూడా ఏదైతే మీకు బోరుబావుల క్రింద ఉన్న రెండవ పంట క్రింద రబీలో చూడమన్నారు తప్ప మొదటి పంట వేయవద్దని కూడా ఎప్పుడూ చెప్పినట్లు లేదు.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, నోట్ చేసుకుని అన్నీ తరువాత చెబితే సంతోషం. వారు చెబుతున్నారు. నేను ఏమి అడుగుతున్నానంటే ఇతర రాష్ట్రాలలో ఎమ్.ఎస్.పి ఉంది. ఈ రోజు కర్నాటక రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఏదైతే రు.2010 లు పత్తికి నిర్ణయం చేసిందో దాని మీద రు.400 ఇచ్చి అంటే రు.2400 లు క్వింటాలుకు పే చేస్తున్నారు. తెలుసుకోమని చెప్పండి. కనుక ఈ రోజు కేరళలో వరి ధాన్యం మీద రు.610 లు ఉంటే వారు రు.250 లు కలిపి రు.850 లు ఇస్తున్నారు. ఈ రోజు తమిళనాడులో రైతులందరికీ రు.6,700 కోట్లు మాఫీ చేశారు. రైతులకు ఏ రాష్ట్రం చేయడం లేదని కాదు. ఈ రోజు పశ్చిమ బెంగాల్‌లో ఎవరు కొనుక్కున్నా కానీ అక్కడ వ్యాపారస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి పోటీగా అక్కడ పండించే పంటలు కొంటున్నారు. పంజాబ్‌లో రంగు మారినా కానీ ఏ ధాన్యమైనా కానీ ప్రభుత్వం కొంటుంది. మన దగ్గర ఆ సిస్టమ్ లేకపోతే పంట పండించిన రెండు, మూడు నెలల్లో అమ్మేసుకుంటున్నారు. ఎందుకంటే అతనికి ఉన్న అప్పులు, అతనికి ఉన్న ఇబ్బందులు ఉంటాయి కనుక. దానిని దృష్టిలో పెట్టుకుని ఏ పంట ఏ సమయంలో వస్తుంది ఆ పంటలో వానికి రేటు గిట్టుబాటు అవుతుందా, లేదా లేకపోతే ప్రభుత్వం చర్య తీసుకుని ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కొనుగోలు చేయాలి. మార్క్‌ఫెడ్ ఉంది. అనేకమైన సంస్థలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి. వాటితో కొనిస్తే పోటీ తత్వంతోనైనా తప్పకుండా గిట్టుబాటు ధర వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్థులు రైతులను ముంచుతున్నారు. ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

మీరు ఆత్మహత్యల గురించి చెప్పారు. నేను ఇదివరకే చెప్పాను. పార్లమెంటులో ఒకటి చెబుతారు. ఇక్కడ ఒకటి చెబుతారు. 3920 మంది చనిపోయారని పార్లమెంటులో చెప్పారు. కానీ అది వీళ్లు ఇక్కడ ఒప్పుకోవడం లేదు. నేను ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం చేసింది అనడం లేదు. కానీ ఆత్మహత్యలు తగ్గించడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? అందరి సూచనలు తీసుకోవలసిన అవసరం ఉంది. గిట్టుబాటు ధరలు రాకపోతే ఆత్మహత్యలు పెరుగుతాయి. దయచేసి దీనిని కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

చైర్మన్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు మంత్రి గారు చెప్పారు. రు.1.50 లక్షలు ఇస్తాము అన్నారు. తరువాత ప్రధానమంత్రి గారు వచ్చి రు.50 వేలు ఇస్తాము అన్నారు. డి.ఎస్.పి., ఆర్.డి.ఓ, జె.డి అగ్రికల్చర్‌తో మీటింగ్ పెట్టమన్నాము. రాష్ట్రంలో ఒక్క మీటింగ్ అయిందా అని అడుగుతున్నాను. ఇంత వరకు ఒక్క మీటింగ్ జరగలేదు. ఆపద్బంధు క్రింద ఇస్తున్నారు రైతుల ఆత్మహత్యలకు. కానీ ఈ ముగ్గురూ కూర్చుని పరిశీలన చేసిన దాఖలాలు లేవు. 3900 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంట్‌లో చెబితే ఇక్కడ 1500 మందికే పేమెంట్ అయింది. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

మైక్రో ఇరిగేషన్ – గత ప్రభుత్వంలో చాలా ప్రతిష్ఠాత్మకంగా మైక్రో ఇరిగేషన్ తీసుకుని కుప్పం ప్రాజెక్టు కానీ, మా జిల్లాలో మహేశ్వరంలోని కానీ రైతులను ఎడ్యుకేట్ చేయడం ద్వారా రైతులకు ఏ విధంగా ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకువచ్చారో గమనించాలి. ఈ రాష్ట్రంలో కరెంటుకు ఇబ్బంది ఉన్నది, నీళ్లకు ఇబ్బంది ఉన్నది, వర్షాలుపడడం లేదు. ఉన్నటువంటి తక్కువ నీళ్లతో ఎక్కువ పంటలు వచ్చే విధానాల కొరకు ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకు వచ్చారు. గత ప్రభుత్వంలో చాలా మటుకు ఇంప్లిమెంట్ చేశాము. కాబట్టి ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి. నేను మంత్రి గారితో కూడా యూనివర్సిటీలో ఒక సందర్భంలో చెప్పాను. ముఖ్యమంత్రి గారు కూడా పులివెందుల ఏరియాలో టోటల్‌గా మైక్రో ఇరిగేషన్ పెడతాము అన్నారు. చాలా మంచి విషయం ఇది. నేను 50 ఎకరాలు వేశాను. నేను స్వంతంగా కంపెనీ నుంచి తెచ్చి వేస్తే రు.8, 10 వేలకంటే ఎక్కువ కాలేదు. అదే గవర్నమెంట్ కంపెనీలకు ఇస్తే రు.20 వేలు, 25 వేలు అవుతున్నాయి. ఈ 60 పర్సెంట్ మొత్తం వీరే తినేస్తున్నారు. ఎకరానికి రు.10 వేల కంటే ఎక్కువ కాదు. స్వంతంగా చేసుకోవాలి. ఇది రైతులకు డైరెక్టుగా సబ్సిడీ ఇవ్వమని నేను కోరుతున్నాను. అధికారులను రమ్మనండి నేను చూపిస్తాను. ఎందుకంటే రైతులు డైరెక్టుగా వేసుకుంటే నాణ్యమైనది వేసుకుంటారు. కంపెనీల మీద ఆధారపడరు. మీరు ఇచ్చిన కోటా కూడా కంపెనీస్ ఫుల్‌ఫిల్ చేయడం లేదు. ఇన్ని లక్షల ఎకరాలు చేయాలని చెప్పి మీరు కోటా ఫిక్స్ చేశారు. 50 శాతం కూడా జరగడం లేదు. దయచేసి మీరు ఆలోచన చేయండి. మొన్న మంత్రి గారిని అడిగినప్పుడు వారు ఇందులో ఏమైనా మిస్‌యూజ్ అవుతుందేమో అన్నారు. రైతు తింటే తింటాడు. రైతు మిస్‌యూజ్ చేస్తే ఏమి తప్పు ఉన్నది? ఈ రోజు కంపెనీ వారు, అధికారులు 50 శాతం రేట్లు ఎక్కువ వేసుకుని తింటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 90 శాతం ఇస్తాము అన్నారు.
మ.12.30

90 శాతం నుంచి ఇప్పుడు 60 శాతం చేశారు. 60 చేసినా సరే, కాని 30 శాతం రేట్లు పెంచారు. 30 శాతం పెంచిన తర్వాత ఈ డ్రిప్ ఇరిగేషన్‌కి ఎంత ఇబ్బంది అవుతోంది? అందుకే ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రైతులు డైరెక్టుగా వేసుకుంటారు. వారికి అవకాశం ఇవ్వండి. కంపెనీలను మధ్య పెట్టకండి. ఆ కంపెనీ వాళ్లు చేయడం లేదు. వారికిష్టం ఉన్నపుడు చేస్తున్నారు. నాకు ఒక సంవత్సరం పట్టింది. వారు చేయకపోతే నేనే డైరెక్టుగా కంపెనీకి వెళ్లి తీసుకుంటే నాకు రూ.10 వేలతో అయిపోయింది. రాబోయే కాలంలో కరెంటు షార్టేజి ఉంటుంది. నీళ్లకి ఇబ్బంది ఉంటుంది. తక్కువ నీళ్లతో ఎక్కువ పంటలు పండించే విధానాలతో ఇతర దేశాలలో కూడా డ్రిప్ ఇరిగేషన్ , స్ప్రింక్లర్‌లతో పండిస్తున్నారు. మన వద్ద 100 శాతం అది రాకపోతే రైతులకు ఇబ్బందులు కలుగుతాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

ఈ రోజు ముఖ్యమంత్రి గారు 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెపితే 60 శాతానికి వచ్చింది. దానిని 90 శాతం చెయ్యాలని కోరుతున్నాను. రైతులకు ఎంత చేసినా తక్కువే. ప్రపంచంలో మన పాపులేషన్ రెండవ స్థానంలో ఉన్నాం. అందరికీ తిండి కావాలి. అందుకు అధిక ఉత్పత్తి కావాలి. అధ్యక్షా, మనకు భూమి పెరగదు. అందువల్ల ఉత్పత్తిని పెంచుకోవాలి. ఆ విధంగా ఉత్పత్తిని పెంచుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయి. మనకున్న వనరులను ఉపయోగించుకుని, దీనిని 90 శాతానికి మార్చాలని కోరుతున్నాను. వారి మానిఫెస్టోలో ఉంది. దానిలో చెప్పిన ప్రకారం 90 శాతం చేసి, రైతులు స్వయంగా వేసుకునేలా చేయాలి.

పంట పండించేక కొన్ని వేల కోట్ల రూపాయలు రైతులకు నష్టం కలుగుతోంది. రాష్ట్రంలో దాదాపు రూ.16 వేల కోట్లు లేక 17 వేల కోట్లు వరకు ఇన్‌కమ్ రైతులు పెంచుతున్నారు. వారికి ఈ కారణాల వల్ల అనేక

ఇబ్బందులు ఉన్నాయి. వాటిని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఫ్లడ్సు వచ్చినపుడు దాదాపు రూ.1600 కోట్లు నష్టం వచ్చింది. కేంద్ర ప్రభుత్వాన్ని రూ.1600 కోట్లు అడిగితే వారు రూ.1100 కోట్లు ఇచ్చారు. రైతులకు నష్టపరిహారం ఇచ్చేటప్పుడు ఉదారంగా ఉండాలి. రైతులకు నష్టం వస్తే, మళ్లీ సంవత్సరం తర్వాత గాని పంటలు రావు. అతడికి నెలకు వచ్చే జీతం కాదు. ఒకసారి నష్టం వస్తే మళ్లీ సంవత్సరం వరకూ నష్టపోతాడు. అందుకనే రైతులు అప్పులపాలవుతున్నారు. బాధ పడుతున్నారు.

ఈ రాష్ట్రంలో ఉండే రైతులకు అనుగుణంగా పాల ఉత్పత్తి, గొర్రెల పెంపకం ఉంది. పాడి పరిశ్రమ గాని, గొర్రెలు గాని, పౌల్ట్రీ గాని అన్నిటికీ వ్యవసాయం అనుబంధమైన విషయం. వ్యవసాయదారుడు స్వంతంగా చేయగలుగుతాడు. అందుకే మనం అగ్రగామిగా ఉన్నాం. భారతదేశంలోనే ఈ రాష్ట్రంలోనివి నెంబర్ వన్‌గా ఉన్నాము. కాని దీనికి సరైన ప్రోత్సాహం లేదు. రాష్ట్రంలో 11 లక్షలు, 12 లక్షల గొర్రెలు చనిపోయాయి. ఒక్కరికి కూడా బీమా రాలేదు. ప్రభుత్వం బీమా పథకాన్ని పెట్టండి. నిబంధనలు సడలించకపోతే రైతులకు నష్టం వస్తుంది. అది చేయకపోతే రైతుకు నష్టం వస్తుంది. అందువల్ల సవరించాలని కోరుతున్నాను. ఈ రోజు పాల ఉత్పత్తి ఉంది. దేశంలోనే 25 శాతం పాల ఉత్పత్తి తగ్గిపోయింది. దాదాపు 30 నుంచి 40 సంవత్సరాల నుంచి, నాకు తెలివి వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను, పాల ఉత్పత్తి మన రాష్ట్రంలో ఎప్పుడూ తగ్గలేదు. ఈ సంవత్సరం వినియోగం కంటే 25 శాతం తగ్గిపోయాయి. దీనికి ప్రభుత్వం కూడా ఆలోచన చేసి, ఏ విధంగా చేస్తే పాలు ఉత్పత్తి పెరుగుతుందో చూడాలి. ఈ రోజు మనకు అవసరమైన పాలు ఉత్పత్తి కావడం లేదు.

ఛైర్మన్ : హరీశ్వరరెడ్డి గారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి : అధ్యక్షా, మేఘ మథనం. మంత్రి గారు సభలో లేరు. రూ.52 కోట్లు ప్రతిష్టాత్మకంగా ఖర్చు పెట్టారు గాని, 52 చినుకులు కూడా పడలేదు. దీనిని అందరూ గమనించాలి. ఇది అట్టర్ ఫ్లాప్‌గా ఫెయిల్ అయింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలి. రైతులకు కాస్త అయినా వర్షం పడితే బాగుంటుంది. మన వద్ద మిలటరీ వారి వద్ద అన్ని రకాలైన పరికరాలు ఉంటాయి. వారితో చేయించాలి. ప్రభుత్వం ఆలోచించాలి. ఎయిర్‌ఫోర్సు అథారిటీతో చేయిస్తే, వారి వద్ద విమానాలు ఉంటాయి. చేయగలుగుతారు. ప్రైవేటు సంస్థలకు ఇస్తే వారు ఏం చేస్తారు? సమీక్ష చేసి, ఎందుకిలా జరిగిందో ఆలోచించాలి.

ముఖ్యమంత్రి గారు చెప్పారు, కరెంటు విషయంలో కెపాసిటర్సు పెట్టుకోమని, ఇంకా కరెంటు ఇబ్బంది ఉందని. ఇబ్బంది ఉందని, ఏ విధంగా ఉచిత కరెంటును తీసివేయాలా అని చేసే ఆలోచన మంచిది కాదు. ఒక మాట చెప్పారు. వరి వేయవద్దు, కెపాసిట ర్సు పెట్టుకోవాలని. ప్రభుత్వ పరంగా కెపాసిటర్సు పెట్టి వసూలు చేయండి. వద్దనడం లేదు. కరెంటు డిపార్టుమెంటు హెల్దీగా ఉండాలి. ఎప్పుడూ రైతులు క్షేమంగా ఉండాలి. బజార్లో నాణ్యం లేని కెపాసిటర్సు దొరుకుతున్నాయి. మా వద్ద డ్వాక్రా సంఘాల వద్ద కొనిపిస్తే, అవన్నీ కాలిపోయాయి. ఒక్కటీ పని చేయలేదు. నేను అడుగుతున్నాను. ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకుని, ఐఎస్ఐ కెపాసిట ర్సు ఉంటే రైతులకు ఫిక్సు చేయండి. ఫిక్సు చేసి, వారి వద్ద వసూలు చేయండి. కడతారు. రైతులు నాణ్యమైన కరెంటు కావాలని కోరుకుంటున్నారు.

ముఖ్యమంత్రి గారు తమ మంత్రులను కంట్రోలు చేయాలి. మంత్రులు కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారిని ఇబ్బంది పెట్టవద్దు. ముఖ్యమంత్రి గారే వారికి గట్టిగా చెప్పాలి. బిర్యానీ తిని, తాగుడు బంద్ చేయద్దు అంటూ మాట్లాడితే, ఇవి మినిస్టర్లు మాట్లాడే మాటలా? వరి వేస్తే తల్లి .... ఇవన్నీ రైతుల సెంటిమెంట్లు. ముఖ్యంగా ప్రభుత్వంలో ఉన్న వాళ్లు అనకూడదు. మంచి పద్ధతి కాదు.

ముఖ్యమంత్రి గారు ఒక మంచి సూచన చేశారు. నేను కూడా చాలా సంతోషించాను. 80 శాతం రైతులకు ఐఎస్ఐ మోటార్లు ఇస్తామన్నారు. దానిని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. ఏ విధంగా ఇస్తారు? రైతులందరూ సంతోషపడ్డారు మొదట్లో. కాని ఇప్పుడు ఆ మాట ఎక్కడికి పోయింది? నాణ్యమైన మోటార్లు ఇస్తే రైతులకు మంచిగా ఉంటుంది. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఇండస్ట్రీస్ వాళ్లు అప్పులు తీసుకున్నారు. ఈ రోజు రైతుకు ఒక మోటరు ఇస్తే ఏమిటి?

ఛైర్మన్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి: నేనడిగేది, ఎస్ఇజడ్‌ల విషయంలో గౌరవ సోనియా గాంధీ గారు అన్నారు – వ్యవసాయం చేసే భూములను తీసుకోవద్దన్నారు. కాని మన రాష్ట్రంలో తీసుకుంటున్నారు. ఎస్ఇజడ్‌లను పెట్టవద్దని నేను అనడం లేదు. అగ్రికల్చర్‌కు ఉపయోగం లేని భూములలో పెట్టండి. రాష్ట్రంలో ఇలాంటివి చాలా ఉన్నాయి. వాటిని లెవెల్ చేసి ఎస్ఇజడ్‌లకు ఇవ్వండి. భూమి పెరగడం లేదు. మనుషులు పెరుగుతున్నారు. ఎస్ఇజడ్‌ల పేరు మీద రైతులను ఇబ్బంది పెడితే రాబోయే కాలంలో ప్రొడక్షన్ తగ్గిపోతుంది. మీకు తెలుసు, గత 15 –20 ఏళ్ల నుంచి మన వద్ద పండించిన పంట మనకు సరిపోయేది. కాని ఇంత టెక్నాలజీ పెరిగి, ప్రాజెక్టులు వచ్చినా ఈ రోజు గోధుమలను బయట నుంచి తెప్పిస్తున్నారు. ఆ దుర్గతి పట్టింది. ఈ రోజు ప్రొడక్షన్ తగ్గిపోతోంది. దానిని పెంచడానికి ఆలోచన చేయాలి. ఎక్స్‌పోర్టుకు అవకాశాలు ఉన్నాయి. ఆలోచించండి.

వడ్డీ మాఫీ. చిదంబరం గారు మేము ఇవ్వలేము అన్నారు. డైరెక్టుగా వారు చెప్పారు. రీషెడ్యూలుకు వడ్డీ మాఫీ లేదన్నారు. ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ రైతులను దృష్టిలో ఉంచుకుని రూ. 1600 కోట్లు వడ్డీ మాఫీ చేయాలని కోరుతున్నాను. దీనివల్ల లక్షలాది రైతులు లాభ పడతారు. కాబట్టి శ్రద్ధ తీసుకుని చేయాలని కోరుతున్నాను. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. హరితాంధ్ర ప్రదేశ్‌గా చేయడానికి బోర్డులు పెట్టడం కాదు. పని చేయడం కూడా ముఖ్యం .

రైతుల ఆత్మహత్యలు తగ్గించాలంటే వారికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.
మ . 12 . 40

వైద్యనాథన్ కమిటీ ఏదైతే సిఫారసు చేశారో, జయతి ఘోష్ కమిటీ ఏదైతే సిఫారసు చేశారో దానికి కొరకు స్పెషల్‌గా ఒక కమిటీ వేయాలని కోరుతున్నాను . దీనిపై కూడా కొంత ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది . మ్యాక్స్ చట్టంతో కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ ద్వారా పాల సంఘాలు స్వయం నిర్ణయాధికారం, వాళ్లే రేటు ఫిక్స్ చేసుకోడానికి గానీ అవకాశం ఉంది . ఈ మ్యాక్స్ చట్టాన్ని సోనియాగాంధీగారు కూడా అప్రిషియేట్ చేశారు . ఇతర పార్టీలను దృష్టిలో పెట్టుకుని చేశారో ఎందుకు

చేశారో నాకు అర్థం కావడంలేదు కానీ ఈ యాక్ట్ తెచ్చారు . ఏ పార్టీ గెలిచినా, ఈ రోజు పాల ఉత్పత్తిలో అన్ని సంఘాలు కూడా నల్గొండ, రంగారెడ్డి అది నడవదు అనుకున్నాను . కరీంనగర్, నిజామాబాద్ అన్ని ప్రాఫిట్‌లో నడుస్తున్నాయి . గవర్నమెంట్ మీద ఒక్క రూపాయి కూడా భారం పడడంలేదు . రైతులే రేటు ఫిక్స్ చేసుకుంటున్నారు . స్వయం ప్రతిపత్తి వచ్చింది . దీనికి ప్రభుత్వం జోక్యం చేసుకుని, మ్యాక్స్ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయాలి . నేను కోపరేటివ్ మినిస్టరుగా పనిచేశాను . ఆ సొసైటీలతో ఎక్కువ అనుబంధం ఉంది . సింగిల్ విండో సిస్టం సరళీకృతం చేయాలి . దీనిని దృష్టిలో పెట్టుకుని గవర్నమెంట్ నిర్ణయం చేయాలి . ఎరువుల సబ్సిడీకి సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పాలి . మనం రు . 8 వేలు, రు . 10 వేల కోట్లు నేరుగా కంపెనీలకు ఇస్తున్నాము . దీనివలన రైతులకు లాభం జరగడంలేదు . అలా కాకుండా ఫెర్టిలైజర్ కొనే రైతుకే ఆ సబ్సిడీవచ్చే విధంగా కేంద్రప్రభుత్వంలో నిర్ణయం తీసుకోవాలి . మరి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చెబితే కాదని అనలేరు . కాబట్టి రైతులకు డైరెక్ట్‌గా లాభం కలిగేవిధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను . డ్రిప్ సబ్సిడీ నేరుగా రైతులకు 3 శాతం ఇం టరెస్ట్‌కు మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏదైతే పెట్టారో దానిని ఖచ్చితంగా అమలుచేసి తీరాలి . రాష్ట్రంలో రైతులకు పరపతి ఇబ్బందులు కాకుండా వాతావరణంలో కూడా మార్పులు వస్తునాయి . వీటిని దృష్టిలో పెట్టుకుని 3 శాతం ఇస్తే వారు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అవకాశం ఉంటుంది . కరంటు 9 గంటలు ఇవ్వాలి . 12 గంటలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత 7 గంటలు రాత్రి పగలు రెండుసార్లు ఇస్తున్నారు . మీ గుండెమీద చేయి వేసుకుని చెప్పండి, మూడు గంటలలో ఏ పొలం పారుతుంది ? 9 గంటలు ఇదివరకు ఇస్తే ఒక్కరోజు కూడా ఇబ్బంది కలుగలేదు . ఈరోజు నాణ్యమైన కరంటు ఇవ్వలేకపోతున్నారు . కాబట్టి 9 గంటలు ఇవ్వాలని కోరుతున్నాను ఎంఎస్‌బి ఏదైతే రేట్లు తగ్గుతున్నాయో ఆ టైంలో నిధిని ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే , ఇతర రాష్ట్రాలలో ఇచ్చినట్లుగా ఇవ్వండి . మీరు ఇవ్వకపోతే రైతులు అప్పులలో కూరుకుపోతారు . రాష్ట్రంలో రైతులు పైకిరారు . ఈరోజు వ్యవసాయం అంటేనే వెనుకబడే పరిస్థితి ఉంది . వెనుక మా చిన్నప్పుడు చెప్పేవారు . ఉత్తమ్ ఖేతీ, మధ్యమ్ వ్యాపారి, కనిష్ట్ చాకిరీ అన్నారు . నౌఖరీ చేసేవాడిని అప్పుడు ఉన్న మహానుభావులు చివరకు పెట్టారు . ఇప్పుడు కనిష్ట్ ఖేతీ ఐపోయింది . నౌఖరీ నెంబర్ వన్ ఐపోయింది . కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని వారు మ్యా నిఫెస్టోలో పెట్టినవన్నీ తీసుకుని రావాలి . రైతులకు ఈ వ్యవసాయ బడ్జెట్ సరిపోదు . పోయిన సంవత్సరం 4 శాతం పెట్టి, ఈ సంవత్సరం 3 శాతం మాత్రమే పెట్టారు . బడ్జెట్ తగ్గిస్తున్నారు . రైతులకు సబ్సిడీ పెంచాల్సిన అవసరం ఉంది . ఇది దృష్టిలో పెట్టుకోవాలని ఈ సందర్భంగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పై . వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి) : అధ్యక్షా, ఈ రోజు వ్యవసాయ, సహకారం, అలాగే పశు సంవర్థక శాఖ, సివిల్ సప్లయిస్ డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను . గత 15 సంవత్సరాల నుండి వ్యవసాయం దాదాపు నిర్లిప్తం కాబడి ఈ పరిస్థితి రాను రాను ఆత్మహత్యలకు కంటిన్యూగా దారితీసే పరిస్థితి ఇంకా మనం అబ్జర్వ్ చేస్తున్నాము . కానీ ఈ రోజు వ్యవసాయం కోసం ప్రత్యేకంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రణాళికలో దాదాపు రు . 788 కోట్లు, ప్రణాళికేతం బడ్జెట్ రు . 380 కోట్లు మొత్తం రు . 1109 కోట్లు ఈ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా వ్యవసాయాభివృద్ధి కొరకు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . గత 15 సంవత్సరాల నుండి వ్యవసాయం నిర్యక్ష్యం చేయబడి దాదాపు 20 సంవత్సరాలనుండి వ్యవసాయ వార్షిక పురోభివృద్ధిని

పరిశీలించినట్లయితే 7వ పంచవర్ష ప్రణాళిక నుండి అంటే 1985 నుండి 1990 లో మన వృద్ధి రేటు దాదాపు 4 . 49 శాతం ఉంది . 8వ పంచవర్ష ప్రరణాళికలో అంటే 1992 నుండి 1997 వరకు 3 . 84, 9వ పంచవర్ష ప్రణాళికలో 3 . 07 , ఈ 10వ పంచవర్ష ప్రణాళికలో 2 . 18 ఉంట, మనం 20 సంవత్సరా నుండి పరిశీలించితే ఈ రోజు వ్యవసాయం వృద్ధి రేటు రోజు రోజుకు తగ్గుతున్న విషయం గమనించాలి . అంటే గత రెండు సంవత్సరాల నుండి వ్యవసాయం పట్ల అన్ని ప్రభుత్వాలు కూడా నిర్లక్ష్యం చేసిన విషయం గమనించి డా . వైఎస్ రాజశేఖర రెడ్డిగారు పాదయాత్రల ద్వారా అలాగే గత 10 సంవత్సరాలో జరిగిన రైతుల ఆత్మహత్యలను దష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం వచ్చినవెంటనే మొట్టమొదట రైతులకు ఏ రకంగా మేలు చేయాలి అని ఆలోచన చేసి ఉచితకరంటు ద్వారా రు 1200 కోట్లు పాత బకాయిలు రద్దుచేసి గత మూడు సంవత్సరాల నుండి ఉచిత కరంటు ఇస్తూ, రైతులకు బోరుబావుల క్రింద, కాలువల క్రింద పారుతున్న నీటిని అందజేయడానికి దీనిద్వారా పేదరైతులకు వెసులుబాటు కలుగుజేసిన విషయం మనమందరం అర్థం చేసుకోవాలి . ఉచితల కరంటు ఒక్కటే కాకుండా వ్యవసాయానికి ముఖ్యాధారమైన నీరు సక్రమంగా వ్యవసాయ భూములకు అంది, వాటిని సద్వినియోగుం చేసుకోగలిగితే వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందనే విషయం మందరికీ తెలుసు . కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వం జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు రు . 60 వేల కోట్లు పైన వెచ్చించి, మన జలవనరులు సముద్రం పాలవుతున్న విషయం మనం గమనిస్తున్నాము . కొన్ని వందల కోట్ల టిఎంసిలు సముద్రంపాలవుతుంటే, వృధాగా పోతున్న ప్రతిచుక్క నీటిని రాష్ట్రానికి, ప్రత్యేకంగా రైతులకు అందించి బీడుభూములు సాగుకు అందించగలిగితే గ్రామీణ ప్రాంతాలలో రైతువ్యవస్థ సక్రమంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఉచిత కరంటు మాత్రమే కాకుండా, నీటి ని అందించే ప్రయత్నంతో ఈ ప్రాజెక్టులు ప్రారంభించిన విషయాన్ని రాష్ట్రప్రజలు అర్థం చేసుకుని మన ప్రభుత్వాన్ని అభినందించిన విషయం మనం చూస్తున్నాము . జలయజ్ఞం ఒకటే కాకుండా ,భారీ ప్రాజెక్టులు తీసుకోవడం ఒకటే కాకుండా , ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్పులతో ఆత్మహత్యలకు గురౌతున్న రైతులను కాపాడడానికి ప్రత్యేకంగా రెండు సంవత్సరాల మారిటోరియం ప్రకటించిన విషయం మనం గుర్తుపెట్టుకోవాలి . ఆ విధంగా మారిటోరియం ప్రకటించకపోతే ప్రైవేటు అప్పులతో రైతు వ్యవస్థ ఎంత దీనావస్థలో ఉండేదో మనం అర్థం చేసుకోవాలి . మారిటోరియం ప్రకటించకముందు తరువాత రైతులు ఎరువుల షాపులోనే వ్యాపారి వద్ద అప్పులు తీసుకుని, రైతులకు అవసరం ఉన్నవీ, లేనివీ మార్జిన్ ఎక్కువగా ఉండే పెస్టిసైడ్స్‌ను కావలసిన దానికంటే బలవంతంగా అధికంగా ఇచ్చి, పంట పండించిన తరువాత ఆ ధాన్యాన్ని తీసుకుని ఎరువుల వ్యాపారి తన అప్పుకోసం సరిపెట్టుకోవడం జరిగేది .

మ.12.50

అంటే అధికంగా పురుగుమందులు వాడడం వల్ల కాని, అధిక రేట్లకు పురుగు మందులు కొనడం వల్ల కాని, రైతు తాను పండించిన పంట మొత్తం పురుగు మందుల షాపులకు అప్పగించడం వల్లనూ, ఇంకా వ్యవసాయానికి సంబంధించిన కూలీ ఖర్చులు, మిల్లు ఖర్చులు, మొదలైన ఇతర ఖర్చుల వల్ల రైతు అప్పుల పాలై, ఆత్మహత్యల వైపు పయనిస్తున్న ఈ దశలో మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుతం ముందుకు వచ్చి మారటోరియం ప్రకటించి రైతులను ఆదుకున్న విషయాన్ని ప్రజలు అందరూ ఎంతో సంతోషంతో చెప్పుకుంటున్న విషయాన్ని మనమందరం గమనించాలి.

మారటోరియంను ప్రకటించి, రైతుకు ప్రైవేటు వ్యాపారుల దగ్గర అప్పు తీసుకునే పరిస్థితిని దూరం చేయడమే కాకుండా రుణాల రీ షెడ్యూల్‌ను ప్రకటించి గతంలో ఎన్నడూ లేని విధంగా కోపరేటివ్ చట్టం ద్వారా రైతులకు రుణాలను మన రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంగతిని గమనించాలని ఈ సభలో వున్న సభ్యులనందరినీ తమరి ద్వారా కోరుతున్నాను.

మరొక విషయం ఏమిటంటే, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకూ, రైతులకు ఇచ్చిన రుణాలు దాదాపుగా రు.9000 కోట్లు వున్నాయి. కాని ఈ రోజున, ఈ 3 సంవత్సరాల నుంచీ ఇచ్చిన రుణాలు, ప్లస్ రాబోయే సంవత్సరంతో కలుపుకుంటే, దాదాపుగా రు.24000 కోట్ల మేరకు రుణాలను అందించే ప్రయత్నం చేస్తున్నదంటే, ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత శ్రద్ధ వుందో, రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడానికి ఎంత శ్రద్ధ వహిస్తోందో అర్థం చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

గత 8 సంవత్సరాల కాలంలో రైతులకు ఇవ్వబడిన రుణాల అంశాన్ని గురించి ఒకసారి ఆలోచించినట్లయితే, 1996-97 సంవత్సరంలో దాదాపుగా రు.3286 కోట్ల మేరకు రైతులకు రుణాలను అందించగా, తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సంవత్సరానికి రు.9,019 కోట్ల మేరకు రుణాలను బ్యాంకుల ద్వారా రైతులకు అందించడం జరిగింది. కాని ఈ 3 సంవత్సరాలలోనూ, మరియు రాబోయే సంవత్సరానికీ కలిపి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణాలు రు.9000 కోట్ల నుంచి, రు.24000 కోట్ల వరకూ వరకూ ఇవ్వడం జరుగుతోంది.

మనకందరికీ తెలుసు, గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం 2 రూపాయల, 3 రూపాయల, వడ్డీపై ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల నుంచి రుణాలను తీసుకుని, పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, పండించిన ఉత్పత్తులకు మార్కెట్ లభించక, గిట్టుబాటు ధరలు లభ్యం కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంగతి అందరికీ తెలుసు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి మారటోరియం ప్రకటించడమే కాకుండా బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణాలను ఇప్పించడం వల్ల రైతులకు సుమారుగా 0.50 పైసల వడ్డీలకే రుణాలు లభించి, వ్యవసాయంపై వారు పెట్టుకునే పెట్టుబడులు తగ్గుతున్న విషయాలను కూడా గమనించవలసిందిగా కోరుతున్నాను. ఒక్క రైతులే కాకుండా గతంలో బ్యాంకుల ద్వారా రుణం పొందని ఇతర వర్గాల వారు కూడా దాదాపు 19 లక్షల మంది రుణాలను పొందడం జరిగింది. సొంతంగా భూములను కలిగి వున్న రైతులకే కాకుండా కౌలుదారీ రైతులకు కూడా గత సంవత్సరం సుమారుగా రు.300 కోట్ల మేరకు రుణాలను అందజేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. గ్రామీణ రంగంలో వుండే రైతులకు మేలు చేయాలనే సత్సంకల్పంతో ఇటువంటి పథకాలను ప్రవేశపెడుతున్న డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో పని చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదే విధంగా విత్తనాలపై కూడా సబ్సిడీని మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం కంటే కూడా ఎక్కువగా ఈ ప్రభుత్వం సుమారు రు.150 కోట్ల మేరకు విత్తనాలపై సబ్సిడీని ఇవ్వడం జరిగింది. రాబోయే కాలంలో దాదాపుగా రు.450 కోట్లకు పైగానే విత్తనాలపై సబ్సిడీని ఇవ్వాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం. అంటే బాంకుల ద్వారా రుణాలను రీషెడ్యూలు చెయ్యడమే కాకుండా, 50 లక్షల క్వింటాళ్ల కల్తీ లేని విత్తనాలను సబ్సిడీపై

ఇవ్వడం వల్ల రైతులు వేసుకున్న పంటలకు దిగుబడులు పెరుగుతున్న విషయం మనం చూస్తున్నాము. కేవలం వరి విత్తనాలే కాకుండా అన్ని రకాల విత్తనాలకూ కూడా సబ్సిడీని ఇస్తున్న విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి.

అట్లాగే సుమారు రు.14 కోట్ల వ్యయంతో వర్మి కంపోస్ట్ యూనిట్లను స్థాపించడం జరిగింది. వర్మి కంపోస్టును వినియోగించడం వల్ల రైతులు వాడే ఫెర్టిలైజర్ల వినియోగం తగ్గి పెట్టుబడి వ్యయం కూడా ఆ మేరకు తగ్గింది. అందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం సరియైన విత్తనాల సబ్సిడీని ఇవ్వడం ద్వారా, తక్కువ వడ్డీలకే ఋణాలను ఇవ్వడం ద్వారా, క్రిమి సంహారక మందుల వాడకాన్ని తగ్గించడం ద్వారా, రైతుకు అన్ని విధాలా మేలు చేస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15 జిల్లాలలో మనకు సుమారుగా రు.850 కోట్లకు పైగా ఒక ప్యాకేజ్ ప్రకటించడం జరిగింది. అంటే, ఆ విధమైన ప్యాకేజ్‌ను ప్రకటించడం ద్వారా మన రాష్ట్ర వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ఎంత మేరకు సహాయం చేయగలదో అంత మేరకూ చేస్తూ వారికి ఊరట కలిగిస్తున్నది.

అట్లాగే వ్యవసాయానికి సంబంధించిన ఎక్విప్‌మెంట్‌ను కూడా ప్రభుత్వం సబ్సిడి మీద ఇవ్వడం జరుగుతోంది. ఇందాక గౌరవ సభ్యులు హరీశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ అన్నారు, ప్రభుత్వం సప్లయ్ చేస్తున్న ఎక్విప్‌మెంట్ కాస్ట్ కంటే, రైతు నేరుగా మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న ఎక్విప్‌మెంట్ కాస్ట్ తక్కువగా వుంటున్నదని. నేను గుంటూరు జిల్లాలో జరుగుతున్న విషయాలను చెబుతున్నాను. తైవాన్ స్ప్రేయర్ కాస్ట్ రు.18500 వుంటే, ప్రభుత్వం రు.6000 సబ్సిడీ ఇచ్చి, దానిని రు.12500 లకే రైతులకు సప్లయ్ చేయడం జరుగుతోంది. గత ప్రభుత్వం దాదాపుగా 47000 మందికి సబ్సిడీ మీద వ్యవసాయ పరికరాలను సరఫరా చేస్తే, ఈ ప్రభుత్వం ఇప్పటికి సుమారుగా 93000 మంది రైతులకు అందజేయడం జరిగింది. ఆ విధంగా రైతాంగానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవసరాలనూ తీరుస్తూ, వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నందుకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

కల్తీ లేని విత్తనాలను ఇవ్వడం ద్వారాను, వర్మీ కంపోస్ట్‌ను సరఫరా చేయడం ద్వారాను, పొలంబాట కార్యక్రమం పెట్టి విజ్ఞానాన్ని అందించడం వల్లనూ, రైతులలో పెస్టిసైడ్ వాడకం తగ్గిపోయింది. 2001-02 సంవత్సరంలో 3850 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్ వాడకం వుండగా, 2006-07 సంవత్సరం వచ్చేసరికి అది 1187 మెట్రిక్ టన్నుల వాడకానికి వచ్చింది. అంటే గత కాలంలో కంటే ఇప్పుడు 300 శాతం పెస్టిసైడ్స్ వాడకం తగ్గింది. రైతుకు ఆ మేరకు పెట్టుబడి తగ్గిపోయింది. అందువల్ల రైతుల యొక్క అవసరాలను తీర్చడానికి ఈ ప్రభుత్వం ఎంతగా ప్రయత్నిస్తున్నదో ప్రతి ఒక్కరం అర్థం చేసుకోవాలి.

పోయిన వారంలో రైతు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేదనే విషయం ఇక్కడ చర్చకు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, మరీ ముఖ్యంగా గత సంవత్సరంలో బి.టి. విత్తనాల రేట్లను తగ్గించిన విషయం మనం చూస్తున్నాము. సుమారు 400 గ్రాముల బరువుండే విత్తనాల ప్యాకెట్ ఒక ఎకరానికి వాడుకోవచ్చు. గతంలో ఒక విత్తనాల ప్యాకెట్ ధర సుమారుగా రు.1850 వుండగా ఆ రోజున రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు.2350 ఖర్చు చేయించడం జరిగింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రు.1850/- వున్న విత్తనాల ప్యాకెట్‌ను రు.650 లకు తగ్గించడం వల్ల, ప్యాకెట్‌లో 500 గ్రాముల విత్తనాలు వుండడం వల్ల రైతుకు రు.920 మాత్రమే ఎకరానికి విత్తనాలపై ఖర్చవడం జరుగుతోంది.
మ. 100

అంటే దాదాపు విత్తనాల విషయంలో రు. 1800 మనకు తగ్గింది అధ్యక్షా. అంటే పత్తి విత్తనాల రేటు తగ్గడమే కాకుండా పత్తి పంటకయ్యే పెట్టుబడి విషయంలో కూడా కొంత పెట్టుబడి తగ్గింది. ఈ సంవత్సరం పత్తికి గిట్టుబాటు ధర లేదని పదేపదే అంటున్నారు. పత్తికి గిట్టుబాటు ధర అంటే ఏమిటో నాకు అర్థం కావడం లేదు. రైతు పెట్టిన పెట్టుబడికి రాబడికి వ్యత్యాసం వుంది, రాబడి తక్కువగా వుంటే గిట్టుబాటు ధర లేదని అనుకోవాలి. పత్తికి సంబంధించిన పెట్టుబడి వివరాలను నేను డిటెయిల్డ్‌గా చెబుతాను. ప్రత్తి పండించే భూమికి కౌలు రు. 6000, పురుగుమందులకు రు. 2000, విత్తనాలకు రు. 900, అలాగే మార్కెట్‌లో తీసుకువస్తే రు. 1800, కూలి రు. 3000 .అంటే మొత్తం ఎకరానికి రు. 13,600 దాకా ఖర్చవుతుంది. గతంలో బిటి విత్తనాలు రాకముందు పురుగుమందులకు రు. 7 వేల దాకా ఖర్చయ్యేది. ఈనాడు ఈ బిటి విత్తనాలు రావడం వల్ల పురుగుమందులకు రు. 2000 ఖర్చవుతోంది. గతంలో ఎకరానికి రు. 18,400 ఖర్చు కాగా నేడు రు. 13600 దాకా ఖర్చవుతోంది. మనకు ఎకరానికి రు. 28,400 ఆదాయం వస్తోంది. గత సంవత్సరంతో కంపేర్ చేస్తే రు. 11,800 డిఫరెన్స్ వస్తోంది. మా ప్రాంత రైతుల నుండి సేకరిరిచన వివరాలు యివి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైతుకు ఎకరానికి రు. 12 వేలు అదనంగా ఆదాయం వస్తూ వుంటే , రైతులకు గిట్టుబాటు ధర లేదని వీరు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ మాట విని రైతులు నవ్వుతున్నారు. ఇదివరకెన్నడూ ఈరేటు లేదు. ఈ ప్రభుత్వంలో, ఈ సంవత్సరం పెట్టుబడి తగ్గి, ఆదాయం పెరగడం జరిగింది. గతంలో ఎప్పుడూ ఈ రాష్ట్రంలో యిటువంటి పరిస్థితిని రైతులు చూడలేదు . ఈ సంవత్సరం బిటి పత్తి విత్తనాలు వేసి, కల్తీ లేని పురుగుమందులు చల్లడం వల్ల రైతు పెట్టుబడికి రాబడికి వున్న వ్యత్యాసంలో లబ్ది పొందుతున్నాడు. పత్తి మీద ప్రత్యేకంగా పోయిన వారం అంతా చర్చ జరిగింది. గౌరవసభ్యులు హరీశ్వరరెడ్డి మాట్లాడుతూ 12 శాతం సర్వీస్ ట్యాక్స్ వేయడం వల్ల క్వింటాల్‌కి రు. 200 ట్యాక్స్ పడుతోందని అన్నారు. రు. 200 ట్యాక్స్ రైతుకు రాదు. అంటే వాస్తవంగా వ్యాపారస్థుల దగ్గర సిసిఐ దగ్గర ట్యాక్స్ కలెక్ట్ చేస్తారు. ట్యాక్స్‌తో సంబంధం లేకుండా రైతుకు ఎంత ఎమవుంట్ వస్తుందనేది కంపేర్ చేస్తే రు. 12000 వరకు ఆదాయం వస్తోంది. పత్తికి గిట్టుబాటు ధర లేదని చెప్పడం సిగ్గుచేటుగా రైతులు ఫీల్ అవుతున్నారు. రైతులకు వ్యవసాయపరంగా ఏమేరకు సహకరించాలో ఆమేరకు ప్రభుత్వం సహకరిస్తుంది. ఒక్క గుంటూరు జిల్లాను తీసుకుంటే 1 లక్షా 32 వేల ఎకరాల్లో పత్తి పంట వేశారు. నేను చెప్పిన డిఫరెన్స్ ప్రకారం రు. 490 కోట్ల ప్రయోజనం గుంటూరు జిల్లా రైతులు పొందారు. గత సంవత్సరం కంటే ఈ ఒక్క సంవత్సరం బిటి విత్తనాల ధర తగ్గడంవల్ల , మంచి పురుగు మందులు సరఫరా కావడం వల్ల దాదాపు రు. 520 కోట్లకు పైగా గుంటూరు జిల్లా రైతులు పొందగలిగారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం పట్ల తీసుకున్న ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు.

గతంలో మా ప్రాంతంలో ప్రత్యేకంగా మిర్చి, పత్తి, వరి, పసుపు పంటలు ఎక్కువగా వేసేవారు. నేను వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వాడిని. మిర్చిపై పెట్టే పెట్టుబడులు, పంట రేటు నాకు చాలావరకు జ్ఞాపకం వుంది. గతంలో నాకు ఊహ తెలిసిన తరువాత మిర్చికి ఈ సంవత్సరం వచ్చిన రేటు గతంలో ఎప్పుడూ లేదు. క్వింటాల్ రేటు ఈరోజు రు. 4500 నుండి రు. 6000 వరకు మార్కెట్‌లో వుంది. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దిగుబడి తగ్గింది. పోయిన సంవత్సరం ఎకరానికి 25 నుండి 30 క్వింటాల్స్ వరకు దిగుబడి వుండగా ఈ సంవత్సరం అంత దిగుబడి లేదు. పోయిన సంవత్సరం పంట చేతికి వచ్చే టైమ్‌లో క్వింటాల్ ధర రు. 3000, రు. 4000 మధ్య వుంది. వేసవి కాలం నాటికి రేటు పెరిగి రు. 6000 నుండి రు. 7000 వరకు వుంది.

( శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మేము హౌస్‌లో ప్రొటెస్ట్ చేస్తున్నాము.

చైర్మన్: మంచిది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మీరు ఆరోజు మేము ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం యివ్వకుండా సభను ఎడ్జర్న్ చేశారు. మీరు న్యాయం చేయవలసింది పోయి ఆ స్థానంలో కూర్చొని అన్యాయం చేస్తూ వుంటే మేము శాసనసభకు ఎ ందుకు వచ్చినట్లు? మేము ప్రొటెస్ట్ చేస్తాము. ఆయనను సస్పెండ్ చేయమనండి, మేము ప్రొటెస్ట్ చేస్తాము. ఏమిటి ఈ డిక్టేటర్‌షిప్? ఇది ప్రజాస్వామ్యమా, నియంతృత్వమా? మీరు మమ్ములను అవమానం చేశారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఆనాడు మీరు టిడిపికి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం యిచ్చి మాకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం యివ్వకుండా హౌస్‌ను ఎడ్జర్న్ చేశారు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మీరు ప్రొటెస్ట్ మమ్ములను అవమానం చేశారు.

చైర్మన్: మీరు చేయండి. ఇంకా ఏమిటి టైమ్ యిచ్చేది?

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మేము అసెంబ్లీలో వున్నాము. మాకు అధికారం లేదా?

చైర్మన్: ఇవన్నీ కుదరవు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మేముప్రొటెస్ట్ చేస్తాము.

చైర్మన్ : చెయ్యవయ్యా .చేసి పో.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మాకు మైక్ యివ్వండి. ఆ స్థానంలో కూర్చుని యిది పద్ధతా? ఆయన ఈపద్ధతిలో బిహేవ్ చేస్తారా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: సమస్య ఏమంటే ఆరోజు టిడిపికి అవకాశం యిచ్చి మాకు అవకాశం యివ్వకపోవడం వల్ల ఆవేదన కలిగింది.

చైర్మన్: మీరెవరైనా మమ్మల్ని అడిగారా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: అడిగాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మాకు న్యాయం చేయాలి.

చైర్మన్: కూర్చో, ఏమిటయ్యా మరీ ఎక్కువ చేస్తున్నావు.అపోజిషన్ లీడర్, మీరు అంతా ఒకటే అంటే ఎలా?

శ్రీ చాడా వెంకటరెడ్డి: లీడర్స్ అందరికీ యివ్వవలసిందే. ఆ యిస్యూ బిఎసిలో మాట్లాడాము, అయిపోయింది.

చైర్మన్: మీరు మాట్లాడినప్పుడు ప్రొటెస్ట్ చేయండి. ఇది పద్ధతి కాదు. కొన్ని పద్ధతులు మనం పెట్టుకోవాలి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: ఆ స్థానంలో కూర్చుని మీరు పద్ధతులు ఆలోచించాలి. అసెంబ్లీ నడవాలంటే అందరం కలిపి నడుపుకోవాలి.

చైర్మన్: నేను 40 సంవత్సరాలుగా చూస్తున్నాను. వెంకటేశ్వర రెడ్డి గారూ, మాట్లాడండి.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )గ్రాంట్ల కొరకు అభ్యర్థన వ్యవసాయ పద్దు పై - చర్చ

**(కొనసాగింపు)**

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి: అధ్యక్షా, ఈ సంవత్సరం మిర్చి పంట దిగుబడి తగ్గింది. గత సంవత్సరం గుంటూరు జిల్లాలో 41,120 ఎకరాల్లో మిర్చి పంట వేశారు.
మ. 1.10

గుంటూరు జిల్లాలో గత సంవత్సరంలో 41126 ఎకరాల్లో మిర్చీ పంట వేశారు. ఈ సంవత్సరం 55,800 ఎకరాలు వేసినా, ఎకరానికి దాదాపు పది క్వింటాళ్ల దిగుబడి తగ్గింది. ఈ రోజు, ప్రత్తి విషయం కంటే మిర్చి పంట విషయంలో పెట్టుబడులు పెరిగాయని తెలియజెస్తున్నాను. ఎందుకంటే తుఫాను వల్ల, సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో వరదలు రావడంతో మిర్చి పంట కొట్టుకుపోయింది. మళ్లీ మొక్కలు పెట్టుకోడానికి ఎకరానికి పది వేల రూపాయలకు పైనే రెతులకు వ్యయం అవుతోంది. మిర్చి విషయంలో పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గిందని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఉన్న మార్కెటు ప్రకారం, రైతు పరిస్థితి కొంత వరకు ఫర్వాలేదు. కానీ ఏదైనా కారణం చేత మార్కెటు లో రేటు తగ్గితే, రైతు దెబ్బతినే అవకాశం ఉంది. మిర్చీ రైతుల విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంవత్సరం దిగుబడులు తగ్గుతున్నట్లు సర్వే నివేదికలు వెల్లడిస్తున్నాయి. గుంటూరు జిల్లాలోని తెనాలి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు, వరి పంట దాదపు చేతికి వచ్చికొట్టుకు పోవడం జరిగింది. ఒక బస్తా పంట

కూడా రానీ రైతులు ఆ ప్రాంతంలో ఉన్నారు. భట్టిప్రోలు, తెనాలి ప్రాంతాల రైతులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర మొత్తం మీద వరదల వల్ల దాదాపు 90వేల ఎకరాలలోని వరిపంట నష్టపోయిన విషయం ప్రభుత్వానికి తెలుసు. చేతికి రావాల్సిన పంట మొత్తం కొట్టుకుపోయింది. కాబట్టి, ప్రభుత్వం ఈ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో 1956 నుండి చూస్తే, వ్యవసాయ సాగు తగ్గుతోంది. 1955-56వ సంవత్సరంలో దాదాపు 112 లక్షల ఎకరాలు సాగులో ఉంటే ఈ రోజు కేవలం 108 లక్షల ఎకరాలే సాగులో ఉంది. గత 50 సంవత్సరాలుగా అనేక ప్రాజెక్టులు కట్టినా, వ్యవసాయ సాగు తగ్గుతోంది. ఈ విషయాన్ని మనందరం ఆలోచించాలి. వ్యవసాయ భూములు ఎంధుకు తగ్గుతున్నాయో ఆలోచించాలి. వ్యవసాయ సాగు భూములు, వర్షపాతము, దిగుబడులను కంపేర్ చేస్తే, వ్యత్యాసం కనిపిస్తుంది. పంట విస్తీర్ణం ఉన్నా, వర్షాలు ఉన్నా కూడా పంట దిగుబడి తగ్గుతోంది. ఒక్కో ప్రాంతంలో వరదలు వచ్చి నీరు సముద్రంలోకి పోతోంది. కొన్ని ప్రాంతాల్లో చుక్క నీరు లేని పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పంటలు దెబ్బతిని, బ్యాలెన్స్ తప్పి, రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకంగా డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు చేపట్టిన జలయజ్ఞం ద్వారా, నీరు అందించగల్గితే రాష్ట్రంలో వ్యవసాయ సాగు, దిగుబడులు పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని తెలియజేస్తున్నాను. అయినా, దిగుబడుల మొత్తం వ్యవసాయానికి సంబంధం ఉన్న కంప్యారిజన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. భట్టిప్రోలు, తెనాలి, కృష్ణా డెల్టా లెఫ్ట్ రైట్ మొత్తం వరదలకు కొట్టుకుపోయింది. 1991-92 ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజున డ్రైనేజీ సిస్టాన్ని ఆధునీకరిచడం కోసం, దాదాపు రూ. 145 కోట్లు ఖర్చు చేస్తే, ఆ ఒక్క సంవత్సరంలో, ఆ ప్రాంతంలోని రైతు ఎకరానికి 8 నుండి పది బస్తాల దిగుబడి సంపాదించుకోగలిగారు. ఈ విధంగా, ఆ ప్రాంత రైతులు 60 నుండి 70 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆ సంవత్సరం పొందారు. కృష్ణా డెల్టాను గత 15 సంవత్సరాలుగా ఆయా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఈ సంవత్సరంలో వచ్చిన వరదల వల్ల, కృష్ణా ఈస్ట్ వెస్ట్ రెండు ప్రక్కల కొట్టుకుపోయాయి. మన సర్వే ప్రకారం ఫుడ్ ప్రాడక్టులు తగ్గుతున్నాయి. డ్రైనేజీ సిస్టమ్ ని మనం అశ్రద్ధ చేయడం వల్లే ఈ విధంగా జరుగుతోందని తెలియజేస్తున్నాను. ప్రాజెక్టులకు వేల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. సాగులోకి తీసుకురావడానికి అవకాశం ఉన్న భూమిని, సాగులోకి తీసుకురావాలంటే ఆ డ్రైయినేజీ సిస్టాన్ని ఆధునీకరణ చేయాలి. ఈ బడ్జెటులో అయినా సొమ్ము కేటాయించి ఆధునీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాంతంలో కూరగాయల పంట దిగుబడి ఈనాడు ఎక్కువగానే కనిపిస్తోంది. పెరుగుతున్న డిమాండ్‌ని, దీన్ని కంపేర్ చేస్తే చాలా వ్యత్యాసం ఉంది. మార్కెటులో రేట్లు పెరుగుతున్నాయంటే, డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదనేది అర్థమౌతోంది. ఈ ప్రాంతంలో 1956 నుండి నేటివరకు సాగు విస్తీర్ణం తగ్గుతోందని ఇంతకు ముందు అనుకొన్నాము. ఆ పరిస్థితిని కూడా మనం ఆలోచించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో భూముల విలువ పెరుగుతుండడం వల్ల, చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల రైతుల భూముల ధరలుకూడా పెరుగుతున్నాయి. చిన్న సన్నకారు రైతులు కూరగాయలను పండించడం లేదు. రియల్ ఎస్టేట్ వారు భూముల ధరలను పెండడం వల్ల చిన్న చిన్న చెరువుల క్రింద ఉన్న వ్యవసాయ భూములలో వరి వేసుకొనే వారు కుడా వేయడం లేదు. అందువల్ల సాగు తగ్గుతోంది. ఎన్ని ప్రాజెక్టులు కడుతున్నా, ఆ ప్రాజెక్టుల క్రింద సాగు ఏరియా తగ్గడానికి కారణం ఇది ఒకటని తెలియజేస్తున్నాను. అటువంటి ప్రాంతాల్లో వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వారి బారిన పడకుండా కాపాడాలని కోరుతున్నాను.

ప్రత్తి, మిర్చి పంటలకు కాలువల ద్వారా నీటిని పెట్టుకొంటున్నాము. ఒక్కోసారి పంటకు నీరు అధికంగా అందడం, మరో మారు నీరు అందకపోవడం వల్ల, నీటి బ్యాలెన్స్ లేకపోవడం వల్ల, డ్రిప్ సిస్టమ్‌కి అ

ద్వారా పెట్టుకోవడానికి అవకాశం ఉన్న పంటలకు దిగుబడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. పత్తి, మిర్చి పంటలకు డ్రిప్ సిస్టమ్ ద్వారానే వాటర్ సప్లై చేస్తే, దిగుబడులు పెరిగి రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలియజేస్తున్నాను. రాబోయే కాలంలో నీటి సమస్యలు వస్తాయి, కాబట్టి డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ద్వారా నీటిని సప్లై చేసేందుకు చర్యలు తీసుకోవాలి. డ్రిప్ ఇరిగేషన్ సిస్టంకి సంబంధించిన ఇక్విప్‌మెంట్‌ని, మనం సప్లై చేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందు హరీశ్వరరెడ్డి గారు కూడా ఇదే చెప్పారు. గవర్నమెంట్ సప్లై చేస్తున్న ఇక్విప్‌మెంట్ మార్కెట్‌లో ఉన్న రేటు ప్రకారంగా కాకుండా, రైతుకి సబ్సిడీ ఇస్తే బాగుంటుందని నేను కూడా కోరుకొంటున్నాను. తైవాన్ స్ప్రేయర్స్ గురించి ఇంతకు ముందే చెప్పాను. ఈ ప్రభుత్వం వచ్చే ముందు, రూ.18000గా ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.12500కి తగ్గింది. ఈ రేటు విషయంలో పట్టు పట్టి ఆరు వేల రూపాయలు తగ్గించడం జరిగింది. అటువంటి డ్రిప్ సిస్టం మా ప్రాంతంలో లేదు. కాబట్టి దయఉంచి, గవర్నమెంట్ సప్లై చేసే దానికంటే, మార్కెటులో డిఫరెన్స్ ఉంది, కాబట్టి ఆ సబ్సిడీ పోర్షన్‌లో దుర్వినియోగం జరుగుతుంది. కాబట్టి అటువంటి మొత్తాన్ని రేటు తగ్గించిగానీ లేక రైతులకు సబ్సిడీ అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇస్తున్నాము. బోర్ల క్రింద సెకండ్ క్రాప్‌లో వరి వేయవద్దన్నా వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులు, నీరున్నప్పుడు మనం చెప్పినా వారు వరి పంట వేయక మానరు. మన పంటకి డిమాండ్ తెలుసుకోకుండా పవర్ సప్లై చేయాలంటే ప్రభుత్వానికి అదనంగా భారం పడుతుంది. బోరు బావుల క్రింద ఉచితంగా కరెంటు పొందుతున్న ప్రతి రైతు, ముందుగానే పంటను రికార్డు చేసి ప్రభుత్వానికి అందిస్తే, ప్రభుత్వం ఆ గ్రామంలోని పంచాయితీ కార్యదర్శి ద్వారానో, లేక వ్యవసాయాధికారి ద్వారానో, బోరు బావుల క్రింద ముందుగానే పంటను గుర్తించి, ఆ పంటలను తీసుకొని కరెంటు ఎంత సప్లై అవుతుంది, ముందుగానే ఎంత కరెంటు అవసరం ఉంటుందో గుర్తు పెట్టుకొని, దాని ప్రకారం ఈ రాష్ట్రంలో డిమాండ్ బట్టి మన వద్ద కరెంటు ఉన్నా, లేకపోయినా, ఇతర రాష్ట్రాల నుండైనా ఒప్పందం చేసుకొని, రైతులకు కరెంటు ఇచ్చే అవకాశం కల్పిస్తే బాగుంటుంది. ఈ విధంగా చేసుకోకుండా రైతులకు సప్లై చేస్తే, డొమెస్టిక్ కరెంటు విషయంలో దెబ్బతిని ప్రభుత్వానికి అపనింద వస్తుందని తెలియజేస్తున్నాను. రైతులకు కరెంటు బావుల ద్వారా పండిస్తున్న పంటను ప్రభుత్వం ముందుగానే గుర్తించాలి. ఆ విధంగా చేస్తే కరెంటు సేవింగ్ కూడా అవుతుందని చెపుతున్నాను.

మ.1.20

అధ్యక్షా, ఇంతకు ముందు హరీశ్వరరెడ్డి గారు మాట్లాడుతూ, సింగిల్ విండోలో సొసైటీలను పెంచాలని కోరారు. ఈ ప్రభుత్వం రాకముందు పదకొండు రూపాయలు కట్టిన ప్రతి వ్యక్తికి కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యత్వం ఉండేది. పొలం ఉన్నా, లేకపోయినా కొంత మంది వ్యక్తులు సభ్యత్వాన్ని తీసుకొన్నారు. పొలం లేని వ్యక్తికి మనం లోన్ ఇవ్వము. అయినా అటువంటి వారిని గతంలో సభ్యులుగా చేర్పించి, ఎన్నికలు జరిపించుకోవడం వల్ల సహకార వ్యవస్థ కుంటుపడింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, పొలం లేని వ్యక్తుల సభ్యత్వాన్ని తీసివేయడం వల్ల సహకార వ్యవస్థ బాగుపడింది. గ్రామీణ ప్రాంతాల నుండి మనందరం వచ్చాము. గ్రామ రాజకీయాలు మనందరికి తెలుసు. సహజంగా సొసైటీ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు గెలవాలనే ఆదుర్దాతో లక్షలు, లక్షలు ఖర్చు చేసి, గెలిచిన తరువాత, ఆ పెట్టిన పెట్టుబడిని ఏ విధంగా తీసుకోవాలా అని ఆలోచిస్తాడు. ఈ విధంగా సహకార వ్యవస్థను సర్వనాశనం చేస్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, అటువంటి సభ్యత్వాలను తీయడం వల్ల, ఈ రోజు సహకార వ్యవస్థలో సొసైటీ ప్రెసిడెంట్స్ తక్కువ ఖర్చుతో ఎన్నిక

అయ్యారు. రైతులకు సంబంధం లేని వారు, ఆ పరపతి సంఘంలో లేకపోవడం వలన, నిజమైన రైతులు సొసైటీలో నేడు ఉండవలన, రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు వంటివి సొసైటీ ద్వారా తీసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు సొసైటీ ద్వారా 5 శాతానికే ఋణాలు అందుతున్నాయి. సరైన రైతులే ఈనాడు సొసైటీలో ఉండడం వల్ల, సొసైటీలు లాభాల బాటలో ఉన్నాయని తెలియజేస్తున్నాను. సొసైటీలు ఋణాలు ఇస్తున్నాయి. ప్రభుత్వం రీ షెడ్యూలు ప్రకటించడం వల్ల కొంత మంది రైతులు నష్టపోయారు. ఆ రోజున బ్యాంకు ఎడ్జెస్ట్‌మెంట్ కోసం రైతులకు ఋణాలు ఇచ్చారు కానీ, వారి అడ్జస్ట్‌మెంట్ వలన, ఈ రోజు ఇస్తున్న వడ్డీ మాఫీలో వారందరూ నష్టపోతున్నారు. ప్రత్యేకంగా బుక్ బ్యాలెన్స్‌లో కట్టినట్లు చూపించిన రైతులు నష్టపోతున్నారు. దీనివల్ల లోన్స్ సక్రమంగా కట్టిన రైతులను మనం డిస్కరేజ్ చేస్తున్నాము. వ్యవసాయ ఋణాలు సక్రమంగా చెల్లింపులు చేసిన రైతులకు, వడ్డీ మాఫీ వర్తింపచేయకపోవడం వల్ల, ఋణాలు కట్టగలిగిన స్థోమత ఉన్న వారు కూడా భవిష్యత్తులో ప్రభుతం ఎలాగువడ్డీ మాఫీ చేస్తుందని తీసుకొన్న ఋణాలు చెల్లించకపోయే అవకశాం ఉంటుంది. సరైన సమయంలో ఋణాలు చెల్లించిన రైతులకు కూడా ఈ అవకాశం కల్పించాలని కోరుకొంటున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ శాఖ ద్వారా జరుగుతున్న రైతు వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉంది. నాకు తెలిసినంతవరకు మార్కెటు యార్డులో ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యం కంటే, మార్కెటు ఆదాయం ఎక్కువ వస్తోంది. గుంటూరు జిల్లాలో లక్ష కంటే ఎక్కువగానే మార్కెటు సెస్ వస్తోంది. ఆ ప్రాంతం ముఖ్యంగా మెట్ట ప్రాంతం. కెనాల్ సిస్టమ్ ఉన్న ప్రాంతం. రైతులు పొలంలోకి వెళ్లాలంటే దారులు లేకుండా ఉంటాయి. ఎరువుల బస్తా తీసుకువెళ్లి వేయాలన్నా బస్తా ధరలో20 శాతం ఎక్కువ అవుతోంది. అలాగే పండించిన పంటను, పొలం నుండి ఇంటికి తీసుకురావాలంటే కూడా ఇబ్బంది పడుతున్నారు. దీనికి గాను రైతులు ఎంతో సొమ్ము వెచ్చించాల్సి వస్తోంది. పండించిన పంటను దాదాపు మూడు మాసాలైనా, పొలంనుండి ఇంటికి తీసుకురాని పరిస్థితులు ఉంటాయి. గ్రామీణ వ్యవస్థ ఎలా ఉంటుందో మనందరకు తెలుసు. గ్రామాల్లో ఉండే కక్షల వల్ల వరి కుప్పకు ఎవరైనా నిప్పు పెడితే పండిన పంట చేతికి రాకుండా రైతు నష్టపోయే పరిస్థితి ఉంటుంది. డెల్టా ప్రాంతంలో సాగునీరు ఉన్నా, కెనాల్ సిస్టమ్‌లో, రహదారులను రైతుల పొలాలకు ఇచ్చి, వారు పండించిన పంటను ఇంటికి తెచ్చుకొనే విధంగా, రహదారులను మార్కెట్ యార్డ్ ఫండ్స్ ద్వారా వేయిస్తే బాగుంటుంది. గత ప్రభుత్వం మార్కెటు యార్డులను దుర్వినియోగం చేసింది. ఈ ప్రభుత్వం కూడా అదే సిస్టం ఫాలో కారాదు. లోపాలు ఉంటే వాటి సరిచేసి రహదారులకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. గ్రామాల్లో ఉండే కక్షల వల్ల కళ్లంకి నిప్పు పెడితే, గ్రామాలకు గ్రామాలు రాజకీయ కక్షలతో అట్టుడికి పోతాయి. దయచేసి మార్కెటింగ్ శాఖ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు తగు చర్యలు తీసుకొని, మెట్ట ప్రాంతంలో కాకపోయినా, సాగు నీరు ఉన్న డెల్టాలోనైనా రహదారులను మార్కెటు యార్డుల ద్వారా కల్పించాలని కోరుతున్నాను.

ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా 2లక్షల99 వేల క్వింటాళ్ల బియ్యం ప్రతి నెల సప్లై ఔతోంది. ఈ రాష్ట్రంలో దాదాపు 41వేల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరికి 'ఐరిష్ కెమెరా' విధానాన్ని పాటించి అందరికి రేషన్ కార్డులు ఇచ్చారు. గతంలో రేషన్ కార్డు సంపాదించుకోవాలంటే పది సంవత్సరాలు పట్టేది. గతంలో బినామి పేర్లతో కార్డులు ఉండేవి. ఐరిష్ కెమెరా లను వినియోగించి రేషన్ కార్డులను ఇవ్వడం వల్ల బోగస్ కార్డులు ఏరివేయబడ్డాయి. తెల్ల కార్డులు ఉంటే, ప్రభుత్వం అందించే పథకాలు, ప్రభుత్వాసుపత్రుల్లో మరియు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు

అందుతాయన్న దృష్ట్యా తెల్ల కార్డులు తీసుకోవడం జరిగింది. తెల్ల కార్డులు ఉన్నా చాలా మంది బియ్యం తీసుకోవడం లేదు.

ఛైర్మన్ :– ముగించండి.

శ్రీ వై. వెంకటేశ్వరరెడ్డి :–25శాతానికి పైగా బియ్యం తీసుకోని కార్డు హోల్డర్స్ ఉన్నారు. దీనిని కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. వాస్తవంగా డీలర్స్‌కి ఇస్తున్న ప్రైసెస్ ప్రకారం, వారికి నాలుగు వందల కార్డులు ఆవరేజీగా ఉంటే, రూ.1500 కమీషన్ రావడం లేదు. 25 శాతం బియ్యం వారు అమ్మకపోవడం వల్ల వారు ప్రాఫిట్ పొందుతున్నారు. ఈ వ్యత్యాసాల వల్ల అటు డిపార్ట్‌మెంట్ ఎన్నో రకాలుగా ఇబ్బంది పెడుతోంది. వచ్చిన కమీషన్‌ని మధ్యలో వారి పంచుకొంటున్నారు. మనం రేషన్ కార్డు బియ్యం తీసుకోని వ్యక్తులను గుర్తించి, వాస్తవంగా కార్డు హోల్డర్స్ కమీషన్ పెంచాలని కోరుతున్నాను.
మ. 1.30

ఆ విధంగా అయినా కమిషన్ పెంచితే ఫ్రాడ్ జరగదని, డీలర్సు సక్రమంగా పని చేస్తారని కోరుతున్నాను. ఈ రోజు పంజాబ్ బియ్యం మన రాష్ట్రానికి రావడం ఎక్కువ అయింది. గతంలో ఫుడ్ వర్క్స్ కింద ఈ బియ్యం రాష్ట్రంలోకి వచ్చాయి. అయితే ఈ వచ్చిన పంజాబ్ బియ్యాని కార్డు హోల్డర్సు, రైతులు ఎవరూ కూడా తీసుకుని తినడం లేదు. అందుచేత మళ్లీ ఈ పంజాబ్ బియ్యం రీసైకిల్ అవుతున్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. ఎవరూ ఈ బియ్యాన్ని తీసుకోకపోవడం వల, ఈ పంజాబ్ బియ్యం మళ్లీ డీలర్సు వద్దకూ వారి నుంచి రైస్ మిల్లర్స్ వద్దకూ, అక్కడ నుంచీ మళ్లీ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఎఫ్‌సిఐ గోడౌన్స్‌కూ పోతున్నాయి. ఈ విధంగా రీసైకిల్ అవుతున్నాయి. కాబట్టి ఈ పంజాబ్ బియ్యం మొత్తం మన రాష్ట్రంలోకి ఇకపై రాకుండా అరికట్టి, ఆంధ్రప్రదేశ్ బియ్యాన్ని ప్రొక్యూర్‌మెంటులోకి తీసుకోవాలని, అలా చేయడం ద్వారా ఈరోజు రేషన్ కార్డుల ద్వారా జరుగుతున్న ఫ్రాడ్‌ను అరికట్టాలని కోరుకుంటూ, ఈ ప్రభుత్వానికి, అవకాశం ఇచ్చిన సభాధ్యక్షులు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

ఛైర్మన్ : ఈ సభను మార్చి 20 వ తేదీ ఉదయం 8.30 గంటల వరకూ వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి 20 వ తేదీ మార్చి, 2007 ఉదయం 8.30 గంటలకు మంగళవారం, సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 1.31 నిమిషాలకు వాయిదా వేయబడింది. )